RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :173 సోమవారం , అక్టోబర్ 13, 2025, పేజీలు -20 వెల :5/-



## శ్రీరాంసాగర్ రెండో దశకు

## మాజీమంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి గా నామకరణం

- 24 గంటల్లోగా జీవో జారీ
- దామన్న కుటుంబానికి అండగా ఉంటాం
- దామోదర్ రెడ్డి సంతాప సభలో సీఎం రేవంత్ రెడ్డి



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** శ్రీరాం సాగర్ రెండో దశకు మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి పేరు పెడుతున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఈ మేరకు 24 గంటల్లోగా దీనికి సంబంధించిన జీవో కూడా జారీ చేస్తున్నట్లు హామీ ఇచ్చారు. సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలో ఆదివారం జరిగిన దామోదర్ రెడ్డి సంతాప సభకు సీఎం రేవంత్ రెడ్డి హాజరు అయి ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. అంతకంటే ముందు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగించారు. ఎస్సారెస్పీ-2 దశకు దామోదర్ రెడ్డి పేరు నామకరణంచేయడానికి రాజకీయ పార్టీలు కూడా అభ్యంతరం తెలుపవని పేర్కొన్నారు. ముఖ్యంగా ఎస్సారెస్పీ 2 దశకు దామోదర్ రెడ్డి పేరు పెట్టడమే ఆయనకు ఇచ్చిన అసలైన నివాళులు అంటూ ఆయన చెప్పుకొచ్చారు. అంతేకాదు ఆయనత్యాగాలు గౌరవాన్ని గుర్తిస్తాయని తెలిపారు.దామోదర్రెడ్డి మృతి చెందడం ఎంతో బాధాకరమని - మిగతా2లో



## ఫైనల్ డీల్ ఇదే

## ఎన్డీయే డీల్ ఓకే..

## జేడీయూ-బీజేపీ చెరిసగం..

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే భాగస్వాముల మధ్య ఆదివారం నాడు సీట్ల షేరింగ్ ఫార్ములా ఖరారైంది. కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ అధికారికంగా సామాజిక మాధ్యమంలో ఇందుకు సంబంధించిన వివరాలు ప్రకటించారు. బిహార్ అసెంబ్లీ సీట్ల మ్మొత్తం సంఖ్య 243 కాగా.. భారతీయ జనతా పార్టీ , జనతా దళ్ యునైటెడ్ చెరో 101 సీట్లలో పోటీ చేయనున్నాయి. అలాగే భాగస్వామ్య పార్టీలైన లోక్‌జన్ శక్తి కు 29 సీట్లు కేటాయించారు. రాష్ట్రీయ లోక్ మోర్చా కు 6 సీట్లు, హిందుస్థాన్ అవామీ మోర్చా కు 6 సీట్లు కేటాయించారు. ఎన్డీయే భాగస్వామ్య పక్షాలు ఈ కేటాయింపులను స్వాగతించినట్టు కూటమి నేతలు వెల్లడించారు. తమ కూటమి బిహార్‌లో తిరిగి అధికారం చేపట్టగలదనే ధీమాను వ్యక్తం చేశారు. షెడ్యూల్ ప్రకారం, బిహార్ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ రెండు విడతలుగా నవంబర్ 6, 11 తేదీల్లో జరుగనున్నాయి. నవంబర్ 14న ఫలితాలు వెలువడతాయి.



## ఎన్డీయే ప్రభుత్వంపై టీపీసీసీ చీఫ్ ఫైర్

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** కాంగ్రెస్ తీసుకొచ్చిన గొప్ప చట్టాలకు ఎన్డీయే ప్రభుత్వం తూట్లు పొడిచిందని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. ఆర్టీఐ చట్టానికి సవరణలు చేసి.. దాని స్వతంత్రతను బలహీన పరిచారని మండిపడ్డారు. ఆర్టీఐను నీరు గార్చేందుకే కమిషనర్ పోస్టులను భర్తీ చేయట్లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రంలో 11 మంది ఆర్టీఐ కమిషనర్లు ఉండాల్సిన చోట ఇద్దరే ఉన్నారని చెప్పారు. ఆర్టీఐ తీసుకొచ్చి 25 ఏళ్లయిన సందర్భంగా దాని గొప్పతనం తెలియజేయాలనుకున్నామని పేర్కొన్నారు.

## దేశంలో ఇంకా కుల వివక్ష ఉంది

●ఎస్సి రిజర్వేషన్ 15 నుండి 18శాతం పెంచాలని తీర్మానం చేసిన అమలు జరగలేదు ●మంత్రి లక్ష్మణ్ కావాలనే నా మీద విమర్శలు చేస్తున్నారు ●మంత్రి వివేక్ వేంకటస్వామి



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** దేశానికి స్వాతంత్రం వచ్చి 80 సంవత్సరాలు గడిచిన కుల వివక్ష ఉందని రాష్ట్ర మంత్రి వివేక్ వేంకట స్వామీ అన్నారు. జిల్లా మాల సంఘం అధ్యక్షులు చోక్కం దేవిదాస్, కన్వీనర్ అలుక కిషన్ ల అధ్వర్యంలో మాలల ఐక్య సథస్సు అదివారం జిల్లా కేంద్రంలో జరిగింది. ఈ సథస్సు దివంగత నేత గడ్డం వేంకట స్వామీ( కాకా) జయంతి ఉత్సవం జరిగింది. ఈ సథస్సుకు ముఖ్య అతిథిగా హజరైనా మంత్రి వివేక్ వేంకట స్వామి మాట్లాడుతూ హైదరాబాద్ లో జరిగిన మాలల గర్జన వల్ల మాలల్లో ఐక్యత పెరిగిందని, దేశంలో ఒక సామాజిక వర్గానికి చెందిన సభ అంతా పెద్దగా జరగటం అదే మొదటిసారి అన్నారు.మాలల కోసం పోరాటం చేస్తుంటే.. కొందరు కుట్రలు చేసి.. సోషల్ మీడియా వేదికగా తనను అవమించే ప్రయత్నం చేశారు అన్నారు. అనాడు ఎస్సి రిజర్వేషన్ 15 నుండి 18శాతం పెంచాలని తీర్మానం చేసాం.. కానీ జరగలేదన్నారు. రోస్టర్ విధానంలో మాలలకు అన్యాయం జరిగింది. పోరాడితేనే ఫలితాలు వస్తాయి అని పిలుపు నిచ్చారు. దేశంలో ఇంకా కులవివక్ష ఉందని అందుకే మాల ఉద్యోగులకు వేధింపులు తప్పటం లేదుఅని అవేధన వ్యక్తం చేశారు. -మిగతా2లో

## జోర్డాన్‌లో చిక్కుకున్న తెలంగాణ కార్మికులు

చేతిలో డబ్బులు లేవు: కార్మికుల ఆవేదన..

సైనికుల సేవ గొప్పది: హరీశ్‌రావు



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ఉపాధి కోసం తెలంగాణ రాష్ట్రం నుంచి వెళ్లి జోర్డాన్‌లో చిక్కుకున్న గల్ఫ్ కార్మికుల తో ఫోన్‌లో మాట్లాడారు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు . కార్మికులు ఆందోళన పడకండి.. బీఆర్ఎస్ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. జోర్డాన్‌లో చిక్కుకున్న గల్ఫ్ కార్మికులతో హరీశ్‌రావు మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. కార్మికుల సమస్యలను విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. కార్మికులని తెలంగాణకు రప్పించేందుకు అన్ని విధాలా కృషి చేస్తున్నామని చెప్పుకొచ్చారు. కార్మికుల ఇబ్బందులు తమ దృష్టికి వచ్చిన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్‌ల దృష్టికి తీసుకెళ్లామని వివరించారు హరీశ్‌రావు.ఏడాది క్రితం ఉపాధి కోసం వెళ్లి జోర్డాన్‌లో 12 మంది తెలంగాణ వలస -మిగతా2లో



## దేశానికే ఆయిల్ పామ్ హబ్‌గా తెలంగాణ

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** దేశానికే ఆయిల్ పామ్ హబ్‌గా తెలంగాణ రాష్ట్రం మారనుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఉద్ఘాటించారు. తెలంగాణ గేమ్ ఛేంజర్‌గా ఆయిల్ పామ్ సాగవుతోందని వ్యాఖ్యానించారు. ఆదివారం భద్రాద్రి కొత్తగుడెం జిల్లాలోని దమ్మపేట మండలం అప్పారావుపేట ఆయిల్ పామ్ ఫ్యాక్టరీలో పామాయిల్ రైతుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ సమ్మేళనంలో మంత్రి తుమ్మల, ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పాల్గొన్నారు.పామాయిల్ రైతులతో ముఖాముఖి చర్చలో రైతుల అనుభవాలు, ఆయిల్ ఫెడ్ ఉద్యోగుల -మిగతా2లో

## అమెరికాకు చైనా మాస్ వార్నింగ్



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** అమెరికాకు అరుదైన ఖనిజాల ఎగుమతులపై చైనా ప్రభుత్వం పలు ఆంక్షలు విధించిన విషయం తెలిసిందే. దీంతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేశారు. చైనా నుంచి దిగుమతి చేసుకునే అన్ని వస్తువులపై 100% సుంకాన్ని ప్రకటించారు. నవంబర్ 1, 2025 నుంచి ఈ కొత్త సుంకాలు అమల్లోకి వస్తాయని తెలిపారు. ట్రంప్ నిర్ణయంతో మరోసారి బలమైన రెండు ఆర్థిక దేశాల మధ్య మరోసారి ట్రేడ్ వార్ మొదలైంది. గతంలో కూడా రెండు దేశాలు పరస్పరం సుంకాలు పెంచుకొని ఢీ అంటే ఢీ అన్నాయి. ఆ తర్వాత పలు దఫాలుగా చర్చలు కొనసాగించి సమస్యను పరిష్కారం చేసుకున్నాయి. ట్రంప్ తాజా నిర్ణయంతో చైనా-అమెరికాల మధ్య వాణిజ్యపరంగా ఉద్రిక్తతలు తలెత్తాయి. అయితే.. యూఎస్ నిర్ణయంపై బీజింగ్ ప్రభుత్వం స్పందించింది. -మిగతా2లో

## నేటినుండి 'జూబ్లీహిల్స్' నామిషన్ల స్వీకరణ

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** బీహార్ అసెంబ్లీ ఎన్నికలతో పాటు జూబ్లీహిల్స్ బైపోల్‌కు షెడ్యూల్ విడుదలైన విషయం తెలిసిందే. నేటినుండి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభం కానుండటంతో అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ ప్రక్రియను శాంతియుతంగా నిర్వహించేందుకు పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టారు. నామినేషన్ల కేంద్రంగా ఉన్న షేక్‌పేట తహసీల్దార్ కార్యాలయం పరిసరాల్లో -మిగతా2లో




## సైబర్ పోలీసుల స్పెషల్ ఆపరేషన్..

## 59 మంది నిందితుల అరెస్ట్




**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** సినిమాల పైరసీ గ్యాంగ్ పై తెలంగాణ సైబర్ పోలీసులు ఉక్కుపాదం మోపారు. వివిధ ఆపరేషన్ల ద్వారా 8 రాష్ట్రాల్లోని 59 మంది నిందితులను అరెస్ట్ చేశారు. ఈ మేరకు సెప్టెంబర్- 2025లో నమోదైన సైబర్ కేసులు, అరెస్ట్ వివరాలు వెల్లడించారు హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు. సెప్టెంబర్‌లో మొత్తం రూ.86,64,827లను బాధితులకు రిఫండ్ చేశారు సైబర్ పోలీసులు. సెప్టెంబర్‌లో 320 ఫిర్యాదులు నమోదయ్యాయి.

**దేశవ్యాప్తంగా 257 కేసులు..**

320 కేసుల్లో 222 కేసులు సైబర్ క్రైమ్ పోలీస్‌స్టేషన్లలో.. మరో 106 కేసులు జోనల్ సైబర్ స్టేషన్లలో నమోదయ్యాయి. ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్స్ -2లో



## తెలంగాణ సంపాదన దోచుకున్నారు

కడియం శ్రీహరి షాకింగ్ కామెంట్స్

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** బీఆర్ఎస్ , కేసీఆర్ కుటుంబంపై స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ రాష్ట్ర సంపాదనని కల్వకుంట్ల కుటుంబం దోచుకుందని షాకింగ్ కామెంట్స్ చేశారు. ఇప్పుడు కేసీఆర్ కుటుంబం కాంగ్రెస్‌ని తప్పుబట్టే ప్రయత్నం చేయడం విడ్డూరంగా ఉందని విమర్శించారు.ఆదివారం జనగామలో మీడియాతో మాట్లాడారు కడియం శ్రీహరి. మాజీ మంత్రి కేటీఆర్ ఫార్ములా ఈ కార్ రేసు కేసులో ఉంటే, ఆయన చెల్లి కవిత-మిగతా2లో

## రాజన్న ఆలయం వద్ద ఉద్రిక్తత..

## భక్తుల ఆందోళన




**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** వేములవాడ రాజన్న ఆలయం మూసివేతపై కేంద్రమంత్రి బండి సంజయ్ స్పందించారు. ఆలయ అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆలయం అభివృద్ధి కోసం.. దర్శనలు నిలిపి వేస్తారా అంటూ నిలదీశారు. మరోవైపు రాజన్న ఆలయం ముందు భక్తులు, బీజేపీ నేతల ఆందోళన దిగారు. ఆలయం మూసివేసి రాజన్న భక్తులను అవమానిస్తున్నారా.. అని మండిపడ్డారు. గుడిలో దర్శనాల నిలిపివేతపై -మిగతా2లో

## కాంగ్రెస్‌కి ఓటేస్తే బుల్డోజర్లు వస్తాయి




**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** హైదరాబాద్‌లో గరీబోళ్ల ఇళ్లు ఎక్కడుంటే అక్కడికి బుల్డోజర్లు పంపించి.. ఆ ఇళ్లని సీఎం రేవంత్‌రెడ్డి కూలగొట్టిస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ఆరోపించారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ ఎన్నికలో జూబ్లీహిల్స్ ప్రజలకి కారు కావాలో.. బుల్డోజర్ కావాలో నిర్ణయించుకోవాలని చెప్పారు. తెలంగాణ భవన్‌లో ఆదివారంకేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో పలువురు నేతలు చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడారు మాజీ మంత్రి కేటీఆర్.జూబ్లీహిల్స్ ఉపఎన్నికతో కాంగ్రెస్ ప్రభుత్వానికి ఒక గుణపాఠం చెప్పాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ గెలిస్తేనే అభివృద్ధి జరుగుతుందని చెబుతున్న ఆ పార్టీ నేతలు.. ప్రస్తుతం రాష్ట్రంలో రెండు సంవత్సరాలుగా అధికారంలో ఉన్నది ఎవరో చెప్పాలని ప్రశ్నల వర్షం కురిపించారు. -మిగతా2లో

# అమెరికాకు చైనా మాస్ వార్నింగ్

**-మొదటి పేజీ తరువాయి:** ట్రంప్ సుంకాలను ఏకపక్షంగా అభివర్ణిస్తూ, ప్రతీకార చర్యలకు బలమైన హెచ్చరిక జారీ చేసింది. అమెరికా చర్యలు చైనా ప్రయోజనాలకు తీవ్రంగా హాని కలిగిస్తాయని, ద్వైపాక్షిక ఆర్థిక, వాణిజ్య చర్చల వాతావరణాన్ని దెబ్బతీస్తాయని చైనా వాణిజ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. అమెరికా నిర్ణయంపై మంత్రిత్వ శాఖ నిర్మొహమాటంగా స్పందిస్తూ.. "సుంకాల విషయంలో ట్రంప్ సర్కార్ ద్వంద్వ ప్రమాణాలను అనుసరిస్తోంది. ట్రంప్ తీసుకుంటున్న ఈ చర్యలు మా దేశ ప్రయోజనాలకు తీవ్రంగా హాని కలిగిస్తాయి. సాధారణంగా మేము ఎవరితో ఘర్షణలకు దిగము. అలాగని అవసరం వస్తే పోరాడటానికి సైతం వెనకడుగు వేయము. చర్యకు ప్రతి చర్య ఉంటుంది. ట్రంప్ ఏకపక్షంగా తీసుకుంటున్న నిర్ణయాలు ఇరుదేశాల ద్వైపాక్షిక ఆర్థిక, వాణిజ్య చర్చల వాతావరణాన్ని దెబ్బతీస్తాయి." అని ఓ చైనా పేర్కొంది.

# దేశానికే ఆయిల్ పామ్ హబ్‌గా తెలంగాణ

**-మొదటి పేజీ తరువాయి:** ఆయిల్ ఫెడ్ ఉద్యోగుల సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం మంత్రి తుమ్మల మాట్లాడారు. మన దేశానికి వంట నూనెలు దిగుమతి చేసుకోకుండా ఆయిల్ పామ్ సాగుతో స్వయం సమృద్ధి సాధించవచ్చని చెప్పుకొచ్చారు. ప్రతి ఏడాది లక్ష కోట్ల రూపాయల విలువ గల పామాయిల్ దిగుమతి చేసుకుంటున్నామని వివరించారు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. పది లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేయడానికి టార్గెట్‌గా పెట్టుకున్నామని వివరించారు. యూరియా వల్లే క్యాన్సర్ మహమ్మారి ప్రబలుతోందని చెప్పుకొచ్చారు. పంజాబ్ మాదిరిగా తెలంగాణ క్యాన్సర్ బారిన పడకుండా అప్రమత్తం కావాలని సూచించారు. పురుగు మందుల ఎరువులు ఎక్కువ వినియోగంతో అన్నదాతలు క్యాన్సర్, అనేక రకాల జబ్బుల బారిన పడుతున్నారని తెలిపారు. రైతాంగం సేంద్రియ వ్యవసాయం బాట పట్టాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు.

# నేటినుండి 'జూబ్లీహిల్స్' నామిషన్ల స్వీకరణ

**-మొదటి పేజీ తరువాయి:** నామినేషన్ల కేంద్రంగా ఉన్న షేక్‌పేట తహసీల్దార్ కార్యాలయం పరిసరాల్లో 144 సెక్షన్ విధిస్తున్నట్లు ప్రకటించారు. పశ్చిమ మండలం డీసీపీ సీహెచ్ శ్రీనివాస్ నేతృత్వంలో ఈ బందోబస్తును పర్యవేక్షిస్తున్నారు. అడిషనల్ డీసీపీ, ఇద్దరు ఏసీపీలు, ఐదుగురు సీఐలు, 9 మంది ఎస్ఐలతో పాటు 59 మంది సిబ్బంది, రెండు ప్లాటూన్ల బలగాలు ఎన్నికల విధుల్లో పాల్గొంటున్నాయి. నామినేషన్ల ప్రక్రియ ముగిసే వరకు ఈ భద్రతా వలయం కొనసాగుతుందని అధికారులు స్పష్టం చేశారు. మరోవైపు, ప్రధాన రాజకీయ పార్టీలు ఇప్పటికే తమ అభ్యర్థులను ఖరారు చేసే పనిలో ఉన్నాయి. అధికార బీఆర్ఎస్ పార్టీ తరఫున మాగంటి సునీత పేరును ప్రకటించగా, కాంగ్రెస్ పార్టీ నుంచి నవీన్ కుమార్ బరిలో నిలవనున్నారు. బీజేపీ అభ్యర్థి ఎవరనే దానిపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. నామినేషన్లు వేయడానికి పది రోజుల సమయం ఉండటంతో, అభ్యర్థులు మంచి ముహూర్తం కోసం ఎదురుచూస్తున్నారు.

# తెలంగాణ సంపాదన దోచుకున్నారు..

**-మొదటి పేజీ తరువాయి:** మాజీ మంత్రి కేటీఆర్ ఫార్ములా ఈ కార్ రేసు కేసులో ఉంటే, ఆయన చెల్లి కవిత లిక్కర్ కేసులో జైలుకు వెళ్లివచ్చిందని ఎద్దేవా చేశారు. తెలంగాణ అభివృద్ధిపై బీజేపీ మంత్రులకు, ఎంపీలకు ఏమాత్రం చిత్తశుద్ధి లేదని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను అడ్డుకోవడానికి మాత్రమే బీజేపీ నేతలు ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు కడియం శ్రీహరి. తెలంగాణ సాయుధ పోరాటానికి పేటెంట్ హక్కు కమ్యూనిస్ట్ పార్టీదే అని ఉద్ఘాటించారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఏఐసీసీ అగ్రనేత సోనియా గాంధీ ఇచ్చారని నొక్కిచెప్పారు. దండోరా ఉద్యమానికి పేటెంట్ హక్కు ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగదని, అలాగే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడంలో పేటెంట్ హక్కు రేవంత్ రెడ్డికి మాత్రమే దక్కుతుందని కడియం శ్రీహరి ఉద్ఘాటించారు.

# రాజన్న ఆలయం వద్ద ఉద్రిక్తత.. భక్తుల ఆందోళన

**-మొదటి పేజీ తరువాయి:** వేములవాడ రాజన్న ఆలయం మూసివేతపై కేంద్రమంత్రి బండి సంజయ్ స్పందించారు. ఆలయ అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆలయం అభివృద్ధి కోసం.. దర్శనలు నిలిపి వేస్తారా అంటూ నిలదీశారు. మరోవైపు రాజన్న ఆలయం ముందు భక్తులు, బీజేపీ నేతల ఆందోళన దిగారు. ఆలయం మూసివేసి రాజన్న భక్తులను అవమానిస్తున్నారా.. అని మండిపడ్డారు. గుడిలో దర్శనాల నిలిపివేతపై అధికారులు పూర్తిగా క్లారిటీ ఇవ్వలేదని బీజేపీ నేతలు ఆరోపిస్తున్నారు. ఈ మేరకు ఆలయ ఈవోతో బీజేపీ నేతల వాగ్వవాదానికి దిగారు. దర్శనలు నిలిపివేయలేదని ఈవో నచ్చచెప్పే ప్రయత్నం చేస్తున్నారు. వేములవాడలోని శ్రీరాజరాజేశ్వర స్వామివారి ఆలయ విస్తరణ, అభివృద్ధి పనుల నేపథ్యంలో దర్శనాలను నిలిపివేస్తున్నట్లు ఆలయ అధికారులు పేర్కొన్నారు. భక్తుల దర్శనాల కోసం భీమేశ్వర స్వామి అలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. స్వామివారికి సమర్పించే ఆర్జిత సేవలు, కోడె మొక్కులు, అభిషేకాలు, అన్నపూజ, నిత్యకల్యాణం, చండీహోమం తదితర మొక్కులు చెల్లించుకునేందుకు భీమేశ్వర సన్నిధిలో అన్ని ఏర్పాట్లు చేసినట్లు స్పష్టం చేశారు. శ్రీరాజరాజేశ్వర ఆలయంలో కేవలం ఏకాంత సేవలు నిర్వహించనున్నట్లు ఆలయ అధికారులు వెల్లడించిన విషయం తెలిసిందే. అయితే ఈ ప్రకటనపై అధికారులు పూర్తిగా సమాచారం ఇవ్వలేదని భక్తులు, బీజేపీ నేతలు ఆందోళనకు దిగారు.

# శ్రీరాంసాగర్ రెండో దశకు మాజీమంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి గా నామకరణం

**-మొదటి పేజీ తరువాయి:** సంతాపాన్నిప్రకటించారు. తన జీవితమంతా ప్రజలకే అర్పించాడని పేర్కొన్నారు. దామోదర్ రెడ్డి కుటుంబానికి గాంధీ కుటుంబం అండగా ఉందని చెప్పమని సోనియా గాంధీ రాహుల్ గాంధీ చెప్పినట్లు పేర్కొన్నారు ఇప్పటికే రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి కుమారుడు సర్వోత్తమ్ రెడ్డికి రాహుల్ గాంధీ ప్రత్యేకంగా లేఖ రాశారని గుర్తు చేశారు. ముఖ్యంగా ఒకసారి రాజకీయాల్లో ప్రజాప్రతినిధిగా ఎన్నికైన వారు ఆస్తులు కూడా పెట్టుకుంటే 40 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీలో ఐదుసార్లు ఎమ్మెల్యేగా, రెండుసార్లు మంత్రిగా పనిచేసిన దామోదర్ రెడ్డి తన వారసత్వం నుండి వచ్చిన ఆస్తులను ప్రజల కోసం కరగదీశాడనిపేర్కొన్నారు. కక్షలు,కార్పన్యాలు,హత్య రాజకీయాలతో అట్టుడికి పోయిన తుంగతుర్తి ప్రాంతంలో వాటన్నింటినీ ఎదుర్కొంటూ కాంగ్రెస్ జెండాను నిలబెట్టాడని గుర్తు చేశారు. ఒకవైపు క్యాడర్ ను కాపాడుకుంటూనే మరోవైపు నీళ్లు లేక ఎడారిల మారిపోతూ ఫ్లోరైడ్ పట్టిపీడిస్తున్న తరుణంలో దామోదర్ రెడ్డి తుంగతుర్తి ప్రాంతానికి ఎస్సారెస్పీ నీళ్లు తేవడానికి ఉద్యమాలు సాగించాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీకి అండ దండగ నిలిచిన దామోదర్ రెడ్డి ఆశయాలను సాగిస్తూనే కుటుంబానికి అండదండగా ఉంటామని భవిష్యత్తులో సర్వోత్తమ్ రెడ్డికి అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చారు. అంతకుముందు రాష్ట్ర మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వీహెచ్తో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు, నేతలు ఎస్సారెస్పీ-2కి దామోదర్ రెడ్డి పేరు నామకరణం చేయాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా ఒక వినతిపత్రం కూడా అందజేశారు.

# దేశంలో ఇంకా కుల వివక్ష ఉంది: మంత్రి వివేక్ వేంకటస్వామి

**-మొదటి పేజీ తరువాయి:** మాంత్రిగా నా పని నేను చేసుకుంటూ పోతున్నాను.. ఆయిన నా మీద కావాలనే విమర్శలు చేస్తున్నారు అన్నారు. మంత్రి లక్ష్మణ్ అంశంలోను అనవసరంగా నా పేరు ప్రచారం చేశారు అని గుర్తు చేశారు. మంత్రి లక్ష్మణ్ కుమార్ ను రాజకీయంగా ప్రోత్సహించింది కాకా..మంత్రి లక్ష్మణ్ కావాలనే నా మీద విమర్శలు చేస్తున్నారు. నేను మాల జాతి అని మంత్రి లక్ష్మణ్ నను విమర్శలు చెస్తూన్నారు అని తెలిపారు. నాకు మంత్రి పదవి మీద మోజు లేదు..జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ గెలుపు కోసం కష్ట పడుతున్నాం అని తెలిపారు. నేను ఇంచార్జ్ అయ్యాక జూబ్లీ హిల్స్ లో ఓటింగ్ శాతం పెరిగింది. ఒక వర్గం మీడియా కావాలనే నన్ను టార్గెట్ చేసాయి. నేను నిజాయితీగా ఉన్నాను..నిజాయితిగా వ్యాపారాలు చేస్తున్నాను.మాలల అంతా కలిసి ఉండాలని కోరారు.?ఈ సధస్సులో వర్ధన్నపేట ఎమ్మెల్యే కే. నాగరాజు మాట్లాడుతూ%ో%. మాలల వర్గీకరణ కోసం నిరంతరంగా పోరాడుతూనే వస్తున్నామని ఇందుకు అన్ని కుల సంఘాలు సహకరించి బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చెప్పిన బోధించు సమీకరించు పోరాడు అనే సూక్తి ప్రకారం ప్రతి ఒక్కరూ పాటించాలని అన్నారు. తాను ఐపీఎస్ గా పోలీసు పూర్తిచేసిన సమయంలో ఎంతో ఆప్యాయతగా తన విధులకు ఆటంకం కలిగించకుండా పనిచేశారని గుర్తు చేశారు. కానీ రాజకీయాల్లో కుల వివక్ష కొనసాగుతుందని దీనిపై పోరాడాలని ఇందుకు మన ఐక్యత మన కార్యచరణ కోసం పోరాడి కొనసాగించాలని అన్నారు. కాకా వెంకటస్వామి కులం మతం అనే వివక్ష లేకుండా అందరినీ కలుపుకొని వెళ్లేవారని వారి అడుగుజాడలో నడుస్తున్న ఆయన తనయుడు వివేక్ వెంకటస్వామి ఆశయ సాధనలో మనమందరం ముందుకు వెళ్దామని ఆయన అన్నారు. అనంతరం ఇటీవల గ్రూప్ వన్, గ్రూప్ 2లో విజయం సాధించిన అభ్యర్థులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాలల ఐక్యవేదిక జాతీయ అధ్యక్షులు చెన్నయ్య, రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మెన్ లింబాద్రి, రాష్ట్ర వ్యవసాయ , రైతు కమీషన్ సభ్యులు గడుగు గంగాధర్, నాయకులు దయానంధ్,ఎడ్ల నాగరాజు తదితరులు పాల్గోన్నారు.

# జోర్డాన్‌లో చిక్కుకున్న తెలంగాణ కార్మికులు..

**-మొదటి పేజీ తరువాయి:** ఏడాది క్రితం ఉపాధి కోసం వెళ్లి జోర్డాన్‌లో 12 మంది తెలంగాణ వలస కార్మికులు చిక్కుకున్నారని పేర్కొన్నారు హరీశ్‌రావు. చేతిలో డబ్బులు లేవు: కార్మికుల ఆవేదన.. ఈ సందర్భంగా హరీశ్‌రావుతో కార్మికులు ఫోన్‌లో మాట్లాడారు. దేశం కాని దేశంలో బిక్కుబిక్కుమంటూ నిర్మల్, కామారెడ్డి, నిజామాబాద్, జగిత్యాల, సిద్దిపేటకు చెందిన గల్ఫ్ కార్మికులం బతుకుతున్నామని వివరించారు. అక్కడే ఉండి బతికేందుకు చేతిలో డబ్బులు లేక, కంపెనీ అనుమతి ఇవ్వకపోవడంతో తిరిగి స్వదేశానికి రాలేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని హరీశ్‌రావుకి గోడు వెళ్లబోసుకున్నారు కార్మికులు. ఎలాగైనా తమను తెలంగాణలో ఉన్న కుటుంబ సభ్యుల వద్దకు చేర్చాలని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. సైనికుల సేవ గొప్పది: హరీశ్‌రావు మరోవైపు.. సిద్దిపేట విపంచి ఆడిటోరియంలో జరుగుతున్న సిద్దిపేట జిల్లా ఎక్స్ సర్వీస్ మెన్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి హరీశ్‌రావు హాజరై మాట్లాడారు. 'దేశం కోసం మీరు చేసే సేవ గొప్పది. మిలిటరీలో ఉండే క్రమశిక్షణ అందరికీ ఆదర్శం. ఇతర ప్రాంతాల్లో మీరు ఉద్యోగం చేస్తే.. మీ పిల్లలు ఇక్కడ నాన్ లోకల్ అవుతున్నారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఈ విషయంపై దృష్టి పెట్టాలి. సైనికులు దేశం కోసం పని చేస్తారు.. అందుకే మీరంటే అందరికీ ఆదర్శం. తప్పకుండా మా ప్రభుత్వం అధికారంలోకి వస్తుంది. ఎక్స్ సర్వీస్ మెన్ వెల్ఫేర్ అసోసియేషన్ సమస్యలకి పరిష్కారం చూపిస్తాం' అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# సైబర్ పోలీసుల స్పెషల్ ఆపరేషన్..

**-మొదటి పేజీ తరువాయి:** మరో 106 కేసులు జోనల్ సైబర్ స్టేషన్లలో నమోదయ్యాయి. ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్స్- 28, డిజిటల్ అరెస్ట్ -6, పార్ట్ టైమ్ ఇన్వెస్ట్‌మెంట్- 4 , మ్యాట్రిమోనియల్ ఫ్రాడ్ కేసులు- 2, క్రెడిట్ కార్డ్ ఫ్రాడ్-4, మూవీ పైరసీ-3, జాబ్ ఫ్రాడ్-1, ట్రేడింగ్ ఫ్రాడ్1, సోషల్ మీడియా ఫ్రాడ్స్-4, ఇతర కేసులు-2 నమోదయ్యాయి. 59మంది నిందితులపై దేశవ్యాప్తంగా 257 కేసులు నమోదయ్యాయి. తెలంగాణలో మూవీ పైరసీ గ్యాంగుపై 74 కేసులు నమోదైనట్లు వెల్లడించారు హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు.

**ఈ వెబ్‌సైట్ల ద్వారా చిత్రాల లీక్..**

నిందితుల దగ్గరి నుంచి మొబైల్ ఫోన్లు-43, చెక్ బుక్స్-9, పాస్‌బుక్స్, 23 డెబిట్ కార్డులు , ల్యాప్ ట్యాప్‌లు- 4, సిమ్ కార్డులు-21, షెల్ కంపెనీ స్టాంప్-1 స్వాధీనం చేసుకున్నారు. మరోవైపు మూవీలను పైరసీ చేస్తున్న ఐదుగురిని అరెస్ట్ చేశారు సైబర్ పోలీసులు. సింగిల్, హిట్ ది థర్డ్ కేసు, కుబేర సినిమాల పైరసీ కేసుల్లో ఐదుగురు నిందితులని అరెస్ట్ చేశారు. నిందితులు తెలంగాణ, తమిళనాడు, బిహార్, ఆంధ్రప్రదేశ్, గోవా రాష్ట్రాలకు చెందిన వారిగా గుర్తించారు. 1 Tamil Blasters, 5Moviez Rulz వంటి వెబ్‌సైట్ల ద్వారా పలు చిత్రాలను లీక్ చేస్తోంది ఈ మూవీ పైరసీ ముఠా. నిందితుల దగ్గర ఉన్న సీపీయూలు, ల్యాప్‌ట్యాప్స్, మొబైల్స్, హార్డ్ డిస్క్‌లని హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు సీజ్ చేశారు.

**రిటైర్డ్ డాక్టర్‌కి బెదిరింపులు..**

మరోవైపు సెప్టెంబర్‌లో డిజిటల్ అరెస్ట్ పేరుతో రూ.66,000 కాజేసిన గ్యాంగ్‌ని అరెస్ట్ చేశారు హైదరాబాద్ సైబర్ పోలీసులు. మలక్‌పేటకు చెందిన రిటైర్డ్ డాక్టర్‌ని డిజిటల్ అరెస్ట్ పేరిట బెదిరింపులకి దిగారు. దీంతో మానసిక ఒత్తిడితో ఆయన గుండెపోటుకు గురై మరణించారు. ఈ క్రమంలో మహారాష్ట్రకు చెందిన ఇద్దరు వ్యక్తులని అరెస్టు చేశారు సైబర్ పోలీసులు.

**మ్యాట్రిమోనియల్ కేసులో..**

అలాగే, మ్యాట్రిమోనియల్ ఫ్రాడ్ పేరుతో రూ.25 లక్షల మోసం చేశారు. ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్ Khoobsurat.Rishte ద్వారా వివాహం పేరుతో మోసం చేశారు. నిందితులు అనిశా మొహమ్మద్ యాసీన్, జోహర్ ఫాతిమా (కర్ణాటక), మహమ్మద్ అబ్దుల్ అమిర్(హైదరాబాద్)ని అరెస్టు చేశారు. నిందితుల వద్ద నుంచి మొబైల్ ఫోన్లు - 2, ట్యాబ్ - 1, ల్యాప్‌ట్యాప్ - 1, పాస్‌బుక్స్ - 5, చెక్‌బుక్స్ - 3, డెబిట్ కార్డులు -3 హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

# కాంగ్రెస్‌కి ఓటేస్తే బుల్డోజర్లు వస్తాయి..

**-మొదటి పేజీ తరువాయి:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ప్రజలు బుద్ధి చెబితేనే కాంగ్రెస్‌కి సోయి వస్తుందని ఎద్దేవా చేశారు. రెండు సంవత్సరాల్లో సంపాదించిన మొత్తం అవినీతి సొమ్మును జూబ్లీహిల్స్‌లో ఖర్చుపెడతారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ నేతలు ఓటుకు రూ.10,000 ఇస్తారని ఆరోపించారు. బీజేపీ తెలంగాణకి పనికిరాని పార్టీ అని ఆక్షేపించారు. కాంగ్రెస్, బీజేపీలకు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఓటు వేస్తే మోరీలో వేసినట్లేనని విమర్శించారు మాజీ మంత్రి కేటీఆర్.

కేసీఆర్ తిరిగి రావాల్సిందే..

'హైదరాబాద్ నగరం తిరిగి అభివృద్ధి గాడిన పడాలంటే కేసీఆర్ తిరిగి రావాల్సిందే. అది జూబ్లీహిల్స్ నుంచి మొదలు కావాల్సిందే. కాంగ్రెస్ చేసిన మోసంపై ప్రజలు కోపంగా ఉన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికలో కాంగ్రెస్ ఓడిపోతేనే నెలకు రూ.4 వేల పెన్షన్లు వస్తాయి. ఆ పార్టీ నేతలు ఇచ్చిన హామీలు అమలు అవుతాయి. ఆరు గ్యారెంటీలని అమలు చేస్తామని చెప్పి ప్రజలను కాంగ్రెస్ మోసం చేసింది. అన్ని అబద్ధాలు చెప్పి కాంగ్రెస్ గద్దెనెక్కింది. ఈ రెండు సంవత్సరాలుగా ఒక్కటంటే ఒక్క మంచి పని కూడా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చేయలేకపోయింది. ఒక్క ఇల్లు కట్టలేదు, ఒక్క ఇటుక పెట్టలేదు, కానీ రూ.2,30,000 కోట్ల అప్పులని మాత్రం రేవంత్‌రెడ్డి చేశారు. కోర్టులు, చట్టబద్ధమైన డాక్యుమెంట్లు ఇవేవీ చూడకుండా పేదవాళ్ల ఇండ్లపైకి బుల్డోజర్లను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పంపిస్తోంది. అన్నీ తెలిసినా బీసీ రిజర్వేషన్ల అంశంలో రేవంత్‌రెడ్డి మోసం చేశారు. పార్లమెంట్‌లో చేయాల్సిన చట్టాన్ని.. రాష్ట్ర అసెంబ్లీలో చేస్తే చెల్లదని తెలుసు. ఇచ్చిన జీవోను కోర్టు కొట్టేస్తుందని తెలిసి మరీ బీసీ రిజర్వేషన్ల పేరుతో రేవంత్‌రెడ్డి నాటకాలు ఆడి మోసం చేశారు' అని మాజీ మంత్రి కేటీఆర్ ధ్వజమెత్తారు.

అజారుద్దీన్‌ని కూడా మోసం చేస్తారు..

'జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో అజారుద్దీన్‌కి సీటు ఇస్తామని చెప్పి చివరికి ఎమ్మెల్సీ సీటు అంటున్నారు. ఆ ఎమ్మెల్సీ కూడా ఆయనకు రాదని తెలుసు. అజారుద్దీన్‌ని కూడా రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ మోసం చేస్తారు. ముస్లింలకు ఇస్తామని చెప్పిన శ్మశాన స్థలం విషయంలోనూ రేవంత్‌రెడ్డి మోసం చేశారు. తెలిసి మరీ ప్రజలను మోసం చేయడమే రేవంత్‌రెడ్డి నైజం. ఆయన నిజాయితీగా చెబుతూ మరీ మోసం చేస్తున్నారు. రేవంత్‌రెడ్డి గతంలోనే చెప్పారు.. మోసం చేసే వాళ్లనే ప్రజలు నమ్ముతారని. రెండు సంవత్సరాల్లో ఒక్కటంటే ఒక్క పని కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేయలేదు. ఆయన రెండు సంవత్సరాల్లోనూ కేసీఆర్ నామ జపం చేసి కాలం గడిపేశారు' అని మాజీ మంత్రి కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# హుజుర్ నగర్, మట్టపల్లి ప్రధాన రహదారి గుంతల మయం

- అవస్థలు పడుతున్న ప్రయాణికులు
- మంత్రి ఉత్తమ్ దృష్టిసారించాలంటున్న పెదవీడు మాజీ ఎం పి టి సి కుందూరు వెంకట్ రెడ్డి

మఠంపల్లి, అక్టోబర్ 12(తెలంగాణ పత్రిక)



సూర్యాపేట జిల్లాలోని మట్టపల్లి నుండి హుజూర్ నగర్ వెళ్లే ప్రధాన రహదారి బీభత్సంగా దెబ్బతిన్నదని బి ఆర్ ఎస్ పార్టీ నాయకుడు పెదవీడు మాజీ ఎం పి టి సి కుందూరు వెంకట రెడ్డి తెలిపారు. రోడ్డు దుస్థితి పై ఆయన మాట్లాడుతూ పెదవీడు చిన్న స్కూల్ వద్ద రోడ్డంతా గుంతలతో నిండిపోగా, వాహనదారులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని మట్టి రోడ్డు కన్నా ఈ రహదారి దారుణంగా ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే అక్కడ కొన్ని ప్రమాదాలు కూడా చోటు చేసుకున్నాయి. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలోనే ఉన్నప్పటికీ, అధికారుల నిర్లక్ష్యం వల్ల ఇప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోలేదు. మొద్దునిద్రలో ఉన్న అధికార యంత్రాంగం ఎప్పుడు స్పందిస్తుందోనని మాజీ ఎం పి టి సి తో పాటు ప్రజలు ప్రశ్నిస్తున్నారు. రహదారి మరమ్మతులు తక్షణమే చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. హుజుర్ నగర్ నుండి మట్టపల్లి వరకు ఫోర్ వే మంజూరు ఐనప్పటికి ఇప్పటి వరకు పనులు ప్రారంభం మొదలు కాక పోవడంపట్ల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వంలో అత్యంత ప్రాధాన్యత శాఖలు నిరహిస్తున్న మంత్రి ఉత్తమ్ కోదాడ, హుజుర్ నగర్ నియోజకవర్గలల్లో అభివృద్ధి ప్రధాతగాప్రచారం చేసుకుంటున్న మంత్రి ఉత్తమ్ హుజుర్‌నగర్, మట్టపల్లి ప్రధాన రహదారి నిర్మాణం పై దృష్టి సారించాలని లేకుంటే ప్రజలనుండి తీవ్ర నిరసన ఎదుర్కోవాల్సి ఉంటుందని ఆయన తెలిపారు.

# ప్రమాదం పొంచి ఉన్న పట్టించుకునే వారె కరువు

- రాత్రి అయితే రామగోసే
- నెరవేరని ఎన్నికల హామీ
- ప్రత్యేక పాలనలో పర్యవేక్షణ కరువు.

గుండాల, తెలంగాణ పత్రిక ప్రతినిధి :( యాదాద్రి)




ప్రజలు నిత్యం తమఅక్కరనిమిత్తం మండల కేంద్రానికి, ఇతర గ్రామాలకు ప్రయాణిస్తుంటారు. ఏ రోడ్డు చూసినా కంకర తేలి గుంతల మయంగా మారింది. అయినా ఈ సమస్యను పరిష్కరించే నాధుడే కరువయ్యారు. ప్రభుత్వాలు మారిన, నేతలు మారిన మండల ప్రజల రాతలు మారవా అంటూ ప్రజలు వాపోతున్నారు. ఏ ఆపద వచ్చినా రాత్రిపూట ఆసుపత్రులకు, ఇతర గ్రామాలకు వెళ్లాలంటే ఇబ్బందికరంగా ఇరుకు రోడ్లు,చుట్టూ కంప చెట్లు ఉండడంతో నానాఅవస్థలు పడుతున్నారు. మండలం లోని గుండాల -గంగాపురం, ఆలేరు వయా గుండాల బండ కొత్తపల్లి, మాసాన్ పల్లి ( సీతారాం పురం) వెల్మజాల, తుర్కల శాపురం - మోత్కూర్, ఇలా మండల వ్యాప్తంగా ఎటు చూసినా ఏముంది గర్వకారణం. ప్రమాదాలు జరిగిన సందర్భాలు కోకొల్లలు. ఇకనైనా ప్రమాదాల నివారణ చర్యగా ప్రమాద సూచిక బోర్డుల ఏర్పాటు చేసి, రోడ్డు మరమత్తు పనులు వెంటనే ప్రారంభించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి పై దాడిని ఖండించండి

లక్షెట్టిపేట, అక్టోబర్ 12,తెలంగాణ పత్రిక:



దేశ అత్యున్నత మైన న్యాయస్థానం సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి పై దాడి చెయ్యడానికి సిద్దపడటం సరి కాదని దాన్ని సనాతనం తో ముడిపెట్టడం దివాలు కోరు రాజకీయమని వెంటనే అతనిని నాన్ బెయిలబుల్ సెక్షన్ కింద అరెస్ట్ చెయ్యాలని కోరుతూ నేడు లక్షెట్టిపేట మండలం గుల్లకోట గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చెయ్యడం జరిగింది.ఈ సందర్భంగా (దళిత హక్కుల పోరాట సమితి) జిల్లా కార్యదర్శి దేవి పోచన్న మాట్లాడుతూ సనాతన దర్మం పేరిట హింసను ప్రోత్సహస్తే సనాతన దర్మం కూడా ఒప్పుకోదని, సనాతన దర్మం పేరిట దాడులు, చంపడాలు, బెదిరింపులు బీజేపీ అధికారం లోకి వచ్చాక పెరిగాయని, సనాతన దర్మం పేరుతో రాజకీయాలు చేస్తే ప్రజలు ఒప్పుకుంటారని భావిస్తే అది తప్పుడు ఉద్దేశ్యమని కావున సనాతన ధర్మం పేరిట దాడులు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. కోట్లాది హిందువులు ఆరాధించే సమ్మక్క సారలమ్మలను కించపరుస్తూ మాట్లాడిన హిందూ మతానికి తప్పుడు అర్థం ఇచ్చిన చిన్నజీయర్ ను ఏమనలేదని ఎందుకంటె అయిన బ్రాహ్మణుడని,అదే బ్రాహ్మణుడు పై ఇలాంటి దాడులు చేస్తారా అని ప్రశ్నించారు. ఒక దళిత బిడ్డ ఉన్నత స్థానంలో కూర్చో వడం సహించలేని ఆధిపత్య కుల దురహంకారమే ఆ రాకేష్ కిషోర్ ను ఉసిగొలిపిందన్న సత్యం అందరికీ అర్థమవుతుందని మరోసారి ఇలాంటి దాడులు జరగకుండా ప్రభుత్వం కఠినమైనా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. గవాయి గారి పై జరిగిన దాడి ప్రపంచ దేశాల ముందు భారత న్యాయస్థాన ప్రధాన న్యాయమూర్తికి జరిగిన అవమానం. ఇది న్యాయమూర్తి పై జరిగిన దాడి కాదని రాజ్యాంగం పై,బావ వ్యక్తికరణ పై జరిగిన దాడని అన్నారు. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు దేవి జగన్, ఆవునూరి మురళి, అంబేద్కర్ యువజన సంఘం మండల ప్రచార కార్యదర్శి ఆవునూరు ప్రసాద్, నాయకులు కామిల్ల రమేష్, దేవి భీమయ్య ఉరిమెట్ల అరవింద్, ఆదర్శ్, పల్లికొండ శ్రీనివాస్, ఆవునూరు రమేష్, దేవి సిద్దు దానపెల్లి జమీస్ తదితరులు పాల్గొన్నారు.

# ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు ప్రతి ఓక్కరికి పోలియో చుక్కలు వేయించాలి

- పి. ప్రావీణ్య, జిల్లా కలెక్టర్
- సంగారెడ్డి మాతా శిశు సంరక్షణ కేంద్రం లో పల్స్ పోలియో చుక్కలు కార్యక్రమం ప్రారంభించిన కలెక్టర్
- తల్లిదండ్రులు తమ పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు తప్పనిసరి వేయించాలి : నిర్మల జగ్గారెడ్డి, టి జి ఐ ఐ సి చైర్మన్.

అక్టోబర్ 12,తెలంగాణ పత్రిక:




ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికీ పల్స్ పోలియో చుక్కలు వేయించాలని జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య అన్నారు. ఆదివారం సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మాతా శిశు సంరక్షణ కేంద్రం లో టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి తో కలిసి పల్స్ పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. గత 30 సంవత్సరాలుగా పోలియో వ్యాధి నిర్మూలన కోసం ప్రభుత్వం ఉచితంగా పోలియో చుక్కలు వేసే కార్యక్రమం చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమం పూర్తిస్థాయిలో విజయవంతమైనది అన్నారు. పల్స్ పోలియో చుక్కలు వేసిన తర్వాత సుమారు 99% పల్స్ పోలియో వ్యాధి నిర్మూలన జరిగిందన్నారు. అప్పుడే పుట్టిన శిశువు నుండి ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ పల్స్ పోలియో చుక్కలు వేయించాలన్నారు.

**పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం చేయాలి**

జిల్లాలో అన్ని గ్రామాలు , పట్టణాలలో ప్రత్యేక పల్స్ పోలియో చుక్కలు వేసే కేంద్రాలను ఏర్పాటు చేసి జిల్లాలోని ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేసేలా చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. మొదటి రోజు ఎంపిక చేసిన కేంద్రాలలో ఉదయం నుండి సాయంత్రం వరకు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది అంగన్వాడి సిబ్బంది ఆశా వర్కర్లు పోలియో చుక్కలు వేస్తారు అన్నారు. తరువాత రెండు రోజులు ఇంకా ఎవరైనా మిగిలి పోయిన వారు ఉంటే ఇంటింటికి తిరిగి పోలియో చుక్కలు వేసేలా అన్ని రకాల చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు ఎలాంటి ఆపోహ లకు, ఆస్కారం లేకుండా తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని, పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. టీజీఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ వైద్య ఆరోగ్యపరంగా సంగారెడ్డి పట్టణం ఎంతగానో అభివృద్ధి చెందుతుంది అన్నారు. సంగారెడ్డిలో మెడికల్ కళాశాల ప్రారంభించిన తర్వాత వైద్య ఆరోగ్య సేవల పరంగా ఎంతగానో మార్పు వచ్చిందన్నారు. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న పల్స్ పోలియో చుక్కలు, చిన్నపిల్లల వ్యాక్సినేషన్ కార్యక్రమాలను పిల్లల తల్లిదండ్రులు సద్విని యోగం చేసుకొని తమ పిల్లలు ఆరోగ్యవంతంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారిణి డాక్టర్ నాగ నిర్మల , జిజిహెచ్ సూపర్డెంట్ డాక్టర్ మురళీ కృష్ణ, డాక్టర్ శశాంక్, ప్రభుత్వ వైద్యులు ,వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జమీందారు టీ.సెంటర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే విజయ రమణారావు

పెద్దపల్లి, నియోజవర్గం అక్టోబర్ 12 (తెలంగాణ పత్రిక)



పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని కూనారం చౌరస్తా వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన జమిందార్ టీ. సెంటర్ ను ప్రారంభించిన తదుపరి యాజమాన్యనికి శుభాకాంక్షలు తెలిపిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు టీ.సెంటర్ యాజ మాన్యం తదితరులు పాల్గొన్నారు.

## కాజిపేట్ లోని మాన్ఫోర్ట్ స్కూల్ లో నిర్వహించిన కరాటే బెల్ట్ టెస్ట్



తెలంగాణ పత్రిక హనుమకొండ స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 12

స్కిల్ స్టోర్క్ ఇంటర్నేషనల్ స్కూల్‌కి చెందిన విద్యార్థిని విద్యార్థులకు నిర్వహించిన బెల్ట్ టెస్ట్ సీనియర్ కరాటే మాస్టర్ రామ్మోహన్ రెడ్డి. ఈ టెస్ట్లో 20 రౌండ్స్ సైట్ సెటప్ 300 డక్ వాక్ వన్ కిలోమీటర్ కట ఇచ్చిన టెస్టు పూర్తి చేశారు బెల్స్ సర్టిఫికెట్స్ విజేతలుగా నిలిచారు ఏ శాన్వితరెడ్డి పి సింరీత పి స్నిగ్ధ ఏ ఇషాన్ ఠాకూర్ టి వైశ్విక్ రెడ్డిఎం, రూత్విక్ తేజ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ కరాటే నేర్చుకోవడం వల్ల ఆరోగ్యంగా దృఢంగా మరియు ఆడపిల్లల ఆత్మ రక్షణకూ ఎంతో ఉపయోగం కరాటే ప్రతి స్కూల్లో హోమ్ ట్యూషన్ లో సీనియర్ మాస్టర్ తో ట్రైనింగ్ ఇప్పిచ్చినట్లయితే పిల్లలకు చాలా ఉపయోగాలు ఉన్నాయని అన్నారు కరాటే మాస్టర్స్ అబ్జర్వ్ టీ విశ్వనాథ్ పేరెంట్స్ పాల్గొన్నారు.

## శామీర్‌పేట్ ఎలివేటెడ్ కారిడార్‌కు సై

- టెండర్లు షురూ...



సికింద్రాబాద్/కంటోన్మెంట్/ తెలంగాణ పత్రిక అక్టోబర్ 12:

ఎట్టకేలకు శామీర్‌పేట్ ఎలివేటెడ్ కారిడార్‌కు సంబంధించి టెండర్లు షురూ కానున్నాయి. ఈ నెల 29న నోటిఫికేషన్ జారీకి హెచ్‌ఎండీఏ సిద్ధమైంది. సికింద్రాబాద్ ప్యారడైజ్ నుంచి శామీర్‌పేట్ ఓఆర్ఆర్ వరకు చేపడుతున్న కారిడార్‌కు సంబంధించి కీలకమైన రక్షణశాఖ భూముల అప్పగింత ఒక కొలిక్కి వచ్చింది. టెండర్ల అనంతరం పనులు ప్రారంభం కానున్నాయి. ప్యారడైజ్ నుంచి రెండు ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిన సంగతి తెలిసిందే. ఇందులో డైయిరీఫాం కారిడార్ పనులకు ఇప్పటికే పనులు ప్రారంభమయ్యాయి. ఈ రెండు ప్రాజెక్టులతో ఉత్తర తెలంగాణ వైపు వెళ్లే వాహనదారులకు పెద్ద ఊరట.మేడ్చల్, మెదక్, కామారెడ్డి, నిజామాబాద్, నిర్మల్, ఆదిలాబాద్ వైపు రాకపోకల్లో ఇబ్బందులు తొలగి పోనున్నాయి.

## రిక్రియేషన్ క్లబ్ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకున్న ఎమ్మెల్యే





పెద్దపల్లి, ప్రతినిధి అక్టోబర్ 12 ( తెలంగాణ పత్రిక )

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని అమర్ చంద్ కల్యాణ మండపంలో జరుగుతున్న పెద్దపల్లి రిక్రియేషన్ క్లబ్ ఎన్నికల సందర్భంగా స్థానిక పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట ఎమ్మెల్యే విజయరమణా రావు తన ఓటు హక్కును వినియోగించు కున్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి క్లబ్ సభ్యులు మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఓటు చోరీతోనే బీజేపీకి అధికారం లోకి వచ్చింది

- సంతకాల సేకరణ పత్రాలు విడుదల చేస్తున్న బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్



బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక-అక్టోబర్ 12 :-

ఓటు చోరీతోనే కేంద్రంలో బీజేపీ అధికారం దక్కించుకుంటోందని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ అన్నారు. ఆదివారం రోజునా నేరడిగొండ మండల కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో సంతకాల సేకరణ ప్రచార కార్యక్రమాన్ని ఆడే గజేందర్ ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ ఓటు చోరీని ప్రజలకు స్పష్టంగా వివరించాలని పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. ఓటుచోరీని ఆపి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఓటు సంతకాల సేకరణ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తమ తమ డిక్లరేషన్ను సంతకాల ద్వారా తెలియజేయాలన్నారు. ప్రజలను సైతం చైతన్యపరిచి ఈ ఓటు చోరీపై సంతకాలను సేకరించాలని సూచించారు. కార్యక్రమంలో వివిధ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# డీసీసీ ఎన్నిక గురించి చర్చ

- ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏలేటి అశ్విన్ రెడ్డి గారితో చర్చించిన ఏఐసీసీ సభ్యులు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నరేష్ జాదవ్



బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక-అక్టోబర్ 12 :-

ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడి ఎంపిక ప్రక్రియ కోసం ఏఐసీసీ పరిశీలకులు మరియు జిల్లా ఇంచార్జ్ లు కాంగ్రెస్ పెద్దలు జిల్లా కు వస్తున్న నేపథ్యం లో ఎలా ముందుకు వెళ్లాం అధిష్టానం మరియు ఏఐసీసీ పెద్దల దృష్టికి మన జిల్లా రాజకీయ పరిస్థితులు, కార్యకర్తల మనోభావాలని మరియు ముమ్ముందు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల గురించి, భవిష్యత్ ప్రణాళిక గురించి కార్యకర్తల తో ఏలేటి అశ్విన్ రెడ్డి అలాగే నరేష్ జాదవ్ సుధీర్ఘంగా చర్చించారు. ఈ కార్యక్రమం లో కిసాన్ జిల్లా అధ్యక్షులు మల్లేష్ , బోథ్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మల్లెపూల సత్యనారాయణ, మాజీ ఇచ్చోడా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాగనాథ్ అప్ప,జిల్లా ఎస్టీ సెల్ వైస్ ప్రెసిడెంట్ జాదవ్ వసంత్,గుడిహత్నూర్ మండల కన్వీనర్ కరుణాకర్,కుమారి మాజీ ఉపసర్పంచ్ నరేష్ రెడ్డి,సీనియర్ నాయకులు తొడసం దౌలత్ రావ్, సంజీవ్, ఏరెడ్ల చంద్రశేఖర్, రామ్ లక్ష్మణ్ గౌడ్ సునీల్ జాదవ్,కిషన్ పటేల్, సతీష్, మరియు బోథ్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గుడాల అనీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఇరు కుటుంబసభ్యులను పరామర్శించిన బలరాం జాదవ్.





బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక- అక్టోబర్ 12:-

బోథ్ మండల కేంద్రానికి చెందిన సతీష్ తండ్రికి ఆరోగ్యం బాగాలేక హైదరా బాద్ కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స చేయించుకొని ఇంటికి వచ్చారనే విషయం తెలుసుకున్న రాష్ట్ర ఆధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ వారి ఇంటికి వెళ్లి పరామర్శించడం జరిగింది. అలాగే రామోజు నరేందర్ మాతృమూర్తి చనిపోయారనే విషయం తెలుసుకుని వారిని కూడా పరామర్శిం చడం జరిగింది.

# తెలిసి చేస్తున్న తప్పులు తెలియక చేస్తున్న పొరపాట్లు టీడీపీ

- జూబ్లీహిల్స్ అడ్డా.. ఎవరిది బిడ్డా..
- జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నేపథ్యంలో ఒకరికోసం మరొకరు తెలివిగా మాట్లాడుతున్న నాయకులు....



సికింద్రాబాద్/కంటోన్మెంట్/ తెలంగాణ పత్రిక అక్టోబర్ 12:

తెలంగాణ రాష్ట్రంలో జూబిలీహిల్స్ ఉపఎన్నిక నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ ఎటువంటి నిర్ణయం తీసుకుంటుందా అని సర్వత్రా ఆసక్తి కనిపిస్తుంది. ఒకనాటి తన పార్టీ శాసనసభ్యుడిగా గెలిచి,అందరి లాగానే భారత రాష్ట్ర సమితిలో చేరిన మాగంటి గోపీనాథ్ కుటుంబసభ్యులకు మద్దతు పలకటం అసాధ్యం అనిపిస్తుంది.అదే సమయంలో కాంగ్రెస్ లోకి వెళ్లి ముఖ్యమంత్రి స్థాయికి చేరిన రేవంత్ రెడ్డి పార్టీకి మద్దతు పలకటం అంతకంటే కష్టం.టీడీపీ పోటీచేసే ఉద్దేశ్యం లేదని ఖరారు అయినట్లే వుంది. మాగంటి గోపీనాథ్ లాంటివాళ్లకు 2023 ఎన్నికలలో కూడా టీడీపీ అభిమానులు మరోదారి లేక బీఆర్ఎస్ అభ్యర్థి అయినప్పటికీ మద్దతు ఇచ్చారు. అప్పటికి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అవుతాడని హైదరాబాద్ విశ్వసించలేదు.రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక టీడీపీ తెలంగాణ అభిమానులు టీడీపీ అధికారంలో ఉన్నంత ట్రాన్స్ లో ఉన్నారు. ఇప్పుడు రేవంత్ రెడ్డి నిలబెట్టిన అభ్యర్థికి మద్దతు పలికే అవకాశం ఉంటుంది. చంద్రబాబు తెలంగాణలో టీడీపీని బలోపేతం చేయగలిగే అవకాశం ఉండి కూడా సమయం కేటాయించలేక పోతున్నారు. ఇంకా బీజేపీ తమ అభ్యర్థిని ప్రకటించలేదు. బీజేపీ అభ్యర్థిని నిలబెడితే ఎన్డీయే భాగస్వామిగా చంద్రబాబు కొంత బాధ్యత వహించవలసి వస్తుంది. బీఆర్ఎస్ కు జూబిలీహిల్స్ లో గెలవటం తప్పనిసరి. గెలవకపోతే ఇంకా బీఆర్ఎస్ పట్ల ప్రజానీకానికి ఉన్న అసంతృప్తి తగ్గలేదని తెలంగాణా సమాజం భావించే అవకాశం వుంటుంది. ముఖ్యంగా తమ సిట్టింగ్ సీటును దక్కించుకోవాలి. ఇప్పటికే కంటోన్మెంట్ సీటు కోల్పోయారు. బీజేపీకి జూబిలీహిల్స్ సీటును గెలుచుకొనేంత బలం అయితే లేదు. ఎన్డీయే పక్షాల ఓట్లు చీల్చి కాంగ్రెస్ ను బలహీనపరిచే అవకాశం వుంటుంది. అయితే ఆంధ్రప్రదేశ్‌లో జరిగినంత బలంగా ఓటు మార్పిడి జరగటం కష్టం. కానీ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ని టీడీపీ ఓన్ చేసుకోవటం కష్టం. రేవంత్ రెడ్డిని బలోపేతం చేయాలి అనే భావం వుంటే తప్ప నవీన్ కు మద్దతు పలకటం కష్టం. గోపీనాథ్ ఫ్యామిలీ తో ఎంతోకొంత అనుబంధం ఉండి వుంటుంది. చిన్న శ్రీశైలం యాదవ్ కుటుంబం తో టీడీపీ శ్రేణులకు అనుబంధం వుండే అవకాశం లేదు.కేటీఆర్ పైన వ్యక్తిగతంగా ఉన్న అసహనం మాత్రం టీడీపీ శ్రేణులను కాంగ్రెస్ కు మద్దతు పలికేలా చేస్తుంది.టీడీపీ తెలంగాణలో పార్టీని బలోపేతం చేసే ఉద్దేశ్యం వుందో లేదో తెలియక కార్యకర్తలు అయోమయానికి గురవుత ున్నారు. పది సంవత్సరాలుగా పార్టీని నిర్లక్ష్యం చేస్తున్నా ఇంకా పార్టీనే నమ్ముకుని ఉన్న కార్యకర్తలు, నాయకులు ఎలక్షన్ వస్తుందన్న ప్రతిసారీ ఆశపడటం, అధినాయకత్వం పట్టించు కోకపోవటం జరుగుతున్నది.ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ లో కూడా పార్టీ నిర్లక్ష్యానికి గురవుతూనే ఉన్నది.ఎన్నికల ముందు టీడీపీ సోషల్ మీడియా చూపించిన ఉత్సాహం ఇప్పుడు కనిపించటం లేదు.వైసీపీ సోషల్ మీడియా దూసుకుపోతుంటే, కూటమి పార్టీలు ఎవరిపని వారు చేసుకుంటూ వెళ్లి పోతున్నారు. యువగళం పాద యాత్ర సందర్భంగా లోకేష్ నేను మినిస్టర్ పదవి తీసుకోను, పార్టీ బాధ్యతలే చూసుకుంటాను అన్నాడు కానీ, వాళ్ల నాన్నకంటే బిజీ అయిపోయాడు. కార్యకర్తలను గతంలో పట్టించుకున్నంతగా ఇప్పుడు పట్టించు కోవటం లేదనే మాటలు వినిపిస్తున్నాయి. చంద్రబాబు,లోకేష్ ఇద్దరూ పెట్టుబడుల వెంట పరిగెడుతూ ఉన్నారు.రాష్ట్రం కోసం వారు చేస్తున్న కృషి అవసరమే.ఈ క్రమంలో పార్టీ ఆఫీస్ ను ఉద్యోగం చేసేవారికి అప్పగించారు. కార్యకర్తలకు ఆఫీసులో ఉన్న ఉద్యోగులు సరిఅయిన సమాధానం కూడా చెప్పటం లేదని వాపోతున్నారు. గతంలో టీడీపీ ఆఫీస్ అంటే కార్యకర్తలకు దేవాలయంలా వుండేది. ఇప్పుడు పార్టీ ఆఫీస్ లోకి వెళితే కలెక్టరేట్ కు వెళ్లినట్లు వుంటున్నది అని బాధపడుతున్నారు. పార్టీ ఆఫీసును ఎంప్లాయిస్ తో నడపటం తప్పు కాదు కానీ, అక్కడ ఉద్యోగం చేసేవారు కార్యకర్తలకు మర్యాదగా సమాధానం చెప్పటం లేదనే అంటు న్నారు. పార్టీలోకి క్రొత్తగా ఎవరు వస్తున్నారో,ఎవరు వారికి యాక్సెస్ ఇస్తున్నారో పట్టించు కోనంతగా పార్టీ పట్ల నిర్లక్ష్యం వహిస్తే మొదటికే మోసం వస్తుంది. మద్యం కుంభకోణంలో సిట్ వేసి దర్యాప్తు ముమ్మరంగా సాగే రోజుల్లో జయచంద్రారెడ్డి లాంటి వాళ్లు అధికారపార్టీలో ఉండి అదే కుంభకోణం నడిపితే పార్టీ నైతికత మీదనే సందేహాలు వస్తున్నాయి. జయచంద్రారెడ్డి మీద ఆరోపణలు రాగానే మొన్నటివరకు ఆయన వైసీపీలో ఉన్నాడు, ఎన్నికలముందో ఎన్నికల తరువాతో టీడీపీలో చేరాడు అనగానే పార్టీకి మచ్చ పడదు అనుకుంటే పొరపాటు.నెల్లూరులో మైనింగ్ కేసులో అదే తంతు.పార్టీలోకి వారిని తీసుకొచ్చిన వారికి వాళ్ల తత్వం తెలిసే వుంటుంది.టీడీపీలోకి వచ్చాక కూడా అదే పని చేస్తున్నారు అంటే టీడీపీ అధినాయకత్వం పట్ల కూడా వారికి లెక్కలేనితనం వుండటమే కారణం. లేదా టీడీపీలో కూడా అటువంటి వ్యవహారాలు సర్వసాధారణం అయిపోతున్నాయో పార్టీ గమనించుకోకపోతే ప్రజల నమ్మకాన్ని కోల్పోయే ప్రమాదమున్నది. శాసనసభ సీట్లు కేటాయించటం అయినా, రాజ్యసభ సీట్ల కేటాయింపు లోనైనా ఆర్థికపరమైన అంశమే ప్రధానంగా చూస్తే ఇటువంటి ఇబ్బందులు తప్పవు. ఎన్నికల్లో గెలిస్తే చాలు అనుకుని వ్యవహరిస్తే, ఎన్నికల్లోనే ఇబ్బంది పడతారు. వైసీపీ విముక్త ఆంధ్రప్రదేశ్ అనే భావనతో వచ్చిన ప్రతివారినీ పార్టీలో చేర్చుకుంటే వైసీపీ విముక్తి కాకపోగా, టీడీపీ అంటే విరక్తి కలిగే పరిస్థితి వస్తుంది. తప్పు చేసిన ప్రతివాడూ మొన్నటి వరకు వైసీపీలోనే ఉన్నాడు అనగానే, మొన్నటి వరకు ఏంచేశాడో తెలియకుండానే తీసుకున్నారా అని అడుగుతారు. అటువంటి వారిని తీసుకొనేముందు లోకల్ లీడర్ల మాటను లెక్కలోకి తీసుకొని ఉంటే ఇటువంటి పరిస్థితి వచ్చి ఉండేది కాదు. అంటే దిగువస్థాయి నాయకుల మాటకు విలువ లేకుండా పోయింది అని అర్థమవుతున్నది. టీడీపీకి ఎప్పుడూ ఒక ఒరవడి ఉన్నది అని అంటారు. ఓడిపోయిన పుడు కార్యకర్తల పార్టీ, గెలిచాక నాయకుల పార్టీ. అందుకే ఎన్నికలు వస్తున్నాయి అంటే గెలుపు గురించి విశ్వాసంతో వుండే పరిస్థితి వుండదు. తెలంగాణాలో కూడా ఎవరికి వారు మూటాముల్లె సర్దుకొని ఏదో ఒక పార్టీలో తమ రాజకీయ భవిష్యత్తు ను వెతుక్కొందాం అని అనుకొనే సమయంలో ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్లో సమీక్షలు నిర్వహిస్తారు, మళ్లీ అందరూ ఉత్సాహం తెచ్చుకుని డబ్బులు ఖర్చుపెట్టుకుని ట్రస్ట్ భవన్ చుట్టూ చక్కర్లు కొట్టటం మొదలుపెడతారు. కానీ అది మూన్నాళ్ల ముచ్చటగానే మిగిలిపోతుంది. కార్యకర్తలు తమకు తామే సర్ది చెప్పుకుని మళ్లీ ఎన్నికల సమయం వచ్చేటప్పటికి శక్తిని కూడదీసుకుని పార్టీని నిలబెడుతున్నారు అనేది లోకేష్ అర్థం చేసుకున్నాడు అని కార్యకర్తలు సంతోషించారు. కానీ లోకేష్ కూడా చంద్రబాబు దారిలోనే నడుస్తున్నాడు అని అనుకుంటున్నారు. ప్రభుత్వం ఒకళ్ళు నడిపితే, పార్టీని మరొకళ్ళు నడుపుతారు అనుకున్న కార్యకర్తలకు నిరాశే మిగిలింది. ఇంకా పార్టీ అధినాయకత్వం పైన కార్యకర్తలకు అనేక ఆరోపణలు ఉన్నాయి. త్వరగా మేలుకొని, తెలిసి చేస్తున్న తప్పులను,తెలియక చేస్తున్న పొరపాట్లను సవరించుకోక పోతే వైసీపీ కి,టీడీపీకి పెద్దగా తేడా లేదనుకొనే ప్రమాదం ఉన్నది. ఆంధ్రప్రదేశ్ లో మొన్నటి ఎన్నికలు టీడీపీ పునర్జన్మకు అవకాశం ఇచ్చిన ఎన్నికలు. పొరపాటు జరిగివుంటే రాష్ట్ర భవిష్యత్తే కాదు, టీడీపీ భవిష్యత్తు కూడా ప్రశ్నార్థకం అయ్యేది. టీడీపీని బయటివారు ఎవరూ ఏమీ చేయలేకపోవచ్చు,కార్యకర్తల అభీష్టం తల్లక్రిందులైన రోజు మాత్రం ఎవరైనా నిశ్శబ్దంగా గమనించటం తప్ప చెయ్యగలిగేది ఏమీ మిగలదు.! దీని పార్టీ అధిష్టానం గుర్తించాలి మరి..

# పల్స్ పోలియో ప్రారంభించిన ఎమ్మెల్యే, మేయర్, కలెక్టర్, కమిషనర్

తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 12

పోలియో భారిన పడకుండా ఉండేందుకు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేసుకునేలా చూడాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని నగర మేయర్ గుండు సుధారాణి, KUDA చైర్మన్ శ్రీ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి,జిల్లా కలెక్టర్ స్నేహా శబరీష్,మునిసిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ లతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 0-5 ఏళ్ల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలి. పల్స్ పోలియో కార్యక్రమం అనేది మన దేశ ఆరోగ్య రంగంలో ఎంతో



ముఖ్యమైన కార్యక్రమం. భారతదేశాన్ని పోలియో రహితంగా మార్చేందుకు కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు కలిసికట్టుగా చిన్నారులకు జీవితాంతం ఆరోగ్యాన్ని అందించగలుగుతాం. ప్రతి ఒక్క తల్లిదండ్రుడు, సంరక్షకులు తమ పిల్లల భవిష్యత్తును కాపాడాలంటే - ఈ రెండు చుక్కలు తప్పనిసరిగా వేయించాలి. ఇది మన బాధ్యత మాత్రమే కాదు - ఒక సామాజిక బాధ్యత కూడా. ప్రభుత్వం మరియు ఆరోగ్య శాఖ ఈ కార్యక్రమాన్ని ఎంతో విస్తృతంగా చేపడుతోంది. ప్రభుత్వ హాస్పిటల్స్, అంగన్వాడీ కేంద్రాలు, స్కూల్స్, బస్ స్టేషన్లు, కాలనీలు ఇలా ప్రతి చోట కూడా పోలియో బూత్‌లు ఏర్పాటు చేశారు.పోలియోని పూర్తిగా నిర్మూలించాలంటే - మనం అందరం కలిసి పనిచేయాలి. అనంతరం హాస్పిటల్ లో మెటర్నటి వార్డును సందర్శించారు.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలక మండలి సభ్యుడు EV శ్రీనివాస్ రావు,DMHO అప్పయ్య, GMH సూపరెండెంట్ విజయ లక్ష్మి తదితరులు ఉన్నారు.

# మండల కేంద్రంలో దిష్టిబొమ్మ దహనం





కథలాపూర్ తెలంగాణ పత్రిక అక్టోబర్ 12

కథలాపూర్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో వేములవాడ దేవాలయం దర్శనం నిలిపివేయడాన్ని నిరసిస్తూ ఆదివారం రాష్ట్ర ప్రభుత్వం దిష్టి బొమ్మ దహనం చేయడం జరిగింది,భక్తుల మనోభావాలు దెబ్బతిస్తే చూస్తూ ఊరుకోము అని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మల్యాల మారుతి, జిల్లా ఉపాధ్యక్షులు రాచమడుగు వెంకటేశ్వర్రావు, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కోడిపెల్లి రెడ్డి గోపాల్, బండ అంజయ్య, కథలాపూర్ మహేష్, నరెడ్ల రవి,కాసోజీ ప్రతాప్,కంటే రాజం, ఆరే శివ,మరిపెల్లి గణేష్, కల్లెడ ప్రసాద్, రాజేష్, సునీల్, లింగమూర్తి, సాయిరెడ్డి, ప్రవీణ్, సాయి, సునీల్, శ్రీను,అనీల్,ప్రమోద్, రాజేష్,మహేష్ పాల్గొన్నారు.

# 14 న రాజన్న సిరిసిల్ల జిల్లా బంద్‌కు పిలుపు

- బీసీలకు 42శాతం రిజర్వేషన్ ప్రకటించాకే ఎన్నికలకు వెళ్లాలి
- జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య

సిరిసిల్ల ప్రతినిధి, అక్టోబర్ 11 తెలంగాణ పత్రిక

జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య మార్గదర్శకత్వంలో రాష్ట్ర అధ్యక్షులు గవ్వల భరత్ ఆదేశాల మేరకు బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% రిజర్వేషన్ కల్పించిన జీవోపై అగ్రవర్ణాల కుట్రల కారణంగా హైకోర్టు స్టే



విధించినందుకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా బందుకు పిలుపునిచ్చారు. ఈ బంధు కార్యక్రమాన్ని జాతీయ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాజన్న సిరిసిల్ల ఇన్చార్జ్ దండు వినోద్ ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా నిర్వహించబడుతుంది దీనిలో భాగంగా వేములవాడ రూరల్ మండలంలో కూడా బంధు కార్యక్రమాన్ని నిర్వహించబడుతుంది. ఇట్టి బంధుకు వ్యాపారవేత్తలు, విద్యాసంస్థలు అన్ని బీసీ సంఘాలు, ప్రజలు అందరూ తమ సంపూర్ణ, స్వచ్ఛంద సహకారం అందించాలని జాతీయ బిసి యువజన సంఘం వేములవాడ అర్బన్ మండల అధ్యక్షులు కొమిరె వెంకటసాయి, ఉపాధ్యక్షులు తిప్పరవేణి, తదితరులు కోరారు.

# పోలియో చుక్కల సెంటర్‌లో స్టాక్ ఔట్ తల్లిదండ్రుల ఆగ్రహం

- అధికారుల నిర్లక్ష్యం పై విమర్శలు

పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 12 తెలంగాణ పత్రిక

పోలియో మహమ్మారిని నిర్మూలించేందుకు ప్రభుత్వాలు ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పోలియో కార్యక్రమంలో అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధిలో అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శించారు. బంధం కొమ్ము బస్తీ దవాఖానలో ఏర్పాటు చేసిన పోలియో చుక్కల సెంటర్‌లో ఉదయం కొద్ది గంటల వ్యవధిలోనే పోలియో డ్రాప్స్ స్టాక్ అయిపోయి ందని సిబ్బంది తెలిపారు. దీంతో క్యూలైన్లలో పిల్లలతో వేచి ఉన్న తల్లిదండ్రులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. "పిల్లలతో గంటల తరబడి వేచి ఉన్నాం, కానీ డ్రాప్స్



లేవంటూ అధికారులే చేతులెత్తేశారు" అంటూ తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న కార్యక్రమంలో ఈ తరహా నిర్లక్ష్యం అసహ్యకరమని, సమీప సెంటర్ల నుండి డ్రాప్స్‌ను అందించే ప్రయత్నం చేయాల్సిన అధికారులు బాధ్యతా రహితంగా వ్యవహరిస్తున్నారని పేరెంట్స్ విమర్శించారు.ఈ విషయంపై సంగారెడ్డి జిల్లా డీఎంహెచ్‌ఓను సంప్రదించడానికి చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. కీలక సమయంలో ఫోన్‌కు స్పందించకపోవడంతో ప్రజల్లో ఆగ్రహం చెలరేగింది. "వెంటనే చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతాం" అని తల్లిదండ్రులు హెచ్చరించారు.

# ఎన్‌ఎన్‌జి యువసేన ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు ప్రారంభం

- యువతకు క్రీడలు ఎంతో అవసరం: నందారం నరసింహ గౌడ్

పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 12 తెలంగాణ పత్రిక

యువతకు క్రీడలు ఎంతో అవసరమని, చదువుతోపాటు క్రీడల్లో కూడా పాల్గొనాలని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ అన్నారు. ఆదివారం అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని లక్ష్మీ సాయి మెడోస్, కృష్ణదేవరాయ నగర్, సృజన లక్ష్మీ నగర్ సహా పలు కాలనీల యువకుల కోరిక మేరకు చిలుకూరు సమీపంలోని



క్రికెట్ మైదానంలో ఎన్‌ఎన్‌జి యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నరసింహ గౌడ్ మాట్లాడుతూ, "యువతలో క్రీడాస్ఫూర్తి, క్రమశిక్షణ పెంపొందితేనే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుంది. చదువుతోపాటు క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలి. ఇలాంటి మంచి కార్యక్రమాలకు ఎల్లప్పుడూ సహకారం అందిస్తాను" అని తెలిపారు. యువత గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించి కలిసికట్టుగా ముందుకు సాగాలని సూచించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో పలు కాలనీల ప్రతినిధులు, యువకులు, ఎన్‌ఎన్‌జి యువసేన సభ్యులు పాల్గొన్నారు.

# బిసిల పై కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వంది కపట ప్రేమ

- బిసి సమాజంను ఓట్ల కోసం పావుగా వాడుకున్న కాంగ్రెస్ పార్టీ.
- విలేఖరుల సమావేశంలో తొలి జడ్పీ చైర్ పర్సన్ దావా వసంత.

జగిత్యాల రూరల్ (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 12

బిసిల పట్ల కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వం వ్యవహరిస్తున్న కపట ప్రేమ హైకోర్టు తీర్పుతో బయటపడిందని జిల్లా పరిషత్ తొలి చైర్ పర్సన్ దావ వసంత సురేష్ అన్నారు. జగిత్యాల రూరల్ మండలం వెల్దుర్తి గ్రామంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కామారెడ్డి డిక్ల రేషన్‌తో బిసి సమాజాన్ని అయోమయం కు గురి చేసిందన్నారు. బిసి కులాలను ఆశల పల్లకిలో నెట్టి,చెల్లని జీవోతో బిసి సమాజంతో చెలగాటం ఆడిందన్నారు.క్షేత్ర స్థాయిలో కార్యకర్తలు, నాయకులుగా ఎదిగే అవకాశం పోగొట్టిందని ,కేవలం స్వార్థ రాజకీయ ప్రయోజనం కొరకే బిసిలను వాడుకుందని ఆరోపించారు.రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో బిసిల కోసం కాంగ్రెస్ చేసిన అభివృద్ధి,సంక్షేమం శూన్యం అని అన్నారు. గవర్నర్ దగ్గర,అటు రాష్ట్రపతి దగ్గర బిల్లు పెండింగ్ లో



ఉండగా జీవో 9 తో ఎన్నికలకి ఎలా వెళ్తారనే సోయి అటు ప్రభుత్వం కు, ఇటు పార్టీ పెద్దలకు లేకపోవడం విచారకరం అన్నారు.గత కేసీఆర్ ప్రభుత్వం హయాం లో బిసి ల కోసం అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలు ప్రవేశపెడితే కాంగ్రెస్ అధికారం లోకి వచ్చాక ఆ పథకాలు కనుమరుగయ్యాయని విమర్శిం చారు. గంగపుత్ర, ముదిరాజ్‌లకు సంబంధించిన చేపల పంపిణి నేటికీ అరంభం కాకపోవడమే ప్రభుత్వం పనితీరుకు నిదర్శనం అని అన్నారు. గౌడన్నలకు చెట్టు పన్ను మాఫీ చేసి, ప్రమాదవశత్తు మరణిస్తే 5 లక్షల రూపాయలు బీమా కల్పించి, గొల్ల కురుమలకు గోర్లు ఇచ్చిన ఘనత కేసీఆర్ దే అని అన్నారు. బిసిల విద్యకై అప్పటి కేసీఆర్ ప్రభుత్వం కార్పొరేట్ స్థాయిలో విద్యను అందించేందుకు గురు కులాలను ఏర్పాటు చేసి, నాణ్యమైన విద్య, భోజనం అందించిందన్నారు. కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో పరిస్థితి దుర్భరంగా మారిందన్నారు. బిసిలకు రాజ్యాంగ పరంగా హక్కులు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యింది. ఇప్పటికైనా బిసి సమాజం మేల్కొని కాంగ్రెస్ కపట వైఖరిని గమనించాలని కోరారు. బిసిల చైతన్యం తోనే రాజ్యాధికారం సాధ్యమని, ఆ దిశగా బిసి సమాజం ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. బిసి రిజర్వేషన్ ల విషయం లో కొంత మంది బిసి నేతలు కాంగ్రెస్ ప్రభుత్వంకు అనుకూలంగా వ్యవహరించడం విచారకరమని, బిసి సమాజం మరో పోరాటంనకు సిద్ధం అవ్వాలని అన్నారు. పరిపాలన చేత గాక ప్రతిపక్షాలపై నిందలు వేయడమా. ప్రజా కోర్టులో కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని ఎప్పటికైనా తెలంగాణకు కేసిఆర్ శ్రీరామరక్ష అని అన్నారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు ఆనంద్ రావు, మాజీ సర్పంచ్ బుర్ర ప్రవీణ్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య ఆరోగ్య ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమం తప్పదు

- భూపాల్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు

కామారెడ్డి, అక్టోబర్ 12, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ కామారెడ్డి జిల్లా మహాసభ ఆదివారం పట్టణంలో జరిగింది ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు భూపాల్ హాజరయ్యారు.సిఐటియు జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన ఈ మహాసభకు జిల్లాలోని ఏఎన్ఎంలు, ఫార్మసిస్టులు, ల్యాబ్టెక్నీషన్ లు ఆరోగ్య మిత్రాలు, 104 ఎంప్లాయిస్ హాజరయ్యారు. 31 మందితో జిల్లా కమిటీ వేశారు. గౌరవ అధ్యక్షులు గా చంద్రశేఖర్ సిఐటియు, యూనియన్ జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి జ్యోత్స్నదేవి జిల్లా కార్యదర్శి అల్లాఉద్దీన్ లతో పాటు 11మంది ఆఫీస్ బేరర్స్ ఎన్నిక అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర గౌరవ అధ్యక్షులు భూపాల్ మాట్లాడుతూ మెడికల్ డిపార్ట్మెంట్లోని



కాంట్రాక్టర్ సోర్సింగ్ ఎంప్లాయిస్ అందరికి వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలోని ఏఎన్ఎంల పని భారం తగ్గించాలని, 1930 ఏఎన్ ఎం పోస్టులు, 2300 నర్సింగ్ ఆఫీసర్స్, 1284 ఎల్ టి, 735 ఫార్మసిస్ట్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ కోసం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనాలు చెల్లించాలని కోరారు. ఉద్యోగుల సమస్యల ను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ఆరోగ్య శ్రీ మిత్రల వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. 104 ఉద్యోగులందరికీ జీతాలు ఇవ్వాలని, స్వంతజిల్లాలో నియమించాలని కోరారు. కామారెడ్డి జిల్లా లోని ఔట్ సోర్సింగ్ ఏ ఎన్ ఏం, ఫార్మసిస్ట్ లను కాంట్రాక్టు పద్ధతిలో మార్చాలని కోరారు. గవర్నమెంట జనరల్ హాస్పిటల్ లో 8 మంది డిఈఓ లను తొలగించడం అన్యాయం అన్నారు వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఉద్యమం చేస్తామన్నారు. వచ్చే నెల నవంబర్ 9న రాష్ట్ర మహాసభ సంగా రెడ్డిలో ఉంటుందని ఉద్యోగులందరూ జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కొల్లాపురం బాబు జోత్న్న, సావిత్రి, అల్లాఉద్దీన్ ,స్వామి, గంగాధర్, అన్నపూర్ణ, కవిత సుజాత కళ్యాణి అమీనుద్దీన్ వీరేష్ ప్రభాకర్ దేవలక్ష్మి వాణి సుశీల శోభ సంగీత మాధవి రాజమణి రాధిక సునీత బాలమణి ప్రవీణ శ్రీలత ఇమ్రాన్ రాథోడ్ నాయక్ శ్రీనివాస్ మల్లికార్జున్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందూర్ పాఠశాల ఆధ్వర్యంలో ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్ నియంత్రణ పై అవగాహన ర్యాలీ

తెలంగాణ దినపత్రిక : అక్టోబర్ 12.




బోధన్ పట్టణం ఆచన్‌పల్లిలో ఉన్న ఇందూరు పాఠశాల విద్యార్థులు, విద్యార్థినిలు, ఉపాధ్యాయుల బృందం, కరస్పాండెంట్ కొడాలి కిషోర్ కుమార్ గారి ఆధ్వర్యంలో ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్ నియంత్రణపై పాఠశాల నుండి ర్యాలీ నిర్వహించి బోధన్ కమాన్ కు చేరుకొని ఆచన్ పల్లి ఒకటవ వార్డు దారి మార్గమున భారీ ర్యాలీ నిర్వహించారు ఈ ర్యాలీలో విద్యార్థినీలు విద్యార్థులు ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్ వాడకూడదని, కాటన్ బ్యాగ్ వాడాలని,అనే నినాదాలతో స్థానిక ప్రజలకు ర్యాలీలో తెలియజేస్తూ,అదేవిధంగా కాటన్ బ్యాగులను ఈ ర్యాలీ నందు పలువురికి ఒకటవ వార్డు ప్రజలకు అందజేశారు. ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్ నియంత్రణపై పాఠశాల కరస్పండేస్ కిషోర్ కుమార్ మాట్లాడుతూ భావితరాల భవిష్యత్, పర్యా వరణానికి హాని కలిగే సింగిల్‌యూజ్ ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్‌లకు దూరంగా ఉండాలని పర్యావరణ పరిరక్షణలో ప్రతీఒక్కరూ భాగస్వాములు కావాలని నిషేధించిన ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్‌వల్ల పర్యావరానికి కలిగే అనర్థాలు ఎక్కువ అని. వీటికి ప్రత్యామ్నా యంగా ప్రతిపాదించిన కాటన్ బ్యాగులను ఉపయోగించాలని సూచించారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో విద్యార్థినీలు, విద్యార్థులు, ఉపాధ్యాయుల బృందం, ఎన్ సి సి విద్యార్థులు, పాఠశాల కరస్పాండెన్స్ కొడాలి కిషోర్ కుమార్, పత్రికా మిత్రులు, తదితరులు పాల్గొన్నారు.

## డిఎస్పీగా సెలెక్ట్ అయిన దాసరి రాహుల్‌కు సన్మాన కార్యక్రమం



నేరేడుచర్ల: అక్టోబర్ 12 తెలంగాణ పత్రిక

నేరేడుచర్ల కు చెందిన దాసరి రాహుల్ గ్రూప్ వన్ లో డి.ఎస్.పి గా సెలెక్ట్ అయినందున స్థానిక ఎస్ఐ. ఎ. రవీందర్ మరియు హుజుర్నగర్ సి ఐ.ఎస్. చరమంద రాజు శాలువాతో సత్కారించినారు కార్యక్రమంలో రాహుల్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## హేమచంద్రపురం బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు, జక్కుల శీను యాదవ్, జన్మదినం ఘనంగా నిర్వహించిన

- బి ఆర్ ఎస్ పార్టీ యువజన నాయకులు, తరాల మహేష్ యాదవ్



కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 12 (తెలంగాణ పత్రిక)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి పల్లి మండల కేంద్రంలోని హేమచంద్రపురం గ్రామపంచాయతీ నందు, బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు, జక్కుల శీను యాదవ్ పుట్టినరోజు ఘనంగా నిర్వహించిన, టిఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు, తరాల మహేష్ యాదవ్ మాట్లాడుతూ, నిత్యం ప్రజల మధ్య తిరుగుతూ, ప్రజా సమస్యల శ్రేయస్సుకి పాటుపడుతున్న వ్యక్తి, ఎవరికి ఏ అవసరం వచ్చినా, నేనున్నానని భరోసా ఇచ్చే నాయకుడు మన జక్కుల శీను, ఇలాంటి నాయకుడు మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని, ఆ దేవాదిదేవున్ని ప్రార్థిస్తున్నాను, ఈ ఒక్క కార్యక్రమంలో, సునీల్ గౌడ్, ప్రముఖ, రియల్ ఎస్టేట్ వ్యాపారి, తరాల మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## కన్ను చాలా సున్నితమైనది కాపాడుకోవాలి

- జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 12

జగిత్యాల పావని కంటి ఆసుపత్రి, రోటరీ క్లబ్ జగిత్యాల వారి ఆధ్వర్యంలో జగిత్యాల నియోజకవర్గానికి చెందిన నిరుపేదలు 18 మందికి ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.అనంతరం వారికి ఉచిత కంటి అద్దాలు, మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డా.విజయ్, మాజీ వైస్ ఎంపీపీ సొల్లు సురేందర్, సీనియర్ పాత్రికేయులు శ్రీనివాస్ నాయకులు సత్తి రెడ్డి, జైరాం సురేష్, రంగు మహేష్, సయ్యద్ గౌస్, మాజీ ఎంపిటిసి మానాల వెంకట రమణ మల్లేష్, రహీం, హన్మయ్య భీమన్న, ఆసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## భావనరుషి పద్మశాలి యువజన సంఘం కార్యవర్గం ఎన్నిక



కొడిమ్యాల ,అక్టోబర్ 12: తెలంగాణ పత్రిక.

కొడిమ్యాల మండలం పూడూరు గ్రామంలో పద్మశాలి సేవా సంఘం సభ్యుల ఆధ్వర్యంలో పద్మశాలి యువజన సమితి సమావేశం ఈరోజు ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశంలో యువజన సమితి యొక్క నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా సభ్యుల ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గం బాధ్యతలు చేపట్టినవారు అధ్యక్షుడు: వీరబత్తిని భాస్కర్. ఉపాధ్యక్షుడు: వడ్లకొండ మహేష్.కార్యదర్శి: వీరభత్తిని గంగాసాగర్.సహాయ కార్యదర్శి: వీరభత్తిని రాములు. కోశాధికారి: వడ్లకొండ శివ.సహాయ కోశాధి కారి: వేముల శ్రీకాంత్. ఈ ఎన్నికలు యువకుల ఐక్యతతో, సమ్మిళితంగా సాగాయి. సంఘానికి సేవ చేయడానికి కొత్తగా బాధ్యతలు స్వీకరించిన సభ్యులు తమ సేవలతో భావనరుషి పద్మశాలి యువజన సమితిని మరింత అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.

## పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 12 తెలంగాణ పత్రిక

దేశ వ్యాప్త పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఆదివారం పటాన్చెరు పట్టణంలోని జిహెచ్ఎంసి కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఐదు సంవత్సరాల లోపు ఉన్న ప్రతి చిన్నారికి విధిగా పోలియో చుక్కలు వేయించాలని ఆయన కోరారు. పోలియో రహిత దేశంగా మార్చడమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యమని అన్నారు.

## రైళ్లలో బాణసంచా తీసుకెళ్తే జైలుకే





సికింద్రాబాద్/కంటోన్మెంట్/ తెలంగాణ పత్రిక అక్టోబర్ 12:

రైళ్లో బాణాసంచా తీసుకువెళ్లటం పై నిషేధం ఉంది.రైళ్లలో బాణసంచా తీసుకెళ్లే సమయంలో చిన్న నిప్పు రవ్వ పడినా రైలు మొత్తం దగ్ధమయ్యే అవకాశం ఉంది. భారీ నష్టంతో పాటు వందల మంది ప్రయాణికుల ప్రాణాల ముప్పు కలిగిస్తుంది. అందుకే దీపావళి వేళ రైల్వే భద్రత విభాగం అప్రమత్తం గా వ్యవహరిస్తుంది.నిబంధనలు అతి క్రమించిన వారికి రూ.1000 జరిమానా, 3 ఏళ్ల జైలు శిక్ష లేకుంటే ఈ రెండు కూడా విధించ వచ్చు అన్ని రైల్వే నిబంధనలు తెలియజేస్తున్నాయి.

# "బాకీ చెల్లించు ఓటు అడుగు"

- స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించాలంటూ గర్జించిన బీఆర్ఎస్ నేత
- ఇంటింటికీ తిరిగి బాకీ కార్డుల పంపిణీ
- కాంగ్రెస్‌పై మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ ఫైర్

గంగాధర, అక్టోబర్ 12 (తెలంగాణ పత్రిక):





చొప్పదండి నియోజక వర్గ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత సుంకె రవిశంకర్ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు చేసారు. ఆదివారం గంగాధర మండలంలోని గర్శకుర్తి గ్రామంలో బీఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ తిరిగి కాంగ్రెస్ బాకీ కార్డులు అందజేసి, ప్రజలకు ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 22 నెలలు హామీలెన్నో, నెరవేర్చింది లేదంటూ ఆరోపణ చేశారు. ఈ సందర్భంగా రవిశంకర్ మాట్లాడుతూ, రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు ఇప్పటివరకు అమలు కాలేదని, ఇవి "420 హామీలు" అంటూ అభివర్ణించారు. ముఖ్యంగా రైతు భరోసా, నిరుద్యోగ భృతి, మహిళలకు ఆర్థిక సాయంపై కేంద్రంగా బాకీలు ఉన్నాయన్నారు. అలాగే బోనస్ పేరిట రూ.1000 కోట్లు ఎగ్గొట్టారు వడ్ల బోనస్ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని ఆయన ఆరోపించారు. రూ.500 బోనస్ ఇస్తామని ప్రకటించి, సన్నబియ్యానికే పరిమితం చేశారని, మిగతా అన్నదాతలకు రూ.1000 కోట్ల వరకు బాకీ పడిందని తెలిపారు. ప్రజలు కాంగ్రెస్ నాయకులను ఎదుర్కొనేటప్పుడు "బాకీ చెల్లించు ఓటు అడుగు" అనే నినాదంతో నిలదీయాలని రవిశంకర్ పిలుపునిచ్చారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేయవద్దని, బాకీ తీర్చిన తర్వాతే ఓటు అడగాలని ప్రజలు స్పష్టం చేయాలన్నారు.

**కేసీఆర్ పాలనలో అభివృద్ధి**

ఇప్పుడు అప్పుల పాలన తమ పాలనలో ఎరువులు, విత్తనాల సరఫరా సక్రమంగా జరిగిందని, పంటలు సకాలంలో కొనుగోలు చేయబడినాయని గుర్తు చేశారు. గత 22 నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం రూ.2 లక్షల కోట్లకు పైగా అప్పులు చేసినా, ఏ ప్రాజెక్ట్, నిర్మాణం పూర్తికాలేదని విమర్శించారు. రాజకీయంగా బలపడే ముందే కాంగ్రెస్‌ను ఓడించాలని, ఓడించకపోతే వారు ఇంకా బలంగా మారతారని హెచ్చరించారు. స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, రిజర్వేషన్ల విషయంపై స్పష్టత లేకుండానే ఎన్నికలకు ముందుకు వెళ్తూ ప్రజలను మభ్యపెడుతూ ఉందని అన్నారు.

## కొండగట్టులో భక్తుడి మొక్కు ఆంజనేయస్వామి పై అపార విశ్వాసం

- ఆంజనేయ స్వామి భక్తుడు 50 మీటర్లు మోకాళ్ల పై నడిచి,గుడి చుట్టూ పొర్లు దండాలు

కొడిమ్యాల అక్టోబర్ 12 తెలంగాణ పత్రిక.





కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయం మల్యాల మండలం ముత్యంపేటలోని ప్రముఖ పుణ్యక్షేత్రం ఆవరణలో శనివారం భక్తుల రద్దీతో కిటకిటలాడింది. ఆలయ ప్రాంగణం మొత్తం "జై శ్రీరామ్ – జై హనుమాన్" నినాదాలతో మారుమోగింది. ఈ సందర్భంగా, మేడిపల్లి మండలం రంగాపూర్ గ్రామానికి చెందిన భక్తుడు అరికెళ్ల గంగాధర్ స్వామివారికి మొక్కు చెల్లించుకున్నారు. తన కూతురికి మంచి సంబంధం కుదిరి, జీవితంలో సంతోషం రావాలని గతంలో మొక్కిన మొక్కు నెరవేరడంతో, ఆయన స్వామివారికి కృతజ్ఞతగా సుమారు 50మీటర్ల దూరం మోకాళ్లపై నడిచి, అనంతరం గుడి చుట్టూ పొర్లు దండాలు సమర్పించారు. గంగాధర్ మాట్లాడుతూ, "గతంలో నా కూతురు పెళ్లి సంబంధాల విషయంలో చాలా బాధపడ్డాను. ప్రతి సంవత్సరం స్వామి దీక్ష పట్టి వేడుకున్నాను. అద్భుతంగా, కొద్దికాలంలోనే మంచి సంబంధం కుదిరింది. ఇప్పుడు నాకు మనవడు కూడా ఉన్నాడు. ఇదంతా ఆంజనేయస్వామి కృపే" అని సంతోషంగా తెలిపారు. ఆంజనేయ స్వామి పై అరికెళ్ల గంగాధర్‌కు ఉన్న అపార విశ్వాసం, స్వామి దయతో ఆయన కుటుంబంలో సంతోషం నెరవేరిన తీరు అందరినీ ఆకట్టుకుంది.

## పోలియో కేంద్రాలు పరిశీలిస్తూ, చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన రజిత పరమేశ్వర్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 12( తెలంగాణ పత్రిక )





ఉప్పల్ డివిజన్ శాంతి నగర్ కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన పల్స్ పోలియో పలు కాలనీలో ఏర్పాటు చేసిన పోలియో కేంద్రాలను సందర్శించి కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ 5 సంవత్సరాల లోపు పిల్లలకు తల్లిదండ్రులు తప్పకుండ రెండు పోలియో చుక్కలు వేయించాలని కోరారు. తద్వారా పోలియోను అంతమోదించి పోలియో రహిత దేశాన్ని నిర్మిద్దామని పేర్కొన్న ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి ఈ కార్యక్రమంలో ఉప్పల్ ఎస్ సి సెల్ అధ్యక్షుడు లింగంపల్లి రామకృష్ణ సల్ల ప్రభాకర్ రెడ్డి జనరల్ సెక్రటరీ తుమ్మల దేవి రెడ్డి అల్వాల భాస్కర్ కట్టపల్లి విజయ్ కుమార్ గుప్తా జనగాం రామకృష్ణ, అలుగుల అనిల్ కుమార్, కుషాంగాల్లా సతీష్, సతీష్ మహిళ నాయకులు రూతమ్మ మహిళ అధ్యక్షులు రేణుక కవిత తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛందంగా రహదారి గుంతలు పూడ్చిన జెసిబి, ట్రాక్టర్ ఓనర్స్ అసోసియేషన్ యూనియన్ నాయకులు

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- అక్టోబర్ 12. (తెలంగాణ పత్రిక ప్రతినిధి)





మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండల కేంద్రంలో ఇండియన్ బ్యాంక్ వద్ద కొన్ని రోజులుగా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న, రహదారి గుంతలను ఆదివారం నాడు జెసిబి అలాగే ట్రాక్టర్ ఓనర్స్ అసోసియేషన్ యూనియన్ లా ఆధ్వర్యంలో, మట్టి పోసి చదును చేశారు. గుంతల వల్ల వాహనదారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్న నేపథ్యంలో, ప్రజల సౌకర్యార్థం కోసం ముందు కొచ్చిన జెసిబి అలాగే ట్రాక్టర్ ఓనర్స్ అసోసియేషన్ యూనియన్ లు. ఈ సామాజిక స్పృహ సేవలో భాగంగా, స్వయంగా మట్టి తీసుకొచ్చి ఇంతలను తాత్కాలికంగా పూడ్చి వేశారు. ఈ చర్య స్థానికంగా మంచి స్పందనను సంతరించుకుంది. కొత్తగూడ మండల ప్రజలు యూనియన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెసిబి ఓనర్స్ అసోసియేషన్ కొత్తగూడ గంగారం ఉమ్మడి మండలాల అధ్యక్షుడు షేక్ యాకుబ్ పాషా, ట్రాక్టర్ ఓనర్స్ అసోసియేషన్ కొత్తగూడ అధ్యక్షుడు సిద్ధబోయిన భద్రయ్య, ట్రాక్టర్ ఓనర్స్ అసోసియేషన్ కోశాధికారి శ్రీరామ్ శ్రీనివాస్, దారం జీవన్, సుమన్, గట్టి రాజేష్, నవీన్ , గుంజేడు ముసలమ్మ ఆటో యూనియన్ మండల అధ్యక్షుడు అఫ్సర్, నాయకులు మొగిలి, స్వామి, మహమ్మద్ కరీం, కిరణ్, వెంకటేష్, రమేష్, సంపత్, తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చోడ AIMIM నూతన కార్యవర్గం ఎన్నిక

బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక- అక్టోబర్ 12:-

ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం లోని ఇచ్చోడ మండల ఏంఐఏం పార్టీ నూతన కార్యవర్గాన్ని శనివారం జిల్లా ఏంఐఏం టౌన్ ప్రెసిడెంట్ నజీర్ హైమద్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఏంఐఏం పార్టీ ఇచ్చోడ మండల అధ్యక్షునిగా షేక్ జావిద్, జనరల్ సెక్రటరీగా షేక్ సజీద్, ట్రెజరర్‌గా సుఫియాన్, జాయింట్ సెక్రటరీలుగా షేక్ అర్షద్, షేక్ ఆథర్, అఫ్రోజ్, సదీఖ్ లను ఎన్నుకున్నారు. వారు మాట్లాడుతూ మండలంలో ఏంఐఏం పార్టీ బలోపితం కోసం కృషి చేస్తామన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి పార్టీ తరపున పోరాడుతామన్నారు. అనంతరం నూతన కమిటీ సభ్యులను టౌన్ ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో నజీర్ హైమద్ ఘనంగా సన్మానించారు.



# జిల్లా డిసిసి అధ్యక్ష పదవికి యూత్ కాంగ్రెస్ నాయకులు తో భేటీ

**- అంజలి నింబ్ ల్కర్ కు స్వాగతం పలికిన ఆకారపు అరుణ్ కుమార్ పటేల్**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి /ఉప్పల్ అక్టోబర్ 12 ( తెలంగాణ పత్రిక )

ఏఐసీసీ అంజలి నిమ్బల్కర్ కి స్వాగతం పలికిన ఉప్పల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నూతన డిసిసి అధ్యక్ష, నియామకం కొరకు ఏఐసీసీ నియమించిన జిల్లా పరిశీలకురాలు అంజలి నింబల్కర్ శనివారం జిల్లాకు విచ్చేశారు. ఈ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ స్వాగతం పలికారు మేడ్చల్‌లోని జిల్లా పార్టీ ప్రవేశ డిసిసి నియామకం కోసం ఆసక్తి కల్పించిన వారి నుంచి



బయోడేటాలను పరిశీలించారు. అనంతరం జిల్లా ముఖ్య నాయకులతో ముఖాముఖిగా అంజలి నింబల్కర్ నిర్వహించారు. కార్యక్రమంలో పిసిసి ఆర్గనైజర్లు, మహబూబాద్ పార్లమెంట్ మెంబర్



బలరాం నాయక్ మేడ్చల్ జిల్లా యోజన కాంగ్రెస్ అధ్యక్షుడు బొమ్మక అజయ్ ఇంచార్జ్ సురేష్ మేడ్చల్ నియోజకవర్గం అధ్యక్షులు తోటకూర రాహుల్ మల్కాజ్గిరి అధ్యక్షులు సాయి చరణ్ కుత్బుల్లాపూర్ అధ్యక్షుడు మూవీస్ హబ్సిగూడ డివిజన్ అధ్యక్షులు వాసు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

సంగారెడ్డి అక్టోబర్ 12 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి

రంగారెడ్డి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల 1996-97 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమకు చదువులు నేర్పిన గురువులను గుర్తుచేసుకొని వారికి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మృత్యుంజయులు కే రాములు, గుండప్ప, రత్నప్రభ, శ్రీనివాసరావు, నాగార్జున రెడ్డి, స్వర్ణలత, పృథ్వీనా సుల్తానా, బన్సీలాల్ బాబు, మల్లేశం వంటి ఉపాధ్యాయ బృందం పూర్వ విద్యార్థులు సత్కరించారు. పాత జ్ఞాపకాలకు నెమరు వేసుకుంటూ గురువులకు పట్ల కృతజ్ఞత తెలిపారు, జీవితంలో మర్చిపోలేని జ్ఞాపకం అంటే గురువులేని తల్లిదండ్రుల తర్వాత పెద్దగా గురువు పూజించుకునేవి మన ఉపాధ్యాయులందని వారు తెలిపారు. విద్యార్థుల పట్ల శ్రద్ధతో ఉండి మేము చేస్తున్నటువంటి ఉద్యోగాల్లో మాకు చెప్పినటువంటి గురువులు కూడా అందరూ జ్ఞాపకం చేసుకుంటూ నెంబర్ వేసుకుంటూ ఈ యొక్క సమ్మేళనంలో ఉత్సవంలో పాల్గొన్నందుకు మాకు కూడా ఆనందంగా



ఉందని ఉపాధ్యాయులు కూడా తెలిపారు. ఇలాంటి సమ్మేళనాలు చేయడం విద్యార్థుల పట్ల చాలా శ్రద్ధ పెరిగి వారి కృషికి ఫలితంగా ఫలించినటువంటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ అందరూ సంతోషంగా ఉండాలని గురువులు కూడా పూజించుకున్నారు.

# తారా టీ స్టాల్ 2 వ బ్రాంచ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

కోదాడ : అక్టోబర్ 12 ( తెలంగాణ పత్రిక )

కోదాడ పట్టణంలో మొదటి తారా టీ స్టాల్ అభివృద్ధి పొంది తారా యాజమాన్యం 2వ బ్రాంచ్‌ను ఏర్పాటు చేసి ఉపాధి కల్పించడం అభినందనీయమని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. ఆదివారం కోదాడ పట్టణ హుజూర్నగర్ రోడ్ లో నూతనంగా ఏర్పాటు చేసినటువంటి తారా టీ స్టాల్ అండ్ బేకర్స్ 2,వ బ్రాంచ్ ను నిర్వాహకులు అజార్ బాబాతో కలిసి ప్రారంభించి మాట్లాడారు. కోదాడలో గత అనేక సంవత్సరాలుగా తారా టీ స్టాల్ అండ్ బేకర్స్ యాజమాన్యం వారు ప్రజలకు నమ్మకమైన సేవలందిస్తూ అందరి ఆదరాభిమానాలు పొందారాని ఇదే నమ్మకంతో వినియోగదారులకు సేవలు అందించి వ్యాపారాన్ని విస్తరించు కోవాలన్నారు. అజార్ బాబా తాను ఉపాధి పొందుతూ ఎంతోమందికి ఉపాధి కల్పిస్తున్నారని ఎమ్మెల్యే ఈ సందర్భంగా ఆయనను అభినందించారు. త్వరలో హుజూర్నగర్ లో సైతం ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిసిసి డెలికేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి



రామారావు, కందుల కోటేశ్వరరావు, షఫీ, అతోహర్, సోయల్, పాశి, అసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుతాం రాణా ప్రతాప్ రెడ్డి

నర్సంపేట అక్టోబర్ 12 తెలంగాణ పత్రిక

నర్సంపేట నియోజకవర్గం, నల్లబెల్లి మండల అధ్యక్షులు తడుక వినయ్ ఆధ్వర్యంలో రంగాపురం ఎంపిటిసి స్థాయి స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశంలో ముఖ్యఅతిథిలుగా భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ....స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ తరఫున అన్ని స్థానాల్లో పోటీ చేసి అభ్యర్థులను గెలిపించుకుంటామని ఆయన పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను గడపగడపకు తీసుకెళుతూ కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ఎండగట్టాలన్నారు.స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించుటలో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని హైకోర్టు స్టే విధించడం ద్వారా మరోసారి నిరోపితమైందన్నారు.తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం



ఆదరాబాదరాగా చెల్లని జీవో తెచ్చి తామేదో బీసీ సామాజికవర్గాన్ని ఉద్ధరిస్తున్నట్టు షో చేసి చట్టం ముందు బోర్లా పడిందని అన్నారు.రిజర్వేషన్ల పేరుతో బీసీలకు అన్యాయం చేయాలని చూస్తే రాబోయే స్థానిక ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ తరుపున అత్యధిక స్థానాల్లో బీసీలకు అవకాశం కల్పిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ బొద్దిరెడ్డి ప్రతాపరెడ్డి, దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పృధ్వి, జిల్లా నాయకులు వనపర్తి



మల్లయ్య,బచ్చు వెంకటేశ్వర్ రావు,వల్లే పర్వతాలు, మండల ప్రధాన కార్యదర్శిలు ఈర్ల నాగరాజు,గుగులోతు తిరుపతి,ఉపాధ్యక్షులు గుర్రపు నరేష్, కార్యదర్శి మర్రి నాగరాజు,కోశాధికారి మురికి మనోహర్, మండల నాయకులు ఓరుగంటి రాజు,ములుక రాజేష్, నాగిరెడ్డి రాజిరెడ్డి,కౌడగాని రాజేందర్, తిమ్మాపురం శివ, జంగిలి పద్మ,బూత్ అధ్యక్షులు బల్ల రాజు,చెట్టుపెల్లి విజేందర్, కంచె రవి, భూక్య రాజేంద్రప్రసాద్ తో పాటు కార్యకర్తలు ,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దళిత ఐపీఎస్ ఆత్మ హత్యపై మాల మహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధి మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు

(తెలంగాణ పత్రిక అక్టోబర్ 12 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

హర్యానాలో ఉన్నత స్థాయి అధికారుల వేధింపులను తట్టుకోలేక పురన్ కుమార్ ఆత్మహత్యకు పాల్పడటం పట్ల మాల మహానాడు జిల్లా కమిటీ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు కులం పేరుతో జరుగుతున ఆకృత్యాలకు ఈ ఘటన సజీవ సాక్ష్యం కులం పేరుతో అదనపు డీజీ స్థాయి అధికార వేధింపులకు గురైతే సామాన్య ప్రజానీకం ఎదుర్కొంటున్న దుర్భర పరిస్థితులను అర్థం చేసుకోవచ్చన్నారు హర్యానాలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం బద్ధులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధి ముడుసు జాకబ్ ప్రతాప్ జిల్లా అధ్యక్షుడు కొర్లపాటి చిరంజీవి ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్చార్జ్ కరాటే వేణు జిల్లా ప్రధాన కార్యదర్శి పేరం మల్లయ్య నగర అధ్యక్షుడు తలారి రాధాకృష్ణ నగర ప్రధాన కార్యదర్శి ధోతుల పేరం మల్లయ్య వెంకన్న జిల్లా యువజన అధ్యక్షులు పోతురాజు కమలాకర్



తదితరులు పాల్గొన్నారు

# అన్నింటా కల్తీ ప్రజల్లో భయం



సికింద్రాబాద్/కంటోన్మెంట్/ తెలంగాణ పత్రిక అక్టోబర్ 12:

దేశంలో కల్తీకి కాదేది అనర్హం అన్నట్లుగా ప్రస్తుత పరిస్థితులు అద్దం పడుతున్నాయి. ఇప్పటి వరకు పాలు, మద్యం,నిత్యవసరాలు, మెడిసిన్ కల్తీ అవడం చూస్తోండగా తాజాగా కాల్గెట్ ఘటన కలవరపరుస్తోంది. పనీర్, ఈనో, సెన్సోడైన్ అల్లం వెల్లుల్లి పేస్ట్, మసాలా పౌడర్లు, వంటివి కూడా కల్తీ అవడం ఈ మధ్య కాలంలో వెలుగు చూశాయి. రసాయనాలు, నాసిరకం పదార్థాల తో వీటి తయారీ ప్రాణాలపైకి తీసుకొస్తుంది. దీంతో ఏది కల్తీనో ఏదీ నిజమైనదో తెలియక ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు.

# సుంకులమ్మ గుడి నిర్మాణానికి విరాళం అందచేత

**-యాభై ఐదువేల రూపాయలు విరాళం ప్రకటించిన సిఐ**




తెలంగాణ పత్రిక అక్టోబర్ 12:

చిన్నంబావి మండలంలోని పెద్దమారూర్ గ్రామం ఎస్సీ కాలనీలో నిర్మాణంలో ఉన్న సుంకులమ్మ ఆలయానికి సీఐ చక్కెర వెంకటేశ్వర్లు రూ. 55 వేల విరాళం అందజేశారు. ఆదివారం గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యుల సమక్షంలో ఆయన ఈ మొత్తాన్ని అందించారు. ఈ సందర్భంగా సీఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, "గత ఫిబ్రవరి 3న భూమిపూజ సందర్భంగా గుడి నిర్మాణానికి 55 వేల విరాళం ప్రకటించామన్నారు. వారి అమ్మ చక్కెరపకీరమ్మ ఈ మొత్తాన్ని ఆలయ నిర్మాణానికి ఉపయోగించాలని సూచిస్తూ గ్రామస్తులకు అందజేశారు. గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు సీఐ వెంకటేశ్వర్లకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎత్తం పకీరమ్మ, ఎత్తం స్వాములు, దేవరపోగ మధు, డి నాగరాజు, కే కృష్ణయ్య, డిగ్రీ కృష్ణయ్య, తదితరులు ఉన్నారు.

# డిసిసి అధ్యక్ష సమావేశానికి ముఖ్యఅతిథిగా అబ్జర్వర్ జ్యోతి రౌటెల



- మెదక్ జిల్లా చేగుంట మండల్ తెలంగాణ పత్రిక. 12/10/2025

మెదక్ లో జరిగినటువంటి డిసిసి అధ్యక్షత పదవి గురించి విస్తృత స్థాయి సమావేశానికి వచ్చిన మెదక్ జిల్లా అబ్జర్వర్ జ్యోతి రోటేలా కి మన ప్రియతమ అభిమాన నాయకులుదుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ పాక్స్ ఛైర్మెన్ రెడ్డిపల్లి తాడేం వెంగళరావు,మాజీ సర్పంచ్ రాంపూర్ కాశబోయిన భాస్కర్, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎం .శ్రీనివాస్, మండల కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు చౌదరీ శ్రీనివాస్,మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్ నాయక్, మాజీ ఎంపీటీసీ బాలనరసయ్య, జింక శ్రీనివాస్, జిల్లా మహిళ కాంగ్రెస్ నాయకురాలు కురుమ లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

# పోలియో చుక్కలు వేయిద్దాం

**- పోలియో రహిత సమాజాన్ని స్థాపిద్దాం**

**- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 12( తెలంగాణ పత్రిక )



పోలియో చుక్కలు వేయిద్దాం. పోలియో రహిత సమాజాన్ని స్థాపిద్దాం అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని ఉప్పల్ పి హెచ్ సి లో ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ 0-5 సంవత్సరాల లోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయిద్దాం అని పోలియోరహిత సమాజాన్ని నిర్మిద్దాం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో చిలుక నగర్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ పీ హెచ్ సి అధికారులు ఆశా వర్కర్లు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులుకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్



## జూబ్లీహిల్స్ ఉపఎన్నికలు

-ఇంటింటికి వెళ్లి ప్రచారం చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ అక్టోబర్ 12 ( తెలంగాణ పత్రిక)

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎల్లారెడ్డిగూడలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తో కలిసి ఇంటింట ప్రచారంలో పాల్గొన్న కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి.

## రుద్రూర్ లో ఘనంగా మహిళా చైతన్య కార్యక్రమం



కోటగిరి తెలంగాణ పత్రిక అక్టోబర్ 12.

నిజామాబాద్ జిల్లా బోధన్ డివిజన్ పరిధిలోని రుద్రూర్ మండల కేంద్రంలో పత్రీజీ ఆధ్వర్యంలో మహిళా చైతన్య కార్యక్రమం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సీనియర్ పిరమిడ్ మాస్టర్ శ్రీమతి శోభారాణి ఇన్కమ్ టాక్స్ అధికారి హైదరాబాద్ హాజరై, తన ఆత్మజ్ఞాన సందేశాన్ని ధ్యానులకు అందించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ు "ప్రతి మహిళ తన అంతరంగ శక్తిని తెలుసుకుని, ధ్యానం ద్వారా జీవన సార్థకత సాధించాలని " అమే ప్రేరణనిచ్చారు.ఈ కార్యక్రమంలో అనేకమంది ధ్యానులు పాల్గొని, ఆధ్యాత్మిక ఆనందంలో తేలిపోయారన్నారు.అనంతరం అన్నదాన కార్యక్రమం సోప్ప శంకర్ పుష్ప ధ్యానులకు ఆహార సదుపాయం కల్పించారు.ఈ కార్యక్రమాన్ని స్థానిక పిరమిడ్ మాస్టర్లు సమన్వయంతో విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర దేశాయ్ (న్యాయవాది),కేవీ మోహన్ డి. సతీష్ గౌడ్, మైపాల్, లింగ0 తదితరులు పాల్గొన్నారు.

## పాము చెరువు నైట్ చేపలు మాయం చేసిన దళారులు



అక్టోబర్ 12 కొణిజర్ల (తెలంగాణ పత్రిక)

కొణిజర్ల మండలం పెద్దగోపతి అనంతారం గ్రామాలకు సంబంధించిన పాముచెరువు మత్స్య పారిశ్రామిక సహకార సంఘం కోమట్ల గూడెం పరిధిలో ఉన్న పాము చెరువు గత రాత్రి చేపలు పట్టడం జరిగింది మత్స్య పారిశ్రామిక సహకార సంఘం కార్యవర్గ సభ్యులకు సమాచారం ఇవ్వకుండా చేపలు పట్టిన దళారులు గ్రామస్తులకు సమాచారం ఇవ్వకుండా రాత్రికి రాత్రే పట్టిన చాపలు తెల్లవారుజామున తరలించడం జరిగింది అయితే గ్రామ ప్రజలకు సమాచారం తెలుసుకొని చెరువు దగ్గరకు వెళితే చాపలు అడిగితే అయిపోయినవి అని చెప్పారు ఇంతలోనే చేపలు ఎలా అయిపోయాయి అని గ్రామస్తులు ఆందోళన చేశారు కానీ ఎవరు పట్టించుకోలేదు తక్షణమే జిల్లా మత్స్యశాఖ అధికారి తగు చర్యలు తీసుకోవాలని విచారణ జరిపించే రెండు గ్రామాల గ్రామస్తులు కి చాపలు అందేలాగా చూడాలని జిల్లా మత్స్యశాఖ అధికారి నీ గ్రామస్తులు వేడుకుంటున్నారు.

## ఎస్ జి ఎఫ్ అండర్- 14 జిల్లా కబడ్డీ క్రీడలో వైరా బీసీ విద్యార్థుల ప్రతిభ

-అభినందించిన ప్రిన్సిపాల్ నాగమణి

కొనిజర్ల 12 (తెలంగాణ పత్రిక)

ఖమ్మం జిల్లా వైరా బీసీ బాయ్స్ గురుకుల పాఠశాలల క్రీడల ఎస్ జిఎఫ్ కె ఖమ్మం ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ పోటీల్లో అండర్ - 14 బాలురు బాలికలు సెలక్షన్ జరిగింది. ఈ సెలక్షన్లో ఏ.మనోజ్, పి. బాబు తొమ్మిదవ తరగతి ఇద్దరు పిల్లలు ఎంజేపి వైరా పాఠశాల నుండి ఎంపిక అయ్యారు. ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ బొడ్డు నాగమణి, ఏటీపీ రంజిత్ కుమార్, వ్యాయామ ఉపాధ్యాయుడు తప్పెట భాస్కర్, పాఠశాల సిబ్బంది తదితరులు విద్యార్థులకు అభినందనలు తెలిపారు.




## ఆర్థరైటిస్ త్వరిత గుర్తింపు: మెడికవర్ హాస్పిటల్స్ వైద్యులు

-జీవనశైలి మార్పులతో నియంత్రణ సాధ్యం : డాక్టర్ కామిశెట్టి సతీష్ కుమార్ ..

సికింద్రాబాద్/కంటోన్మెంట్/ తెలంగాణ పత్రిక అక్టోబర్ 12:

మోకాళ్లు, భుజాలు,మణికట్టులు వంటి కీళ్ల నొప్పులు వృద్ధాప్యానికి మాత్రమే పరిమితం కావు. ఆధునిక జీవనశైలిలో వ్యాయామం లోపం, అధిక బరువు, ఒత్తిడి కారణంగా యువతలో కూడా ఆర్థరైటిస్ కేసులు వేగంగా పెరుగుతున్నాయి.భారత్‌లో నే సుమారు 18 కోట్ల మందికి పైగా ఈవ్యాధితో బాధ పడుతున్నారని అంచన అన్ని ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ కామిశెట్టి సతీష్ కుమార్ తెలియజేశారు. ఆధునిక వైద్య పద్ధతులు కీళ్ల పునరుద్ధరణ శస్త్రచికిత్సలు ద్వారా ఆర్థరైటిస్ రోగులు కూడా సుఖమైన జీవితం గడపవచ్చు. తొలిదశలో గుర్తింపు, అవగాహన వల్ల జీవన నాణ్యత కాపాడడానికి అత్యంత కీలకం.ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ ఆర్థరైటిస్ అనేది కీళ్లలో వాపు,నొప్పి, గట్టిపడడం కలిగించే వ్యాధి. దీనిలో ముఖ్యం గా రెండు రకాలు ఉంటాయి. ఆస్టియో ఆర్థరైటిస్,ఇది కీళ్ల కండరాలు దెబ్బతినడం వల్ల వస్తుంది, రుమటాయిడ్ ఆర్థరైటిస్, ఇది శరీర రోగని రోధక వ్యవస్థ పొరపాటుగా కీళ్లను దాడి చేసే ఆటోఇమ్యూన్ వ్యాధి ,.తొలిదశలో గుర్తించి సరైన చికిత్స తీసుకుంటే కీళ్ల దెబ్బతినడం నివారించవచ్చు. కీళ్ల నొప్పులు, వాపు, ఉదయం గట్టిపడడం వంటి లక్షణాలు రెండు వారాలకు మించి కొనసాగితే వైద్యుడిని సంప్రదించాలి ,తగిన బరువును కాపాడుకోవడం ,ప్రతిరోజూ తేలికపాటి వ్యాయామం చేయడం ,సమతుల్య ఆహారం తీసుకోవడం ,స్వచ్ఛందంగా మందులు వాడకపోవడం వంటి జాగ్రత్తలు తీసుకుంటే వ్యాధి నియంత్రణలో ఉంటుంది అన్ని మెడికవర్ హాస్పిటల్స్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ కామిశెట్టి సతీష్ కుమార్ తెలిపారు..



## కమలాపూర్ పేపర్ మిల్లును టేకోవర్ చేసిన వి యస్ టి జాడెక్కడ

-ఏఐటియుసి జిల్లా ప్రధానకార్యదర్శి జంపాల రవీందర్

మంగపేట,అక్టోబర్12(తెలంగాణ పత్రిక)

మండలంలోని కమలాపురం గ్రామంలో ఏఐటియుసి మండల మహాసభ గడ్డం భారతి అధ్యక్షతన రావి నారాయణరెడ్డి భవణములో ఏర్పాటు చేయగా ముఖ్య అతిధిగా హాజరైన ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ ఏఐటియుసి జెండాను ఎగురవేసి అనంతరం మాట్లాడుతూ వరంగల్ ఉమ్మడి జిల్లాలోని మంగపేట మండలంలో గల ఏకైక పరిశ్రమ(బిజిపిపియల్) మూతపడి పదమూడు సంవత్సరాలు దాటినా పునరుద్ధరిస్తామని హామీలు ఇచ్చిన మంత్రులు పార్లమెంట్ సభ్యులుకేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన జిల్లా మండల నాయకులు ఏం చేస్తున్నారు, ఎప్పుడు పునరుద్దిస్తారు అని ప్రశ్నించారు పాత కంపెనీని టేకోవర్ చేసిన వి



యస్ టి యాజమాన్యం ఎక్కడా అని నిలదీసారు కనుక ఈ ప్రాంతంలోని ప్రజలు ప్రజా ప్రతినిధులు రాజకియ పార్టీలు పోరాడి సాదించుకోవాలని పిలుపునిచ్చారు దానితో పాటు దానిమీద ఆధారపడి అనేక బకాయిలు రావలసిన కార్మికుల బకాయిలు టేకోవర్ చేసిన యాజమాన్యం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు మధ్యాహ్న భోజన వంట కార్మికులకు కేంద్ర ప్రభుత్వం కేవలం 600 రూపాయలు మాత్రమె చెల్లస్తూ శ్రమ దోపిడీ చేస్తుంది అన్నారు స్కీం వర్కర్స్ అందరినీ రెగ్యలరైజ్ చేయాలని కార్మిక వర్గానికి సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు హమాలీ కార్మికులకు సమగ్ర సంక్షేమ చట్టం అమలు చేయాలని భవణ నిర్మాణ సంక్షేమ బోర్డు ప్రభుత్వం ఆధీనంలోనే నిర్వహించాలని సంక్షేమ బోర్డు నిధులను మెడికల్ టెస్టుల పేరుతోని దుర్వినియోగం చేయడం మానుకొని సభ్యులకు సంక్షేమ నిధులు పెంచాలని డిమాండ్ చేశారు ఈ సమావేశంలో బండి జయమ్మ మద్దిభోయున భారతి యస్ కె షఫియా గడ్డం భారతి ఆలం హేమ ఈసాల రమాదేవి బల్లెం రాములు కొడాలి తులసి కె శ్రీదేవి వాసం నాగేంద్ర తాలూక వెంకటనర్సమ్మ విజయలక్ష్మి కోరం పద్మ అమీన పాగ పద్మ ఖైరున్ బుచ్చమ్మ అఖిల శ్రీలత పాల్గొన్నారు.

## పేదల పక్షపాతి ప్రజా ప్రభుత్వం...

### రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి

-తిరుమలాయపాలెం మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి

(తెలంగాణ పత్రిక అక్టోబర్ 12 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

పేదల పక్షపాతి, పేదవాడికి అండగా, పేదవాడి కోసం పనిచేసే ప్రభుత్వమే మన ఇందిరమ్మ ప్రభుత్వమని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. శనివారం తిరుమలాయపాలెం మండలంలో పర్యటించి మంత్రి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. పాతర్లపాడు గ్రామంలో పాతర్లపాడు నుండి లకావత్ తండా వరకు రూ. 1.32 కోట్ల అంచనా వ్యయంతో బీటీ రోడ్డు, జోగులపాడు గ్రామంలో జోగులపాడు నుండి తిలావత్ తండా వరకు రూ. 90 లక్షల అంచనా వ్యయంతో బీటీ రోడ్డు, రూ.10 లక్షల అంచనా వ్యయంతో అంతర్గత సీసీ రోడ్లు, జల్లెపల్లి గ్రామంలో రూ. 30 లక్షల అంచనా వ్యయంతో అంతర్గత సిసి రోడ్లు, హైదర్ సాయిపేట గ్రామంలో రూ. 10 లక్షల అంచనా వ్యయంతో అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపనలు చేశారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడే నాటికి ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలులో వెనక్కి తగ్గడం లేదని అన్నారు. ఆర్థిక పరిస్థితిని బాగు చేస్తూ 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామన్నారు. 25 లక్షల మంది రైతులకు 2 లక్షల వరకు రుణమాఫీ క్రింద 21 వేల కోట్లు ప్రభుత్వం ఏర్పడ్డ 9 నెలల్లోనే అందించామన్నారు.





రైతు భరోసా సహాయం 12 వేలకు పెంచినట్లు, పోయిన నెలలో ఒకేసారి 9 రోజుల్లో 9 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు. రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం సరఫరా, 11 లక్షల నూతన రేషన్ కార్డుల జారీ, పాత రేషన్ కార్డులలో 17 లక్షల కొత్త పేర్లు నమోదు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. సన్న వడ్లు పండించిన రైతులకు మద్దతు ధరతో పాటు క్వింటాకు 500 రూపాయల బోనస్ మొదటి విడత అందించామని, రెండో విడత అందించనున్నట్లు అన్నారు. గత ప్రభుత్వం పేదలకు సొంతిల్లు అందించే పథకం నిర్లక్ష్యం చేసిందని, ప్రజా ప్రభుత్వంలో 22 వేల 500 కోట్లతో 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసామని అన్నారు. పాలేరు నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామన్నారు. రాబోయే 3 సంవత్సరాలలో మూడు విడతల్లో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని అన్నారు. ప్రతి సోమవారం ఇళ్ళు కట్టుకున్న స్టేజిని బట్టి డబ్బులు లబ్దిదారుని ఖాతాలో జమ చేస్తున్నామన్నారు. అన్నారు. విద్య, వైద్యానికి ప్రజాప్రభుత్వం పెద్ద పీట వేసిందని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, పీఆర్ ఇఇ మహేష్ బాబు, ఎంపీడీవో షేక్ సాహెబ్ పి ఆర్ జె ఈ ప్రపుల్ల కుమార్ వ్యవసాయ శాఖ అధికారి నా రెడ్డి సీతారాం రెడ్డి కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు రామ సహాయం నరేష్ రెడ్డి కాంగ్రెస్ జిల్లా నాయకులు మందడి ఇబ్రాయిల్ మద్దులపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వనవాసం నరేందర్ రెడ్డి మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నంద్యాల శ్యాంసుందర్ రెడ్డి జడల నగేష్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మాజీ జెడ్పిటిసి బెల్లం శ్రీనివాస్ మాజీ ఎంపీపీలు కొప్పుల అశోక్ బోడ మంగీలాల్ నాయక్ నల్లబెల్లి లింగన్న మిరియాల విక్రం రెడ్డి వెన్నం సుధాకర్ రెడ్డి లంజపల్లి శ్రీనివాస్ గుగ్గిళ్ళ అంబేద్కర్ తురక వేణు బానోతు వెంకన్న చిప్పరపల్లి రమేష్ మేకల సైదులు అన్ని పత్తి రవి పుల్లూరి పరిష ఎలక తిరపయ్య గాదరి వెంకన్న వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అబ్దుల్ కలాం వాకర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- అక్టోబర్ 12. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-

మహబూబాబాద్ జిల్లా, గూడూరులో అబ్దుల్ కలాం వాకర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నిక నిర్వహించారు. నూతన కార్య వర్గము అధ్యక్షులు: ముయ్యబోయిన వెంకన్న, దీప్రధాన కార్యదర్శి: ముక్తవరం సత్యనారాయణ, కోశాధికారి: బత్తుల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు: మండల వెంకటేశ్వర్లు, ఊకె లక్ష్మయ్య, సహాయ కార్యదర్శి: నూనావత్ వీరన్న, క్రీడా కార్యదర్శి: పెనుక ప్రభాకర్, ప్రచార కార్యదర్శి: వాంకుడోత్ గోపీనాథ్, గౌరవ అధ్యక్షులు:1. ఎండి.





కాసీం, 2. వాంకుడోత్ కొమ్మాలు, గౌరవ సలహాదారులు : కన్న వెంకటేశ్వర్లు, సంగెపు స్వామి, బీరం వెంకట్ రెడ్డి, అయిలబోయిన వీరయ్య, బుర్రి కొమురయ్య, బట్టు సారయ్య, ముంజాల పూర్ణచందర్, పేరాల రాము. కార్యవర్గ సభ్యులు: గజ్జి మల్లయ్య, వద్దూరి రాజలింగాచారి, సయ్యద్ కరీం, సిహెచ్. దేవేందర్ రావు, బెజ్జం రమేష్, మడిపెద్ది భాస్కర్. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో అసోసియేషన్ ద్వారా సామాజిక కార్యక్రమాలు చేపట్టడం కొరకు కూడా తీర్మానించనైనది.



## డిసిసి అధ్యక్ష పదవి కోసం పోటాపోటీ

కామారెడ్డి ,అక్టోబర్ 12, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పదవికి జిల్లాలోని సీనియర్ కాంగ్రెస్ నాయకులు నలుగురుపోటీ పడుతున్నట్లు విశ్వాసనీయ వర్గాల ద్వారా తెలిసింది ప్రస్తుత డిసిసి అధ్యక్షులు కైలాస శ్రీనివాస్ రావు నేపథ్యంలో డిసిసి పదవికి కొత్తవారిని నియమించాలని ఏ ఐ సి సి భావిస్తోంది నిజాంసాగర్ కు చెందిన మల్లికార్జున్ రామేశ్వర్ పల్లి కి చెందిన బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, గిరెడ్డి మహేందర్ రెడ్డి, పండ్ల రాజు లు పోటీపడుతున్నట్లు పార్టీ విశ్వాసం అయ్యే వర్గాల ద్వారా తెలిసింది ఈ నలుగురు నాయకులు పార్టీ కోసం వారు చేసిన సేవలను పార్టీ అధిష్టానం వివరించినట్లు తెలిసింది కాగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవి ఇవ్వని వారిస్తుందని జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు

# పాల్వంచ సొసైటీ కార్యాలయం కాంప్లెక్స్ లో పూజా సామాగ్రి దుకాణం ప్రారంభం

-పాల్గొన్న రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల

కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 12 (తెలంగాణ పత్రిక )



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ పట్టణంలోని,కోఆపరేటివ్ సొసైటీ కార్యాలయం కాంప్లెక్స్, లో నూతనంగా ఏర్పాటు చేసిన,ఓం శ్రీ పూజా సామాగ్రి జనరల్ స్టోర్స్, పూజా దుకాణాన్ని ప్రారంభించారు. రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్,మాజీ చైర్మన్, సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు, పాల్గొని, పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో,సొసైటీ వైస్ ప్రెసిడెంట్ కాంపెల్లి కనకేష్, డైరెక్టర్లు బుడగం రామమోహనరావు, కనగాల నారాయణరావు, సీఈఓ,లక్ష్మీనారాయణ, నాయకులు కొండం వెంకన్న, ఎస్ వి ఆర్ కె, ఆచార్యులు, జమ్ముల సీతారాంరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# పెబ్బేరు మున్సిపల్ పరిధిలోని 11వ వార్డ్'లో బాకీ కార్డులను పంపిణీ

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా అక్టోబర్ 12:

బిఆర్ఎస్ పెబ్బేరు పట్టణ అధ్యక్షులు వి దిలీప్ కుమార్ రెడ్డి పెబ్బేర్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మేకల కర్రె స్వామి మాట్లాడుతూ మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా 5500, వృద్ధులకు వికలాంగులకు ఫించన్ల ద్వారా 44000, రైతులకు రైతు భరోసా ద్వారా 76000, నిరుద్యోగులకు 2లక్షల ఉద్యోగాలు, విద్యార్థులకు విద్యా భరోసా, విద్యార్థినులకు స్కూటీలు,కళ్యాణ లక్ష్మీ ద్వారా తులం బంగారం, రైతు కూలీలకు, ఉపాధి కూలీలకు రైతు భరోసా వంటివి బకాయి పడ్డారని ప్రజలు ఈ బాకీ కార్డు చూయించి కాంగ్రెస్ పార్టీ నాయకులను నిలదీయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మేకల కర్రే స్వామి మాజీ కౌన్సిలర్ చిన్న ఎల్లారెడ్డి,



గోపి, బాబు, రామకృష్ణ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వరూపం హరిశంకర్ నాయుడు, మజీద్ శేఖర్ గౌడు, సొప్పరి బీచ్పల్లి మేకల ఎల్లయ్య, వేణు, సహదేవుడు, ఎద్దుల సాయినాథ్, శాంతన్న, మన్నెం, వేణు, సంబురాము, గోవర్ధన్ రెడ్డి, నాగిరెడ్డి, నరేష్, శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, వీరస్వామి నాయుడు, రఘు, బసవరాజు గౌడ్, శేఖర్ ఆచారి, కె.బాలస్వామి, కథలు గణేష్, వేణు, రాజు, బాలరాజు, భారతి, భగవంతు, సాయన్న, తదితరులు పాల్గొనడం జరిగింది.

# నేత్రదానంతో ఈరవేణి రాజయ్య కళ్ళు సజీవం.. మరో ఇద్దరికి కంటి చూపు

-అభినందించిన సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు...

-నేత్రాలను సేకరించిన ఎల్ వి పి వరంగల్ టెక్నీషియన్ రాజేంద్రప్రసాద్.

వీణవంక ప్రతినిధి, అక్టోబర్ 12 ( తెలంగాణ పత్రిక).



వీణవంక మండలం కోర్కల్ గ్రామ నివాసి అయిన ఈరవేణి రాజయ్య (70) శనివారం మధ్యాహ్నం 12 గంటలకు గుండెపోటుతో మృతిచెందడం జరిగింది.సదాశయ ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రావణ్ కుమార్ సమాచారము మేరకు సదాశివ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షుడు మచ్చగిరి నరహరి, రేషన్ షాపు డీలర్లు గర్రెపల్లి వెంకటేశ్వర్లు , రామిడి శ్రీధర్ నేత్రదానంపై అవగాహన కల్పించగా , కుటుంబ సభ్యులు ఒప్పుకోవడంతో సదాశయ ఫౌండేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు నరహరి ఆధ్వర్యంలో, వరంగల్ ఎల్ వి పి టెక్నీషియన్ రాజేంద్రప్రసాద్ సహకారంతో నేత్ర సేకరణ చేసి హైదరాబాద్ ఎల్విపి ఐ బ్యాంక్ పంపడం జరిగింది.ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన , భార్య లక్ష్మి,కుమారులు కోడళ్ళు, వీర వేణి రాజ్ కుమార్ రజిత, శ్రీధర్ మౌనిక, కూతురు జీడి కవిత భర్త సాయి లకు, సహకరించిన డీలర్ గర్రెపల్లి వెంకటేశ్వర్లు, వంగల రమేష్ , చిదురాల శ్రీనివాస్ కు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు మచ్చగిరి నరహరి,ముఖ్య సలహాదారులు నూక రమేష్, గౌరవ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి,ప్రచార కార్యదర్శి వాసు ,లగిశెట్టి చంద్రమౌళి, బంధు మిత్రులు అభినందనలు ధన్యవాదాలు తెలిపారు.



# ఏఐసీసీ అబ్జర్వర్లకు స్వాగతం పలికిన డీసీసీ ఎమ్మెల్యేలు,పీసీసీ నేతలు



తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 12

హనుమకొండ హరిత కాకతీయ లో కార్యకర్తలకు, నాయకులకు అందుబాటులో ఏఐసీసీ అబ్జర్వర్ కాంగ్రెస్ పార్టీ శ్రీజన్ అభియాన్ హనుమకొండ జిల్లాకి విచ్చేసిన ఏఐసీసీ అబ్జర్వర్ నవజ్యోతి పట్నాయక్ స్వాగతం తెలిపిన డీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి డీసీసీ ఎర్రబెల్లి స్వర్ణ ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి EV శ్రీనివాస్ రావు పీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు నూతన డీసీసీ నియామకం కోసం కాంగ్రెస్ పార్టీ నియమించిన అబ్జర్వర్ రెండు రోజుల పర్యటన మరియు నేరుగా నాయకులతో సమావేశం, మీడియా సమావేశం తదితర అంశాలపై చర్చించారు నూతన ఎంపిక ప్రక్రియలో దరఖాస్తులను స్వీకరించి,క్షేత్ర స్థాయిలో అభిప్రాయ సేకరణ ఉంటుందని వెల్లడించారు. బ్లాక్ కాంగ్రెస్ పరిధిలో మరియు జిల్లాల్లో పర్యటన ఉదయం 11 గంటల నుండి కార్యాలయంలో ఏఐసీసీ అబ్జర్వర్ శ్రీ నవజ్యోతి పట్నాయక్ కార్యకర్తలకు అందుబాటులో ఉన్నాడు.




# విద్య వైద్యం రెండూ ప్రభుత్వ బాధ్యత

-ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్న మాజీ మంత్రి జీవన్ రెడ్డి.

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 12

మిలాత్ ఇస్లామీయ కమిటీ సభ్యులు నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్నారు మాజీ మంత్రి జీవన్ రెడ్డి. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ లో వైద్య సేవలు వినియోగించుకోవడం మీ హక్కుగా భావించాలి.విద్య వైద్యం రెండు కూడా ప్రభుత్వ బాధ్యత. ప్రభుత్వం ఎంత చేసిన పూర్తి స్థాయిలో చేయడం కొంత కష్టం కానీ మీలాంటి సోషల్ సర్వీస్ సేవలు కూడా అవసరం.మిలాత్ ఇస్లామీయ కమిటీ సభ్యులను నేను అభినందిస్తున్నాను.ప్రభుత్వ సేవలు గతానికి ఇప్పటికి చాలా విస్తరింప పడ్డాయి.ప్రభుత్వ సేవలు వినియోగించుకోవడం మన హక్కుగా భావిస్తాం.ప్రభుత్వ పరంగా పొందలేని సేవలు ఆరోగ్యశ్రీ లో ఉచితంగా పొందాలి. దేశంలో ఎక్కడా లేని విదంగా కేవలం తెలుగు రాష్ట్రాలలో ఆనాటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ప్రారంభించపడ్డాయి.కార్పొరేట్ హాస్పిటల్ లో కూడా ఏలాంటి ఆర్థిక భారం లేకుండా ఆరోగ్యశ్రీ వైద్య సేవలు పొందగలిగే విదంగా ఆనాడు ముఖ్యమంత్రిగా ఉన్న వైఎస్ రాజశేఖర్ రెడ్డి పథకాన్ని ప్రారంభించారు.ప్రస్తుతం క్యాన్సర్ గుండె జబ్బులు పెరిగిపోయాయి ప్రధానంగా క్యాన్సర్ వ్యాధి చాలా ఉంది. ప్లాస్టిక్ వాడకం చాలా పెరిగింది ప్లాస్టిక్ నిషేధం ప్రజలపై ఎంత బాధ్యత ఉందో ప్రభుత్వం పైన కూడా అంతే ఉంది.ఆహారపు పద్ధతులు కూడా మనం మార్చుకోవాలి బయటి ఫుడ్ కి దూరంగా ఉండాలి.పంటలలో వాడే రసాయనిక మందుల ప్రభావం కూడా ఆరోగ్య సమస్యల పైన ప్రభావం చూపుతున్నాయి. ప్రభుత్వం సేంద్రియ ఎరువుల పైన అవగహన కల్పించడంతో పాటు రైతులకు ప్రోత్సహం కల్పించవల్సిన అవసరం ఉంది.ఇలాంటి సోషల్ సర్వీసులు ప్రజలు వినియోగించుకోవాలి. ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేసిన బారి,మిలాత్ ఇస్లామీయ కమిటి సభ్యులను అభినందించారు.




# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి

సంగారెడ్డి అక్టోబర్ 12 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి......

హత్నూర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారి డాక్టర్ నాగ నిర్మల ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రోగులకు అందుబాటులో ఉంటున్నారా అనే విధంగా వైద్యం సేవలు ఎలా ఉన్నాయి మండలంలో జరుగుతున్న పల్స్ పోలియో కార్యక్రమం వివరాలను ఆమె అడిగి తెలుసుకున్నారు. ఇంటింటికి వెళ్లి చుక్కల మందు పోలియో చుక్కలు వేయించాలని ఆదేశించారు. ఆసుపత్రికి అందరు సకాలంలో వచ్చి పరిచయాలని లేదంటే గడించర్లు తీసుకుబడతాయని తెలిపారు.



# మహిళ అదృశ్యం ..

(తెలంగాణ పత్రిక అక్టోబర్ 12 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



ఈ ఫోటోలో కనిపిస్తున్న మహిళ ఈనెల 6వ తేదీన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం బస్టాండ్ లో 9 గంటల సమయంలో కనిపించకుండా పోయింది పేరు గోవిందు కుమారి 50 సంవత్సరాలు నరసరావుపేట గ్రామం తల్లాడ మండలం ఖమ్మం జిల్లా ఆచూకీ తెలిసినవారు. ఈ క్రింది నెంబర్లకు: 9000443212 9963651897 సమాచారం ఇవ్వగలరు.

# న్యూ భారత్ నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు గా జాజుల నాగేశ్వర్ గౌడ్ గెలుపు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 12( తెలంగాణ పత్రిక )



న్యూ భారత్ నగర్ కాలనీ లో ఆదివారం ఉదయం తొమ్మిది గంటల నుండి రెండు గంటల వరకు సంక్షేమ సంఘం ఎన్నికలు పోటాపోటీగా జరిగాయి జాజుల నాగేశ్వరరావు గౌడ్ అధ్యక్షుడిగా గెలిచారు ప్రత్యర్థి కడిగి శేఖర్ కు 153 ఓట్లు రాగా జాజుల నాగేశ్వర్ గౌడ్ కు 158 ఓట్లు వచ్చాయి ఎన్నికల సంఘం జాజుల నాగేశ్వర్ గౌడ్ గెలిచినట్టుగా ప్రకటించింది.

# బాలు భద్ర రావు మొదటి వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని, నివాళులర్పించిన

-బి ఆర్ ఎస్ పార్టీ, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్,బత్తుల వీరయ్య



కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 12 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సుజాతనగర్ మండలం నాయకులు గూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మంచిమనిషి అందరివాడు బాలు భద్ర రావు, మొదటి వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన సంతాప సభలో పాల్గొని నివాళులర్పించడం జరిగినది కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు కొత్తగూడెం డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, బాలు నాగేశ్వరరావు మైనేని వెంకటేశ్వరావు దండు సురేష్ గూని శ్రీను ఓడుగు వెంకటేశ్వర్లు దండు వీరభద్రరావు మండే కొండయ్య కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

# సుమన్ చోట కన్ కరాటే అకాడమీలో బెల్టు టెస్టులు

-ముఖ్య అతిథిగా పెబ్బేరు పట్టణ పరశిక్షణ ఎస్సై దివ్య



తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా అక్టోబర్ 12:

సుమన్ చోట కన్ కరాటే అకాడమీలో కరాటే బెల్టు టెస్టులు నిర్వహించారు. వీరిలో బేసిక్ విభాగంలో కథస్ విభాగంలో వెపన్ విభాగంలోను బాలికలు ప్రాముఖ్యత సాధించారు. అందాజ ఈ టెస్టులో 40 మంది విద్యార్థులు పాల్గొన్నారు. బ్లాక్ బెల్ట్ విభాగంలో చందన రెడ్డి, బ్లాక్ బెల్ట్ ఫస్ట్ డాన్ తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెబ్బేర్ పట్టణ పరశిక్షణ ఎస్సై దివ్య హాజరయ్యారు, వారి చేతులు మీదుగా బెల్టుల ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇన్స్ట్రక్టర్స్ భీష్మ నాథ్, ఎల్లస్వామి, టింకిల్ రెడ్డి, జోషిక, పవన్ కుమార్, వేదవతి, కరాటే మాస్టర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ గురై బావిలో పడి రైతు మృతి

(తెలంగాణ పత్రిక అక్టోబర్ 12 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



విద్యుత్ షాక్ గురై బావిలో పడి రైతు మృతి చెందిన సంఘటన శనివారం జరిగింది పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి మండల పరిధిలోని పడమటి తండకు చెందిన భూక్యచంద్రు 54 సంవత్సరాలు ఆకేరు ప్రక్కన తన వ్యవసాయ క్షేత్రంలో మిర్చి తోటకు నీళ్లు కట్టడానికి వెళ్లగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ గురై బావిలో పడి మృతి చెందాడు మృతునికి భార్య ఇద్దరు కుమార్తెలు కుమారుడు కలరు ఘటన స్థలాన్ని పోలీసు వారు పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు మృతుని కుమారుడు నరేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు తిరుమలాయపాలెం ఎస్సై కూచిపూడి జగదీష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మట్టా దయానంద్



సత్తుపల్లి, అక్టోబర్ 12 (తెలంగాణ పత్రిక)

సత్తుపల్లి పట్టణంలో గల శ్రీ సాయి బాలాజీ ఫంక్షన్ హాల్ నందు ఆదివారం జరిగిన యత్తపు వెంకటేశ్వరరావు, లక్ష్మీ సునీత దంపతుల కుమార్తె వివాహ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు అభివృద్ధి ప్రదాత, టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ కుమార్ పాల్గొని ఆశీర్వదించారు. అలాగే సత్తుపల్లి పట్టణం ఎమ్మార్ గార్డెన్స్ నందు జరిగిన చల్లగుండ్ల సత్యనారాయణ, సుశీల మనుమరాలి వివాహ కార్యక్రమంలో డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పాల్గొని నూతన వధూవరులు నవ్య, నితీష్ రెడ్డి దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెన్నకేశవరావు, పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వీణవంక జిపి ఎలక్ట్రిషన్ కు ఆర్థిక సాయం అందజేసిన టెన్త్ క్లాస్మేట్స్...



వీణవంక ప్రతినిధి, అక్టోబర్ 12 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండల కేంద్రానికి చెందిన జిపి ఎలక్ట్రిషన్ దాసరపు అంకుస్ తండ్రి పోచయ్య ఇటీవలే మరణించగా, జడ్.పి.హెచ్.ఎస్ వీణవంక 2001 సంవత్సరం ఎస్ఎస్సి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం స్నేహితుడిని పరామర్శించి, పోచయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి, ఆర్థిక సహాయంగా 9 మంది మిత్రులు కలిసి 6,600 రూపాయలను మిత్రునికి అందజేశారు. ఈ కార్యక్రమంలో పదవ తరగతి మిత్రబృందం వనజ, అమృత ప్రభాకర్, అయిత రాజేష్,ముద్దెర శ్రీనివాస్, సుంకరి శ్రీనివాస్,కోరే అశోక్, మేరుగు దామోదర్,అమ్మ రవీందర్, దాసారపు చంద్రమోహన్ లు కలిసి ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

## ద్విచక్ర వాహనం అదుపుతప్పి ఒకరికి తీవ్ర గాయాలు

ముధోల్:12అక్టోబర్(తెలంగాణ పత్రిక)



ద్విచక్ర వాహనం అదుపుతప్పి మండలంలోని ఎడ్ బిడ్ గ్రామానికి చెందిన నర్సయ్య అనే వ్యక్తికి ఆదివారం తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం బైంసా పట్టణం నుండి ఎడ్ బిడ్ గ్రామానికి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా మండలంలోని విట్టోలి గోదాం వద్ద మరో వాహనాన్ని తప్పిస్తుండగా.. ఒకేసారి ద్విచక్ర వాహనం అదుపుతప్పి పంట పొలంలోకి దూసుకెళ్లింది.దీంతో నర్సయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు 108 అంబులెన్స్ కి సమాచారం అందజేసి బైంసా ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## పోలియో లేని సమాజాన్ని నిర్మిద్దాం



తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 12

పోలియో లేని సమాజాన్ని నిర్మిద్దామని పలు డివిజన్లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ ఆఫ్సర్ పాషా అన్నారు ఆదివారం గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ పరిధిలోని జులైవాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సయ్యద్ అప్సర్ పాషా విచ్చేసి పిల్లలకు పోలియో చుక్కలు వేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు సంవత్సరాల లోపు ఉన్న పిల్లలందరికీ పల్స్ పోలియో చుక్కలను బాధ్యతగా వేయించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో 50 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మజీద్ మీర్జా, బొట్ల నితిన్ కుమార్, మరియు తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ ఆరోగ్యశ్రీ డేటా ఎంట్రీ ఆపరేటర్లనుతమ ఉద్యోగాలలో యదావిధిగా కొనసాగించాలి

-సిఐటియు జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్

కామారెడ్డి ,అక్టోబర్ 12, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని జనరల్ ఆస్పత్రిలో పనిచేస్తున్న ఆరోగ్యశ్రీ డేటా ఎంట్రీ ఆపరేటర్ల వెంటనే విధుల్లోకి తీసుకోవాలని బకాయి ఉన్న విత్తనాలు వెంటనే వారికి చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా సిఐటియు నాయకులు చంద్రశేఖర్ డిమాండ్ చేశారు ఈ మేరకుచంద్రశేఖర్ మాట్లాడుతూ డాటా ఎంట్రీ ఆపరేటర్లు గత కొన్ని సంవత్సరాలుగా నిబద్ధతతో ఆసుపత్రి కి సేవలు అందిస్తున్నారని ఇప్పుడు ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా వారిని ఉద్యోగాల నుండి తొలగించడం అన్యాయమని అన్నారు ఆరోగ్యశ్రీ సేవల్లో వారి పాత్ర కీలకమైనదనీ వారిని తొలగించడం వల్ల దూర ప్రాంతాల నుండి కామారెడ్డి జిల్లా జనరల్ ఆసుపత్రికి వచ్చే రోగుల సేవలకు అంతరాయం కలుగుతుందనీ ప్రస్తుతం ప్రభుత్వం ఎంతో



ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఆరోగ్యశ్రీ సేవలు పూర్తిగా నిలిచిపోయాయని తెలిపారు.ఇట్టి విషయాన్ని పట్టించుకునే అధికారులు కానీ ప్రజా ప్రతినిధులు గాని ఎవరూ లేకపోవడం శోషనీయమని అన్నారు ఇప్పటి వరకు సేవలందించిన డేటా ఎంట్రీ ఆపరేటర్లను తక్షణం తిరిగి విధుల్లో కొనసాగించాలనీ,వేతనాలు మరియు పెండింగ్ బకాయిలను తక్షణం చెల్లించాలని ఉద్యోగ భద్రత కల్పిస్తూ శాశ్వత నియామకాలు చేయాలనీ, భవిష్యత్తులో ఇలాంటి తొలగింపులు జరగకుండా స్పష్టమైన పాలసీ రూపొందించాలనీ, ఆరోగ్యశ్రీ పథకంలో పనిచేసే కాంట్రాక్ట్ సిబ్బంది అందరికి సమాన హక్కులు ఇవ్వాలనీ డిమాండ్ చేశారు అధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.లేకపోతే నిరసన కార్యక్రమాలు మరింత ఉధృతం చేయవలసి వస్తుందని హెచ్చరించారు.

## మా ఇంట్లో ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మాన్ని తొలగించండి

-పాతర్లపాడు లకావత్ తండలో పొంగులేటికి వినతి పత్రం అందించిన బాధితుడు....

(తెలంగాణ పత్రిక అక్టోబర్ 12 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

తిరుమలాయపాలెం మండల పరిధిలోని చంద్రు తండా గ్రామపంచాయతీ శివారు లకావత్ తండలో తన ఇంటి ఆవరణ లో ఉన్నటువంటి సింగిల్ ఫేస్ ట్రాన్స్ఫార్మర్ తొలగించమని ఎన్నిసార్లు ప్రాధేయపడిన కానీ విద్యుత్ అధికారులు విని పెడచెవిన పెడుతున్నారని బాధితుడు ఆవేదన వ్యక్తం చేస్తూ. తన గృహంలోఉన్నటువంటి సింగిల్ ఫేస్ ట్రాన్స్ఫార్మర్ను తక్షణమే తొలగించాలని పలుమార్లు విద్యుత్ అధికారులకు అర్జీలు పెట్టినా గాని స్వయంగా మంత్రి చేతికి వాళ్ళు పలు దఫాలుగా దరఖాస్తులు ఇవ్వడం జరిగిందని అయినా అధికారులు పట్టించుకోవడంలేదని బాధితుడు



వాపోతున్నాడు తన కుటుంబంలో ప్రమాదకరంగా ఉన్నటువంటి విద్యుత్ సింగిల్ ఫేస్ ట్రాన్స్ఫార్మర్ను తక్షణమే తొలగించాలని కోరుచున్నాడు. గతంలో విద్యుత్ అధికారులకు దరఖాస్తులు కూడా ఇవ్వడం జరిగిందని. ట్రాన్స్ఫార్మర్ మా ఇంట్లో ప్రమాదకరంగా ఉందని చిన్నపిల్లలు ఆడుతున్నారని ఏ క్షణమైన



ప్రమాదం జరిగే పరిస్థితి ఉందని తక్షణమే దాన్ని తొలగించాలని మంత్రిగారి పర్యటనలో స్వయంగా కూడా మా ఇంట్లో ఉన్న ట్రాన్స్ఫార్మర్ను తొలగించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం అందజేశాడు తక్షణమే స్పందించిన మంత్రి తక్షణమే ట్రాన్స్ఫార్మర్ను తొలగించి మరొక దిక్కుకి మార్చవలసిందిగా ఆదేశించినారు ఇకపై కరెంటు విషయంలో నా వద్దకు ఎలాంటి అర్జీలు రాకూడదని విద్యుత్ అధికారులను హెచ్చరించినారు.

## ఘనంగా కొమరం భీమ్ వర్ధంతి వేడుకలు

-ఆదివాసీల పోరాట యోధుడు “కోమరం భీం” కు ఘన నివాళులు అర్పించిన తుడుందెబ్బ

-తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు ఈసం సుధాకర్ ఆధ్వర్యంలో

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- అక్టోబర్ 12.
(తెలంగాణ పత్రిక ప్రతినిధి):-

మహబూబాబాద్ జిల్లా, జల్, జంగిల్, జమిన్ నినాదం తో నైజాం కు వ్యతిరేకంగా ఆదివాసీ హక్కుల కోసం వీరోచితంగా పోరాడి 1940 ఆశ్వయుజ శుద్ధ పౌర్ణమి రోజున అశువులు బాసిన అమరవీరుడు కోమరం భీం 2025 ఆశ్వయుజ శుద్ధ పౌర్ణమి(అక్టోబర్) నాటికి 85 వ వర్ధంతి సందర్భంగా మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రంలో, తుడుందెబ్బ, ఆదివాసీ సంఘాలు, ఉద్యోగ సంఘాలు ఆధ్వర్యంలో కొముదం”భీమ్” 85 వ, వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు సుధాకర్ మాట్లాడుతూ.. కొముదం భీం పోరాట చరిత్రను ప్రతి ఆదివాసీ యువతి, యువకులు అభ్యసించాలి. ఆయన పోరాట స్ఫూర్తితో జల్, జంగిల్, జమిన్ ల కై భారత రాజ్యాంగంలో కల్పించబడ్డ హక్కులను కాపాడాలని కోరారు. (1). ఆదివాసీలు సాగు చేసుకుం టున్నాటువంటి పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి (2). లంబాడీలు ఎస్టీలు



కాదు. ఎస్టీ జాబితా నుండి తొలగించాలి. లంబాడీల మూలన విద్య, ఉద్యోగ, రాజకీయ తదితర ఆదివాసీ రిజర్వేషన్ ల పై దోపిడీ జరుగుతుంది. (3). షెడ్యూల్ ప్రాంతంలో 29 ప్రభుత్వ శాఖలలోని జీవోలను చట్టం చేయాలి. భారత రాజ్యాంగంలోని 9వ, షెడ్యూల్ లో చేర్చాలి. (4). ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రంలో సుమారుగా 800 ఆదివాసీ గ్రామాలు షెడ్యూల్ హోదా లేనందున ఆదివాసీలు ఉద్యోగాలు, విద్య, ఉపాధి, రాజకీయ పదవులు, భూములను కోల్పోతున్నారు. ఆదివాసీలకు అందవలసిన సంక్షేమ పథకాలు అందక అణగారిన జనజీవనం గడుపుతున్నారు. అత్యాచారాలకు గురవుతున్నారు. వెంటనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని సుమారు 800 నాన్ షెడ్యూల్ గ్రామాలను, షెడ్యూల్ గ్రామలుగా గుర్తించాలి. (5). షెడ్యూల్ ప్రాంత భూబదలాయింపు నిషేధ చట్టం 1/59,1/70 లను పకడ్బందీగా అమలు చేయాలి. ఈ యొక్క కార్యక్రమంలో తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి పడిగే నాగేశ్వరరావు దొర, తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షుడు బొల్లి సారయ్య, ఉద్యోగ సంఘం ముయ్యబోయిన వెంకన్న, తుడుదెబ్బ మండల అధ్యక్షుడు లింగాల కిరణ్ కుమార్, సర్పంచ్ ఫోరం జక్క లక్ష్మయ్య, రేగ రమేష్, పిహెచ్డి స్కాలర్ తాటి సునీల్, మల్లేష్, శ్రీను, ప్రవీణ్, చాపల శ్రీను, వాసం కిరణ్, ఈసం పాపారావు, గొప్ప కార్తీక్, వాసం సందీప్, మేకల మధు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన నిందితుడిని వెంటనే అరెస్టు చేయాలి

- బాధితుడు జర్నలిస్టు భూపతి డిమాండ్

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 12 (తెలంగాణ పత్రిక):

తమపై అత్యాయత్నం చేస్తున్నారని ఫిర్యాదు చేసినప్పటికీ ప్రధాన నిందితుడైన మంద పవన్ ను పోలీసులు అరెస్టు చేయకుండా జాప్యం చేస్తున్నారని... వెంటనే అరెస్టు చేయాలని జర్నలిస్టు దేవులపల్లి భూపతి డిమాండ్ చేశారు. తమకు న్యాయం చేయాలని, ముందు పవన్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ హైదరాబాదులోని సిపిఐ రాష్ట్ర కార్యాలయంలో సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, తెలంగాణ సిపిఐ మాజీ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శులు తక్కళ్ళపెల్ల శ్రీనివాస్ రావు, ఇ.టి.నరసింహ్మ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కళవేని శంకర్, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ కు లిఖిత పూర్వకంగా ఆదివారం ఫిర్యాదు చేసినట్లు భూపతి తెలిపారు. ఈ సందర్భంగా జర్నలిస్టు దేవులపల్లి భూపతి మాట్లాడుతూ ఇటీవల తనపై సిపిఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్ గౌడ్ మరియు అతని ముఖ్య అనుచరులు సుమారు 20 మందికి పైగా దాడి చేసి తీవ్రంగా గాయపరిచి హత్యా ప్రయత్నం చేశారని.. ఈ విషయాన్ని కమిషనర్ ఆఫ్ పోలీస్ కు ఫిర్యాదు చేయడానికి ఈనెల 6న ద్విచక్ర వాహనంపై వెళు న్న క్రమంలో ఎల్వి ప్రసాద్ కంటి హాస్పిటల్ ఎదురుగా ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంప్ దగ్గర గల ఓ హోటల్ వద్ద వెంబడించి పట్టుకొని విచక్షణ రహితంగా కొట్టడమే కాకుండా హత్యా ప్రయత్నం చేశారని బాధితుడు భూపతి తెలిపారు. సి సి పుటేజీల ద్వారా లభించిన సాక్షాలతో కొందరిని మాత్రమే పోలీస్ లు అరెస్టు చేయడం జరిగింది కానీ.. ప్రధాన నిందితుడైన మంద పవన్ జర్నలిస్టు భూపతి పై చేసిన హత్యాయత్నం నేరం కింద ఇప్పటి వరకు



ఎలాంటి కేసులు నమోదు చేయకుండా మంద పవన్ అనుచరులను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు పోలీస్ కమిషనర్ ఎస్.యం.విజయ్ కుమార్ తెలిపారని చెప్పారు. ఈ హత్య ప్రయత్నం ఉద్దేశపూర్వకంగా చేయించిన మంద పవన్ పైన చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకోవాలని, క్రిమినల్ కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవడంలో పోలీసులు జాప్యం ఎందుకు చేస్తున్నారని జర్నలిస్టు దేవులపల్లి భూపతి ఆవేదన వ్యక్తం చేశారు.

# బీసీ లకు ద్రోహం చేస్తున్న పాలక పార్టీలను ఓడించాలి

**- మరో మండల్ ఉద్యమానికి శ్రీకారం చుట్టాలి.**
**- బ్లూ ఇండియా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బొంగు ప్రసాద్ గౌడ్.**

దుబ్బాక, అక్టోబర్12(తెలంగాణ పత్రిక):

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని, కుల గణన చేపడతామని ప్రకటించిన కాంగ్రెస్ బీసీల జనాభా తగ్గించి జీవో విడుదల చేసి, అదే జీవో రెడ్డిల ద్వారా హైకోర్టులో కొట్టి వేసే విధంగా కుట్రలు పండిందని బ్లూ ఇండియా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బొంగు ప్రసాద్ గౌడ్ అన్నారు. ఆదివారం దుబ్బాక పట్టణ కేంద్రంలో ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహం ఎదుట బీసీ రిజర్వేషన్లను అమలు చేయాలనే పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బొంగు ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ జీవోను విడుదల చేసి బీసీలకు నయా ద్రోహాన్ని తల పెట్టారన్నారు. జీవో ఇవ్వమన్న బిజెపి, గవర్నర్ వద్ద ఆర్డినేన్స్ ను అట్టిపెట్టించి చూస్తున్నారు. టిఆర్ఎస్ పార్టీ ఇప్పటివరకు బీసీల కోసం ప్రత్యేకమైన ఆందోళన



గాని ఉద్యమం గాని చేపట్టలేదని, వామపక్షాలు, కూడా బలమైన ఉద్యమం చేపట్టలేదని నేటి వరకు బీసీ సమస్యల పైన ఎలాంటి ప్రకటన కార్యక్రమం చేయలేదని అన్నారు. అన్ని పాలకవర్గాల ఎంపీ, ఎమ్మెల్యేలు కలిసి కుట్రపన్ని బీసీలకు ద్రోహం తలపెట్టారన్నారు. బీసీ సమాజానికి ద్రోహం తలపెట్టిన వాళ్లందరినీ ఎండగట్టడానికి బీసీ ప్రజలందరూ సిద్ధం కావాల్సిన అవసరం ఉందని తెలిపారు. మరో మండల్ ఉద్యమానికి శ్రీకారం చుట్టాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. అగ్రకుల పాలకుల మీద ఆధారపడకుండా, దళారీ బీసీ నేతలపట్ల జాగ్రత్త అవసరం అని, గులంగిరిలేని స్వతంత్ర బీసీ ఉద్యమ నిర్మాణం చేయాల్సిన అవసరం ఉన్నదని బీసీలకు, వివిధ ప్రజా సంఘాలను కోరారు. అనంతరం బ్లూ ఇండియా పార్టీ దుబ్బాక నియోజకవర్గం ఇంఛార్జి మధు భూంపల్లి మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచాలని బీసీలతో కలిసి ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, మహిళలు ఈ ఉద్యమంలో పాల్గొనాలన్నారు. నేడు బీసీలు అందరూ కలిసి ఇచ్చిన బంద్ పిలుపును విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కమ్మెట భూపాల్, రాష్ట్ర అధికార ప్రతినిధి రవితేజ, సామాజిక ఉద్యమ నాయకులు పాపని నాగరాజు, బిఎస్పి విద్యార్థి విభాగం నాయకులు శివకుమార్, జర్నలిస్ట్ రాకేష్, అఫ్రోజ్, అభిషేక్, బైరి నందు తదితరులు పాల్గొన్నారు.

# తుర్కపల్లి కుమ్మర సంఘం అధ్యక్షునిగా జివిలికపల్లి రాములు ఏకగ్రీవ ఎన్నిక

తుర్కపల్లి అక్టోబర్ 12 (తెలంగాణ పత్రిక)

తుర్కపల్లి మండల కేంద్రంలో కుమ్మర సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు దేవరుప్పల మల్లేశం ఆధ్వర్యంలో ఆలేరు నియోజకవర్గ కన్వీనర్ జివిలికపల్లి ఆంజనేయులు ,మండల ప్రధాన కార్యదర్శి నాగయ పల్లి శివరాములు, కోశాధికారి జాగిలాపురం సత్యనారాయణ, ప్రచార కార్యదర్శి కొలనుపాక కొండల్ ,మీడియా కోఆర్డినేటర్ జివిలికపల్లి మహేష్,యూత్ అధ్యక్షుడు తిగుళ్ళ బాల కృష్ణ,మండల యూత్ ప్రధాన కార్యదర్శి జీవిలికపల్లి రాజు ఆధ్వర్యంలో ఆదివారం రోజున



కుమ్మర సంఘం గ్రామ కమిటీ ఎన్నిక నిర్వహించారు. తుర్కపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడిగా జివిలికపల్లి రాములు, ఉపాధ్యక్షులుగా జివిలికపల్లి బాలరాజు, గంగాదరి నర్సింహులు , ప్రధాన కార్యదర్శిగా జివిలికపల్లి భాస్కర్, సహాయ కార్యదర్శిగా జీవిలికపల్లి గోపాల్, ప్రచార కార్యదర్శిగా జీవిలికపల్లి, రాజు, కోశాధికారిగా జివిలికపల్లి మహేష్, గౌరవ అధ్యక్షులు జివిలికపల్లి శ్రీనివాస్ ,బాల నరసయ్య, గంగాధరి నరసింహులు , గౌరవ సలహాదారులు జివిలికపల్లి సత్తయ్య, జివిలికపల్లి బాల నర్సయ్య ,జివిలికపల్లి రాములు, జివిలికపల్లి నర్సింలు, కార్యవర్గ సభ్యులు జివిలికపల్లి నాగరాజు, శ్రవణ్, వినయ్ ,చంద్రకాంత్, శివ, మణికంఠ, రాము ,తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా పట్టణంలో రూట్ మార్చ్

పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 12 తెలంగాణ పత్రిక

పటాన్‌చెరులో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) శతాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. పటాన్‌చెరు శిశు మందిర్ పాఠశాల ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమానికి మెదక్ విభాగ సంపర్క ప్రముఖ్ గోల్కొండ రాఘవులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.దకార్యక్రమంలో 1000 మంది స్వయంసేవకులు పాల్గొని భగవత్ ధ్వజాన్ని ఎగురవేస్తూ "సదా వత్సలే మాతృభూమే" గీతాన్ని ఆలపించారు. అనంతరం స్వయంసేవకులు క్రమశిక్షణతో పథసంచలన్ (రూట్ మార్చ్) నిర్వహించారు. దేశభక్తి నినాదాలతో గల్లీ గల్లీ



తిరుగుతూ సమాజ సేవ, శాంతి, ఐక్యత వంటి విలువలను ప్రజలకు చాటారు. ముఖ్య వక్త రాఘవులు మాట్లాడుతూ – "స్వయంసేవకులు దేశం కోసం అంకితభావంతో పనిచేస్తూ సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. రాష్ట్రీయ



స్వయం సేవక్ సంఘ్ శతాబ్దం అనేది సేవ, క్రమశిక్షణ, దేశభక్తి యుగం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ, బజరంగ్ దళ్, బీజేపీ విభాగాల నేతలు, హిందూ సనాతన సోదరులు పాల్గొన్నారు.

# ఆర్ కృష్ణయ్య ని విమర్శించే అర్హత సిపిఎం నాయకులకు లేదు : గడ్డం లక్ష్మీనారాయణ యాదవ్

మునగాల – ప్రతినిధి, అక్టోబర్ 12, తెలంగాణ పత్రిక

బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య ని విమర్శించే హక్కు సిపిఎం నాయకులకు లేదని బీసీ యువజన సంఘం కోదాడ నియోజకవర్గ అధ్యక్షులు గడ్డం లక్ష్మీనారాయణ యాదవ్ విమర్శించారు. ఆదివారం మునగాలలో ఆయన మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా పేద వర్గాల కోసం ఆర్ కృష్ణయ్య పోరాడుతున్నారని బడుగు బలహీన వర్గాల విద్యార్థులు అగ్రవర్ణాలలోని పేదలు ఉన్నత చదువులు చదువుకోవాలని ఆమరణ నిరాహార దీక్ష చేస్తే 2004 లో నాటి ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ఫీజు రియంబర్స్మెంట్ ప్రవేశపెడితే ఈనాడు పేద విద్యార్థులు డాక్టర్లు ఇంజనీర్లు అవుతున్నారని గుర్తు చేశారు. పేద విద్యార్థుల కోసం గురుకులాలు బీసీ హాస్టల్స్ కోసం ఎంతో ఉద్యమించారని అలాగే నిరుద్యోగులకు ఉద్యోగాల నోటిఫికేషన్ల కోసం పోరాటాలు చేశారని కృష్ణయ్య పోరాట పట్టిమ చూసి ఆనాటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ ఎమ్మెల్యే టికెట్ ఇచ్చి మంత్రి పదవి ఇస్తామంటే సున్నితంగా తిరస్కరించి బీసీ హక్కుల కోసం



పోరాడరని ఆయన ఏనాడు పదవుల కోసం పాకులాడలేదని పార్టీలే జనంలో ఆయనకున్న బలాన్ని చూసి చంద్రబాబు నాయుడు 2014లో టిడిపి ముఖ్యమంత్రి అభ్యర్థిగా అవకాశం ఇచ్చారని 2018లో మిర్యాలగూడ నుండి కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇచ్చిందని వైయస్ జగన్మోహన్ రెడ్డి రాజ్యసభ సీటు ఇచ్చారని ప్రధానమంత్రి మోడీ ఆయన పోరాట పట్టిన గుర్తించి మరల రాజ్యసభ పదవి ఇచ్చారని అన్నారు ఆర్ కృష్ణయ్య ని విమర్శించేముందు సిపిఎం నాయకులు కొంతమంది పెత్తందారులకు గులాంగిరి చేయడానికి ఇలాంటి విమర్శలు చేస్తున్నారని వారుఆత్మ విమర్శ చేసుకోవాలని అన్నారు. సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుని వ్యతిరేకించిన పార్టీ అని ఇప్పుడు కూడా బీసీలకు మరోసారి అన్యాయం చేయాలని చూస్తున్నారని అన్నారు. 2024లో సిపిఎం పార్టీ తరఫున బలహీనవర్గాల అభ్యర్థి మట్టపల్లి సైదులు నిలబడితే సిపిఎం బలంగా ఉన్న గ్రామాలలోనే ఓట్లు రాలేదని అన్నారు ఒక్కసారి సిపిఎం నాయకులు ఆత్మ విమర్శ చేసుకోవాలని ఎన్నో సంవత్సరాలుగా బీసీల కోసం పోరాటం చేస్తున్న ఆర్ కృష్ణయ్య ని విమర్శించే హక్కు ఒక్కరోజు కూడా బీసీల కోసం పోరాటం చేయని ఆ నాయకులకు లేదని అలాగే కొంతమంది పెత్తందారులకు ఊడిగం చేయడానికి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే బీసీ సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. 2018 స్థానిక సంస్థల ఎన్నికలలో నీ కలకోవ గ్రామంలో 500 ఓట్ల మెజార్టీతో నీకు ఎలా బుద్ధి చెప్పారు మళ్లీ కూడా అదే పట్టం కడతారు కలకోవా ప్రజలని హెచ్చరిస్తున్నాం కమ్యూనిస్టు ముసుగులో బీసీ నాయకులపై విమర్శలు చేస్తే అదే బీసీ ల తోటి కళకోవ గ్రామంలో ఈసారి ఎన్నికల మాదిరిగా తగిన బుద్ధి చెప్తాం అన్నారు.

# విద్యార్థి మృతిపై విచారణ జరుపుతాం

**-బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటాం**

నంగునూరు, అక్టోబర్ 12(తెలంగాణ పత్రిక):

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ జిల్లెల్ల గడ్డ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో నంగునూరుకు చెందిన విద్యార్థి సనాదుల వివేక్ మృతిపై సమగ్ర విచారణ చేపట్టి వివేక్ కుటుంబీకులకు న్యాయం చేస్తామని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య తెలిపారు. గురుకుల పాఠశాలలో వివేక్ అనుమానాస్పదంగా మరణించారని, ఈ ఘటనపై సమగ్ర విచారణ చేపట్టి మృతుడి కుటుంబానికి న్యాయం జరిగే విధంగా చర్యలు



తీసుకోవాలని వివేక్ కుటుంబ సభ్యులు, దళిత సంఘాల నాయకులు తెలంగాణ ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్యను కోరారు. ఈ మేరకు సిద్ధిపేట జిల్లా అక్బరు పేట – భూంపల్లి మండలంలోని భూంపల్లి గ్రామంలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య క్యాంపు కార్యాలయంలో ఆదివారం మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం స్వీకరించిన ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య వివేక్ మృతి పట్ల విచారం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివేక్ మృతిపై విచారణ చేపట్టి న్యాయం జరిగేవిధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. బక్కి వెంకటయ్యను కలిసిన వారిలో మాల మహానాడు జాతీయ బ్యూరో చైర్మన్ ర్యాకం శ్రీరాములు, అల్లిబిల్లి నరసింగరావు, పులి రవి, దాసరి రమేశ్, రాగుల కృష్ణ, కనకయ్య, రాములు, సన్నీ రాకేశ్, కళ్యాణ్, నాని, మాధవ్ తదితరులు ఉన్నారు.

## చిట్కుల్‌లో పల్స్ పోలియో కార్యక్రమం ప్రారంభించిన నీలం మధు ముదిరాజ్



పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 12 తెలంగాణ పత్రిక

మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ ఇస్నాపూర్ మున్సిపాలిటీ చిట్కుల్ ప్రభుత్వ ఆస్పత్రి ప్రాంగణంలో పిల్లలకు పోలియో చుక్కలు వేసి పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు. భారతదేశవ్యాప్తంగా జరుగుతున్న ఈ కార్యక్రమం ద్వారా ప్రతి ఐదు సంవత్సరాల లోపు ఉన్న చిన్నారికి పోలియో చుక్కలు వేయాలని ఆయన ప్రజలను కోరారు. పోలియో లేని దేశంగా భారత్ నిలవడమే కాకుండా పిల్లల జీవితాల్లో వెలుగులు నింపడమే ప్రభుత్వాల లక్ష్యమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# పల్స్ పోలియో విజయవంతం

**– పోలియో రహిత సమాజమే లక్ష్యం**



ఆత్మకూర్ అక్టోబర్ 12, (తెలంగాణ పత్రిక ):

పోలియో రహిత సమాజమే లక్ష్యంగా కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేస్తున్నాయని స్థానిక ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించి అన్నారు. స్టేట్ అబ్జర్వర్ శ్రీనివాస్ పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్థానిక ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ స్పందన నేతృత్వంలో విజయవంతం అయింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో 96% వల్స్ పోలియో చుక్కలు ఉదయం ఏడు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు వేయడం జరిగిందని తెలిపారు. కాగా నేడు, రేపు ఇంటింటికి వెళ్లి పోలియో చుక్కలు వేసుకొని వారికి వేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాలలో మరో క్రిప్టో కేసు నమోదు

**–పోలీస్ స్టేషన్లకు క్యూ కడుతున్న క్రిప్టో బాధితులు.**

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 12

క్రిప్టో వ్యాపారంలో పెట్టుబడి పెడితే మూడింతల ఆదాయం వస్తుందని ఓ ఆన్ లైన్ యాప్ లో పెట్టుబడి పెట్టించిన జగిత్యాల పట్టణానికి చెందిన కస్తూరి రాకేశ్ పై జగిత్యాల టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసినట్లు తెలిసింది. జగిత్యాల పట్టణానికి చెందిన ఫజిల్ అహ్మద్ ను కస్తూరి రాకేష్ నమ్మించి 85 లక్షల రూపాయలు మోసం చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారని,బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెల్పింది.అయితే కొడిమ్యాల పోలీస్ స్టేషన్లో నమోదైన కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న కస్తూరి రాకేశ్ ను శుక్రవారం అరెస్ట్ చేసి రిమాండుకు తరలించారు. తాజాగా జగిత్యాల పట్టణంలో మరో కేసు నమోదుకాగా జిల్లాలో ఇంకా చాలామంది బాధితులు ఒక్కొక్కరు ఫిర్యాదు చేస్తున్నట్లు తెలుస్తుంది.కస్తూరి రాకేష్ సోదరుడిని శనివారం డబ్బుల గురించి నిలదీయడంతో,బిట్ కాయిన్ లో కీలకంగా ఉన్న లోకేష్ తో ఫోన్ లో మాట్లాడగా తాము డబ్బులు ఇవ్వమని చెప్పినట్లు తెలిసింది.ఇప్పటి వరకు చిన్నగా నష్టపోయిన బాధితులు ఫిర్యాదులు చేయగా, పెద్ద మొత్తం లో మోసపోయిన బాధితుని ఫిర్యాదు రావడం ఇది మొదటిది.

## సంగారెడ్డి డిసిసి అధ్యక్ష పదవికి ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చు




సంగారెడ్డి అక్టోబర్ 12 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి......

సంగారెడ్డిలో ఆదివారం జరిగిన సంఘట న్ సీజన్ కార్యక్రమంలో ఎఐసిసి అబ్జర్వర్ జరిత మాట్లాడుతూ, డిసిసి అధ్యక్ష పదవికి కార్యకర్తలు ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. వాటికి కార్యకర్తలై ఉండాలని ఈనెల 20వ తేదీ వరకు అభిప్రాయాలు తీసుకోవాలని ఏఐసికి నివేదిక పంపుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎంపీ సురేష్ శెట్టికర్ ,టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, టీజీ ఐఐసి చైర్పర్సన్ నిర్మలారెడ్డి, జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మి కాంతారావు జిల్లా మంత్రి వైద్య ఆరోగ్యశాఖ మరియు సైన్ సైన్ టెక్నాలజీ దామోద రా రాజనర్సింహ, పాల్గొన్నారు. సంగారెడ్డి జిల్లా కార్యకర్తలు గాని ఎవరైనా అభిప్రాయాల ప్రకారం అప్లై చేసుకోవాలని సూచించారు. అందరికీ తెలిసినటువంటిది కాబట్టి అందరూ డిసిసిబి చైర్మన్ పదవికి తర్వాత గలవారు చేసుకోవాలని ముఖ్య గమనిక. ఎంతోమంది పేర్లు ఇవ్వకుండా కొద్దిమంది పేర్లు ఇస్తే బాగుంటుందని ఆమె సూచించారు.

## ఉబ్బన రామకృష్ణను సన్మానించిన మంత్రి పొంగులేటి



కల్లూరు, అక్టోబర్ 12 (తెలంగాణ పత్రిక)

తెలంగాణ ఆర్టీసీ ఖమ్మం రీజియన్ స్టాండింగ్ కౌన్సిల్ గా బాధ్యతలు స్వీకరించిన ప్రముఖ సీనియర్ న్యాయవాది కల్లూరు వాసి ఉబ్బన రామకృష్ణ ను ఆదివారం తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తన క్యాంపు కార్యాలయంలో సన్మానించి అభినందనలు తెలిపారు. ఖమ్మం జిల్లా వాసులకు అన్నివేళల మీ సేవలు సహకారాలు అందించాలని కొనియాడారు.. ఈకార్యక్రమంలో క్యాంపు కార్యాలయ ఇన్చార్జి తుంబూరి దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఉబ్బన శ్రీనివాసరావు, ఉబ్బన రఘు బాబు, ప్రముఖ సీనియర్ జర్నలిస్టు చెవుల నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## డిల్లీలో వేదాంత హాఫ్ మారథాన్ లో పాల్గొన్న సిద్దిపేట రన్నర్స్

నంగునూరు, అక్టోబర్ 12(తెలంగాణ పత్రిక):




సిద్ధిపేట రన్నర్స్ అసోసియేషన్ సభ్యుల బృందం ఢిల్లీలో విజయవంతంగా హాఫ్ మారథాన్‌ను పూర్తి చేసింది. ఆదివారం ఉదయం దేశ రాజధాని దిల్లీలో వేదాంత హాఫ్ మారథాన్ నిర్వహించారు. ఈ మారథాన్ లో సిద్ధిపేట రన్నర్స్ అసోసియేషన్ బృందం సభ్యులు ఎన్.రాజు, హరి, గోపాల్, రమేశ్, శ్రీనివాస్, డాక్టర్ వీరన్న, లింగారెడ్డి, శ్రవణ్ రెడ్డి, జీవన్ రెడ్డి పాల్గొని హాఫ్ మారథాన్ పూర్తి చేశారు. ఈ సందర్భంగా సిద్ధిపేట రన్నర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు కత్తుల బాపు రెడ్డి, ఎస్.నారాయణరెడ్డి, అధ్యక్షుడు ఎన్.రాజు మాట్లాడుతూ సిద్ధిపేట రన్నర్స్ జట్టు జాతీయ స్థాయిలో తమ ప్రతిభను నిరూపించడం గర్వకారణం అన్నారు. ఈ విజయంతో సిద్ధిపేట రన్నర్స్ స్ఫూర్తి మరింత పెరిగిందని తెలిపారు. వేదాంత హాఫ్ మారథాన్ లో పాల్గొన్న సిద్ధిపేట రన్నర్స్ ను అభినందించారు. పరుగును ఆరోగ్యకర జీవన శైలిగా స్వీకరించి సమాజంలో ఆరోగ్య స్ఫూర్తిని పెంచడమే సిద్ధిపేట రన్నర్స్ అసోసియేషన్ లక్ష్యమన్నారు.

## ప్రత్యేక పూజలు నిర్వహించిన కత్తి కార్తీక గౌడ్



దుబ్బాక, అక్టోబర్12(తెలంగాణ పత్రిక):

దుబ్బాక మండలం పెద్ద గుండవెల్లి గ్రామంలో రేణుక మాత ఎల్లమ్మ దేవాలయంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కత్తి కార్తిక గౌడ్ ఆదివారం అమ్మవారిని దర్శించుకుని, అమ్మవారికి పూలు, గాజులు, చీర సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కత్తి కార్తిక మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలందరూ సుఖ, సంతోషాలతో వర్ధిల్లాలని, రేణుక మాత సాక్షిగా అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరు పొంది ఉన్నతమైన శిఖరాలలో ఉండాలని కోరారు. అనంతరం రేణుక మాత ఆలయ ఛైర్మెన్ మహేష్, అమ్మవారి చిత్రపటం, లడ్డు ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కొండ యాదగిరి, ఆలయ వైస్ ఛైర్మెన్ మల్లు గారి ప్రేమ్ కుమార్, సత్యనారాయణ, సంజీవరెడ్డి, ప్రవీణ్ కుమార్, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సోమవారం యథావిధిగా ప్రజావాణి కార్యక్రమం కలెక్టర్ ఎం.హరిత

రాజన్న సిరిసిల్ల అక్టోబర్ 12 (తెలంగాణ పత్రిక)



రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రజల సమస్యలను సత్వరంగా పరిష్కరించే లక్ష్యంతో ప్రతి వారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంను ఈ వారం కూడా సోమవారం యథావిధిగా కొనసాగించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.హరిత తెలిపారు.జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఉదయం 10 గంటల నుండి కార్యక్రమం ప్రారంభమవుతుందని ఆమె ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ప్రజలు తమ సమస్యలు,ఫిర్యాదులు, వినతిపత్రాలను సంబంధిత అధికారులకు సమర్పించి పరిష్కారం పొందవచ్చని కలెక్టర్ హరిత సూచించారు.ప్రజావాణి ద్వారా వచ్చిన ఫిర్యాదులపై అధికారులు తక్షణ చర్యలు తీసుకుని ప్రజలకు సమాధానాలు అందించాలని కూడా కలెక్టర్ ఆదేశించారు.

# బానిసత్వం వదిలేద్దాం రాజకీయ అధికారం చేపడదాం

-బహుజనులే తెలంగాణ పాలకులని నినదించిన నాయకులు
-జనరల్ సీట్లన్నిటిలో బి.సి లు పోటీ చేయాలి
-బహుజనుల ఓట్లు బహుజనులకే వేసుకుందాం
-ఐక్య ఉద్యమాలతోనే రిజర్వేషన్లు సాధ్యం
-రౌండ్ టేబుల్ సమావేశంలో బహుజన నాయకులు





ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ తెలంగాణ పత్రిక

ఆధిపత్య కులాల రాజకీయ పార్టీలు బి.సి లకు ఇచ్చే రిజర్వేషన్లు అవసరం లేదని బహుజనుల ఓట్లు బహుజనులకు వేసుకుంటే జనరల్ సీట్లన్నిటిలో బి.సి లు పోటీ చేసి గెలువచ్చని బి.సి నాయకులు ఉద్ఘాటించారు. స్థానిక సంస్థల్లో బి.సి లకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లుపై ఇటీవల తెలంగాణ హై కోర్టు స్టే ఇచ్చిన నేపథ్యంలో బి.సి చైతన్య వేదిక, ఆల్ ఇండియా ఒబిసి జాక్ ఆధ్వర్యంలో బి.సి రిజర్వేషన్లు – ఉద్యమ కార్యాచరణ అనే అంశంపై హనుమకొండ జిల్లా కేంద్రం ప్రెస్ క్లబ్ లో శనివారం నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో వివిధ సంఘాల నాయకులు, విద్యార్థులు, న్యాయవాదులు మాట్లాడారు. బి.సి చైతన్య వేదిక ఛైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ, ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్, వి.సి.కె పార్టీ డాక్టర్ జిలకర శ్రీనివాస్, వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వలస సుధీర్, బి.సి ఇంటలెక్టువల్ ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కూరపాటి వెంకటనారాయణ, తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర కన్వీనర్ సోమ రామమూర్తి తదితరులు మాట్లాడారు. బి.సి రిజర్వేషన్ల సాధనకు తెలంగాణ ఉద్యమం లాగా విద్యార్థులు, ఉద్యోగస్తులు, న్యాయవాదులు, సబ్బండ వర్గాలవారు ఐక్యంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఓట్లు వేసి అధికారం ఆధిపత్య కులాల వారికి ఇవ్వడమేంటి, హక్కులు, అధికారం కోసం వారిని అడుక్కోవడమేంటని, బహుజనుల ఓట్లు బహుజనులు వేసుకుంటే జనరల్ సీట్లలో సైతం బి.సి లే గెలవవచ్చని ఆ దిశగా బి.సి ఉద్యమ నాయకత్వం సిద్ధం కావాలని అన్నారు. బి.సి రిజర్వేషన్లకు ఎస్సీ, ఎస్టీ ల మద్దతు ఉంటుందని, రిజర్వేషన్లు సాధించే వరకు వారు వెన్నంటి ఉంటామని హామీ ఇచ్చారు. బి.సి కుల జనగణన జరిపి బి.సి లకు విద్య, ఉద్యోగాలు, రాజకీయాల్లో రిజర్వేషన్ల కల్పన విషయంలో అన్ని పార్టీలు బి.సి లను మోసం చేస్తున్నారని, రాజకీయ పార్టీల మోసాలను గ్రామ గ్రామాన తిరిగి ప్రజలను చైతన్యం చేయాలని, రిజర్వేషన్ల సాధన కోసం పార్టీలకు అతీతంగా అన్ని సంఘాలతో కలిపి ఒక ఫ్రంట్ గా ఏర్పడి ఉద్యమాన్ని ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు తాడిశెట్టి క్రాంతికుమార్, చాపర్తి కుమార్ గాడ్గే, గొల్లపల్లి వీరస్వామి, బక్కి యాదగిరి, సోమిడి అంజన్ రావు, వేణుమాధవ్, ధర్మపురి రామారావు, తిరుపతి, నూర సంపత్ పటేల్, జంగిలి శ్రీనివాస్, పెండెల సంపత్ పటేల్, శ్రీధర్ రాజు, నలిగింటి చంద్రమౌళి, సాయిబాబ, కేడల ప్రసాద్, మధుపాక ఎల్లన్న, సూత్రపు అనిల్, రావులకారు వెంకటేష్, ఐతం నగేష్, పెరమాండ్ల వెంకటేశ్వర్లు, న్యాయవాదులు చిల్ల రాజేంద్రప్రసాద్, రాచకొండ ప్రవీణ్ కుమార్, కందగట్ల సుధాకర్, అల్లం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టిఐ కార్యకర్తలకు చట్టపరమైన అవగాహన

-ఆర్టిఏ యాక్టివిస్టు అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మద్దిశెట్టి సామేలు

సత్తుపల్లి, అక్టోబర్ 12 (తెలంగాణ పత్రిక)



ఆర్టిఐ యాక్టివిస్ట్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మద్దిశెట్టి సామేలు ఆర్టిఐ కార్యకర్తలకు చట్టపరమైన అంశాలు ఎదుర్కొనేటప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలని పలు సూచనలు చేశారు, ఎవరైనా ఆర్టిఐ కార్యకర్త ప్రజాసేవ పనిని నిర్వహించకుండా సామాజిక ఒత్తిడి బెదిరింపులు లేదా నిరోధించడానికి ప్రయత్నిస్తే, అది ఇప్పుడు కొత్త చట్టం ఇండియన్ సివిల్ సర్వీసెస్ సెక్యూరిటీ కోడ్ 2023 (బిఎన్ఎస్ఎస్) ప్రకారం స్పష్టంగా శిక్షార్హమైన నేరం అని అన్నారు,ఆర్టిఐ కార్యకర్తలు రక్షణ కోసం వర్తించే సెక్షన్లు, 224 (బిఎంఎస్ఎస్) ఎవరైనా ఆర్టిఐ కార్యకర్తను బెదిరింపు ద్వారా సమాచారం కోరకుండా నిరోధిస్తే, వారు రెండు సంవత్సరాల వరకు జైలు శిక్ష లేదా జరిమానాలను ఎదుర్కోవచ్చు అని తెలిపారు, సెక్షన్ 225 (బిఎన్ఎస్ఎస్) ఎవరైనా ఆర్టిఐ కార్యకర్త పోలీసులకు లేదా కోర్టుకు ఫిర్యాదు చేయకుండా నిరోధిస్తే, వారు ఒక సంవత్సరం వరకు జైలు శిక్ష లేదా జరిమానాన్ని ఎదుర్కోవచ్చు అని చెప్పారు, ఇవన్నీ కూడా కోర్టు నిర్ణయాల ద్వారా ధ్రువీకరించబడింది అని ఒక సందర్భంలో ఆర్టిఐ కార్యకర్త భువన్ చంద్ర బొకారియా పై బెదిరింపులు మరియు గుండా చట్టం విధించడం పై ఉత్తరాఖండ్ హైకోర్టును ఆశ్రయించగా తక్షణం స్పందించిన హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వం నుండి ప్రతిస్పందన కోరింది అని అన్నారు, రాష్ట్ర సమాచార కమిషన్ (ఎస్.ఎస్.పి) ని భద్రత కల్పించాలని దోషులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగిందని, రాజస్థాన్ హైకోర్టు (బిఎన్ఎస్ఎస్) లోని సెక్షన్ 193 పై తీర్పిస్తూ పోలీస్ నివేదిక దాఖలు చేసిన తర్వాత తదుపరి దర్యాప్తునకు కోర్టు అనుమతి అవసరమని పేర్కొందని తెలిపారు. అదే విధంగా దేశవ్యాప్తంగా ఉన్న ఆర్టిఐ కార్యకర్తలకు పలు సూచనలు చేశారు, ఎఫ్ఐఆర్ లో (బిఎన్ఎస్ఎస్) లోని సెక్షన్ 224 మరియు 225 లను పేర్కొనండి, బెదిరింపులకు సంబంధించిన ఆధారాలను భద్రపరచండి, జిల్లా పరిపాలన నుండి రక్షణ కోరండి, ఆర్టిఐ ద్వారా పోలీసు చర్య యొక్క స్థితిని తనిఖీ చేయండి, కోర్టు నిర్ణయాలను ఉదాహరించడం ద్వారా మీ ఫిర్యాదును బలోపితం చేయండి ఈ సందేశాన్ని ప్రజాప్రయోజనం దృశ్య ఆర్టిఐ యాక్టివిస్టు అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మద్దిశెట్టి సామేలు ఒక ప్రకటన విడుదల చేశారు, దేశవ్యాప్తంగా ఉన్న ఆర్టిఏ కార్యకర్తలు తమ హక్కులను తెలుసుకుంటారు, భయపడరు, ధైర్యంగా చట్టపరమైన సహాయం కోరుకుంటారని, సమాచార హక్కు చట్టం కేవలం కాగితం ముక్క కాదు, ఇది ప్రజాస్వామ్యానికి ఆత్మా అని మద్దిశెట్టి సామేలు పేర్కొన్నారు,

# కరీంనగర్ మారథాన్ లో పాల్గొన్న సిద్ధిపేట రన్నర్స్

నంగునూరు, అక్టోబర్ 12(తెలంగాణ పత్రిక):



సిద్ధిపేట రన్నర్స్ అసోసియేషన్‌కి చెందిన 24 మంది రన్నర్స్ కరీంనగర్ మూడవ హాఫ్ మారథాన్‌ను పూర్తి చేశారు. కరీంనగర్ లో ఆదివారం మూడవ హాఫ్ మారథాన్ నిర్వహించారు.ఈ మారథాన్ లో సిద్ధిపేట రన్నర్స్ అసోసియేషన్ సభ్యులు కె.విజయ్ కుమార్, కె.రమేశ్, కె.మురళి, కె.రవి, మెతుకు పరమేశ్వర్ రెడ్డి, పులగూర్ల రాజేశ్వర్ రెడ్డి, కత్తుల రాంరెడ్డి, నాగరాజు, పి.మనోహర్, చంద్రశేఖర యాదవ్, టి.ఎల్లయ్య, స్వామి రెడ్డి, వర్మని సురేశ్ , కె.నర్సింలు, ఎం.కృష్ణారెడ్డి, ఎం.శ్రీనివాస రెడ్డి, లావుడ్యా నరేశ్, బి.రవి, దశరథ్, కె.విఠల్, పి.భాను, జి.నవీన్ కుమార్, శిరీష్ కుమార్, కె.జగదీశ్ లు ఆదివారం కరీంనగర్ హాఫ్ మారథాన్‌లో పాల్గొన్నారు. వీరు 10 కిలోమీటర్ల పరుగు, 21 కిలోమీటర్ల పరుగులో పాల్గొని విజయవంతంగా ముగించారు. సిద్ధిపేట రన్నర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు కత్తుల బాపురెడ్డి, ఎస్.నారాయణ రెడ్డి, అధ్యక్షుడు ఎన్.రాజు మాట్లాడుతూ సిద్ధిపేట రన్నర్స్ అసోసియేషన్ సభ్యుల బృందం ప్రతీసారి మారథాన్ లో పాల్గొంటూ కొత్త స్ఫూర్తిని, ఉత్తేజాన్ని తీసుకు వస్తోందని తెలిపారు. క్రమశిక్షణ, కృషి, ఆరోగ్యంపై ఆసక్తి సిద్ధిపేట రన్నర్స్‌ను ప్రత్యేకంగా నిలబెట్టాయని అన్నారు. కరీంనగర్ హాఫ్ మారథాన్‌లో 24 మంది విజయవంతంగా పూర్తి చేయడం సిద్ధిపేట రన్నర్స్ అసోసియేషన్ కు గర్వకారణమని పేర్కొన్నారు. సమాజంలో ఆరోగ్య అవగాహనను పెంపొందించడం, రన్నింగ్ ద్వారా ఆరోగ్యవంతమైన జీవనశైలిని ప్రోత్సహించడం సిద్ధిపేట రన్నర్స్ అసోసియేషన్ ప్రధాన లక్ష్యమని వివరించారు.

# ప్రభుత్వ పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

సంగారెడ్డి అక్టోబర్ 12 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి......



రంగారెడ్డి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల 1996-97 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమకు చదువులు నేర్పిన గురువులను గుర్తుచేసుకొని వారికి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మృత్యుంజయులు కే రాములు, గుండప్ప, రత్నప్రభ, శ్రీనివాసరావు, నాగార్జున రెడ్డి, స్వర్ణలత, పృథ్వీనా సుల్తానా, బన్సీలాల్ బాబు, మల్లేశం వంటి ఉపాధ్యాయ బృందం పూర్వ విద్యార్థులు సత్కరించారు. పాత జ్ఞాపకాలకు నెమరు వేసుకుంటూ గురువులకు పట్ల కృతజ్ఞత తెలిపారు, జీవితంలో మర్చిపోలేని జ్ఞాపకం అంటే గురువులేని తల్లిదండ్రుల తర్వాత పెద్దగా గురువు పూజించుకునేవి మన ఉపాధ్యాయులందని వారు తెలిపారు. విద్యార్థుల పట్ల శ్రద్ధతో ఉండి మేము చేస్తున్నటువంటి ఉద్యోగాల్లో మాకు చెప్పినటువంటి గురువులు కూడా అందరూ జ్ఞాపకం చేసుకుంటూ నెంబర్ వేసుకుంటూ ఈ యొక్క సమ్మేళనంలో ఉత్సవంలో పాల్గొన్నందుకు మాకు కూడా ఆనందంగా ఉందని ఉపాధ్యాయులు కూడా తెలిపారు. ఇలాంటి సమ్మేళనాలు చేయడం విద్యార్థుల పట్ల చాలా శ్రద్ధ పెరిగి వారి కృషికి ఫలితంగా ఫలించినటువంటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ అందరూ సంతోషంగా ఉండాలని గురువులు కూడా పూజించుకున్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

## ఆదివాసీల అస్తిత్వ పోరాట వీరుడు కుమ్రం భీమ్ దాదా 85వ వర్ధంతిని విజయవంతం చేసిన తుడుందెబ్బ

గోవిందరావుపేట (తెలంగాణ పత్రిక)అక్టోబర్ 12 జిల్లా బ్యూరో,





ములుగు జిల్లా మండలం తుడుందెబ్బ గోవిందరావు పేట మండల అధ్యక్షులు గోంది కిరణ్ ఆదివాసి అధ్యక్షతలో కార్యక్రమం జరిగింది. కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా ఆదివాసి ప్రజా సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర వర్కింగ్ కమిటీ స్టేట్ చైర్మన్, తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు వట్టం. ఉపేందర్ ఆదివాసి హాజరై. మాట్లాడుతూ .భారత రాజ్యాంగ నవనిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఈనాడు రాజ్యాంగం లో ఏ ఐదవ షెడ్యూల్ ఆరవ షెడ్యూల్ ను పొందు పరిచి హక్కుల కల్పించినారో అదే షెడ్యూల్డ్ భూ భాగం రావడానికి కావడానికి ఆనాడే ఆదివాసీ సాయుధ యుద్ధ గోండు వీరుడు కుమ్రం భీమ్ దాదా ప్రత్యక్ష సైన్యాన్ని ఏర్పాటు చేసుకొని నిజాం రాజ్యంపై ఉద్యమించాడని ఆనాటి ఉద్యమాలే అదే వాదంతో నేడు మన తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సాధించుకున్న నినాదాలు అయినటువంటి నీళ్లు, నిధులు, నియామ కాలు అనే విషయాన్ని ప్రజలు ప్రజాస్వామిక వాదులు గుర్తుంచుకోవాలని పిలుపునిచ్చారు. అదే క్రమంలో ఈ రాజ్యం పీడిత వర్గాలలో చీలికలు తెచ్చే విధంగా భూస్వామ్య వర్గాలు కుట్రలు చేస్తున్నటువంటి సందర్భం లో ఆదివాసిలు ఆదివాసి తెగలు ఉప తెగలు చైతన్యంతో అప్రమత్తంగా ఉండి మన జాతులకు అన్యాయం జరగకుండా ఉద్యమించాల్సిన అవసరం మన తుడుందెబ్బ పై బాధ్యత ఉందని పేర్కొన్నారు కార్యక్రమంలో తుడుందెబ్బ జాతీయ కన్వీనర్ రమణాల లక్ష్మయ్య ఆదివాసీ నాయక పోడ్ దెబ్బ వ్యవస్థాపక అధ్యక్షుడు ధబ్బా సుధాకర్ నాయక పోడ్, మాదిగ దండోరా జాతీయ నేత దళిత రత్న అవార్డు గ్రహీత నెమలి నర్సయ్యమాదిగ, తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ ములుగు జిల్లా కమిటీ సభ్యులు చింత కృష్ణ, ఆదివాసీ నాయక పోడ్ దెబ్బ పొలిట్ బ్యూరో సభ్యులు బొల్లెం సారయ్య తెలంగాణ ఎరుకల పోరాట సమితి రాష్ట్ర నాయకులు కూరాకుల సమ్మయ్యఎరుకల తుడుం దెబ్బ ములుగు జిల్లా అధ్యక్ష అధికార ప్రతినిదులు దుగ్గారపు వీరభద్రమ్, సువర్ణపాక వెంకటరత్నం, చీమల శివకుమార్, చింత వెంకటేష్, చందా మహేష్, జిల్లా కార్యదర్శులు ఈక జగ్గారావు వట్టం సురేష్ ఎమ్మార్పీఎస్ గోవిందరావు పేట మండల అధ్యక్షుడు ఎనగందుల మొగిలి మాదిగ ఏ ఎస్ యు ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాప అశోక్ ఆదివాసి మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు మైపతి మీనాకు మారక్క, గోవింద రావుపేట గ్రామ అధ్యక్షుడు కేశపాక కార్తీక్ మాదిగ, తదితరులతో వందలాది మంది ఆదివాసీ లతో పాటు ప్రజలు పాల్గొనినారు.

## కొత్త మేడిపల్లి గ్రామంలో దుస్తులు నిత్యవసర సరుకులు అందజేత

ఏన్కూర్ తెలంగాణ పత్రిక అక్టోబర్ 12:





ఏన్కూర్ మండలం కొత్త మేడే పల్లి ఆదివారం నాడు గిరిజన కోయ అడవి బిడ్డలకు 23,000 వేల రూపాయలతో రామావత్ మనిష్ దుస్తులు కంభళ్ళు నిత్యావసర సరుకులు అందించారు. 60 కుటుంబాల ప్రజలకు 60 దుప్పట్లు, 60 దోమ తెరలు, గర్భిణీ బాలింత లకు బెల్లం, పల్లీలు, సున్నుండలు, రొట్టెలు, పల్లీ చెక్కలు, చిన్నారులకు బిస్కెట్స్, చాక్లెట్స్, మిఠాయిలు, నూతన వస్త్రాములు, షర్ట్స్, నిక్కర్లు, జుబ్బలు, అందించి ఔదార్యం చాటుకున్నారు. హైదరాబాద్ నివాసులు రామావత్ దన్ సింగ్, వారి ధర్మ పత్ని ఇందిరా దేవీ గార్ల కుమారుడు అనీష్ కోడలు హారతి మనవడు దర్శిక్ గార్ల చేయుతతో నిరుపేద కుటుంబాలకు, మా రత్నమ్మ స్వచ్ఛంద సేవ సొసైటీ, మరియు సత్యనాగా స్వచ్ఛంద సేవ సొసైటీ,నిర్వాహకులు సహాయ సహకారాలతో ఈ దాన వితరణ పుణ్య కార్యం చేయడం శ్లాఘనీయం అంటున్న విశ్లేషకులు. ఈ కార్యక్రమం అక్షిత మీడియా యాజమాన్యం రంజిత్ కుమార్, డా,కావేటి రాధాకృష్ణ మూర్తి, డా, శ్రీనివాస్, ఇస్నాపల్లి, సైదమ్మా, నాగమల్లేశ్వరి, హార్షిణి, హార్షిత, మల్లా, సుక్కి, ఐతా, సోమా, మనిష్, సుక్కయ్య, ఉంగి, బీమ్లా, దేవా, సమ్మయ్య, భీమే,గర్భిణీ, బాలింత, వృద్ధ దివ్యంగా, ఒంటరి మహిళలు, స్థానిక గ్రామస్తులు లబ్ధిదారులు తదితరులు పాల్గొనీ దాత అనీష్ గారి కుటుంబానికి ధన్యవాదములు తెలిపారు.

## ఇంటి,ఇంటికి వెళ్లి ఓట్ చోరీ ప్రజలకు వివరించి దరఖాస్తులు తీసుకోవాలి

- రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ విజయ్ కుమార్
- ఖమ్మం జిల్లా డీసీసీ అధ్యక్షులు పూవాళ్ళ దుర్గా ప్రసాద్

సత్తుపల్లి, అక్టోబర్ 12 (తెలంగాణ పత్రిక)



సత్తుపల్లి పట్టణ క్యాంప్ కార్యాలయంలో సత్తుపల్లి నియోజకవర్గంలోని 5 మండలాల వారీగా ఓటు చోరీ కార్యక్రమంను ఆదివారం రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు అభివృద్ధి ప్రదాత, పేదోళ్ల ఆపద్బాంధవుడు, టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్, ఖమ్మం జిల్లా డీసీసీ అధ్యక్షులు పూవాళ్ళ దుర్గా ప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సత్తుపల్లి మండలం, పెనుబల్లి మండలం, వేంసూరు మండలం, కల్లూరు మండలం, తల్లాడ మండలాల వారీగా కాంగ్రెస్ నాయకులతో కలిసి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఓటు చోరీ కార్యక్రమంను వివరించి ఎలక్షన్ కమిషన్ కు పిర్యాదు చేస్తూ దరఖాస్తు పై ప్రతి పౌరుడి సంతకం తో ఆవ్యక్తి పూర్తి వివరాలతో దరఖాస్తు పూర్తి చేసి ఆ ఓటు చోరీ పిర్యాదు దరఖాస్తు లను ఖమ్మం జిల్లా డీసీసీ ద్వారా తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి మన సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో ఎలక్షన్ కమిషన్ కు మన సత్తుపల్లి నియోజకవర్గం నుండి ప్రజలు ద్వారా పంపించాలి అని తెలిపారు. కేవలం ఓట్ చోరీ ద్వారా నే బీజేపీ ప్రభుత్వం, మోదీ ప్రధానమంత్రి గా అయ్యారు అని, ఎప్పటికయినా దేశ ప్రజలు ఈ ఓట్ చోరి ఉద్యమం ద్వారా బీజేపీ చేసిన మోసాన్ని ఎండగట్టి, వారు చేసిన తప్పులను దేశ ప్రజల ముందు దోషులుగా నిలబెట్టాలి అని ప్రజలకు పిలుపునిచ్చారు. సత్తుపల్లి నియోజకవర్గం లోని 5 మండలాల వారీగా ప్రతి పట్టణంలో, ప్రతి గ్రామంలో ఇంటి, ఇంటికి వెళ్లి ఓటు చోరీ కార్య క్రమం ప్రజలకు వివరించి దరఖాస్తులు తీసుకోవాలి అని తెలిపారు. ఈనాటి నుండే దేశ ప్రజలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అందరు మన ప్రియతమ నేత రాహుల్ గాంధీ దేశ ప్రధానమంత్రి అవటానికి అందరు కృషి చెయ్యాలి అని కోరారు. ఈ కార్య క్రమంలో సత్తుపల్లి, వేంసూరు, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, 5 మండలాల కాంగ్రెస్ నాయకులు, మహిళా, యూత్, ఎన్ఎస్ యూఐ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## వెస్ట్ బెంగాల్ జేఎంఎస్ నేతలకు తెలంగాణ రాష్ట్ర జేఎంఎస్ అధ్యక్షుడు సురేందర్ సత్కారం

పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 12 తెలంగాణ పత్రిక



హైదరాబాద్ నగరంలో జరిగిన ఓ సమావేశానికి హాజరైన వెస్ట్ బెంగాల్ లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్) లేబర్ సెల్ జనశక్తి మజ్దూర్ సభ చీఫ్ జనరల్ సెక్రటరీ తపన్ ధరం, ప్రధాన కార్యదర్శి శాంతను మండల్‌లను తెలంగాణ రాష్ట్ర జనశక్తి మజ్దూర్ సభ అధ్యక్షుడు సురేందర్ సన్మానించారు. భీహెచ్ఈఎల్‌లో ఉన్న తెలంగాణ రాష్ట్ర జనశక్తి మజ్దూర్ సభ కార్యాలయానికి వచ్చిన సందర్భంగా సురేందర్ వారిని ఆహ్వానించి స్నేహపూర్వకంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఇరువురు నాయకులు తెలంగాణ రాష్ట్రంలో కార్మికులు, కాంట్రాక్ట్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై మరియు జనశక్తి మజ్దూర్ సభ భవిష్యత్ కార్యక్రమాల పై విశ్లేషణాత్మకంగా చర్చించారు. భవిష్యత్‌లో బీహార్ ఎన్నికల అనంతరం జనశక్తి మజ్దూర్ సభ జాతీయ సమావేశాలు నిర్వహించే అవకాశాలు ఉన్నాయని సురేందర్ తెలిపారు. హైదరాబాద్ నగరానికి రావడం ఆనందంగా ఉందని వెస్ట్ బెంగాల్ నాయకులు తపన్ ధరం, శాంతను మండల్‌లు పేర్కొన్నారు.

## మాజీ జెడ్పీటిసి కొడిదల సంజయ్ కుమార్‌కు పితృవియోగం

- జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుడు మాధవ పెద్ది రమేష్ చందర్ రెడ్డి పరామర్శ

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- అక్టోబర్ 12. (తెలంగాణ ప్రత్యేక ప్రతినిధి)



మహబూబాబాద్ జిల్లా, గూడూరు మాజీ జడ్పీటీసీ కొడిదల సంజయ్ కుమార్‌కు పితృవియోగం. వారి తండ్రి కొడిదల రాములు ఇటీవలే అనారోగ్య కారణంతో మృతి చెందారు, విషయం తెలుసుకున్న మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుడు మాధవ పెద్ది రామచంద్రారెడ్డి, హుటాహుటిన వారి స్వగ్రామం మదనాపురంలోని స్వగృహానికి వెళ్లి, కొడిదల సంజయ్ కుమార్ తండ్రి చిత్రపటానికి పూలమాలవేసి, నివాళులు అర్పించి, వారికి, వారి కుటుంబ సభ్యులందరికీ తన ప్రగాఢ సాను భూతిని తెలియజేశారు. వారితోపాటు మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మలు నాయక్, గూడూరు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి, నెక్కొండ మార్కెట్ వైస్ చైర్మన్ ఎడ్ల నరేష్ రెడ్డి, మహబూబాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చంటి స్వామి, గూడూరు మాజీ ఉప సర్పంచ్, బ్లాక్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి శివరాత్రి సంపత్, మండల నాయకులు బుడిగే సతీష్ గౌడ్, ఓర్సు బిక్షపతి, గూడూరు టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాసమల్ల యాకయ్య, జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి ఎండి. రసూల్, మండల నాయకులు మాదాసు రమేష్, మండల కార్యదర్శి సుర గంగయ్య, మండల నాయకులు లింగాల యాదవ రెడ్డి, సీనియర్ నాయకులు శక్రు నాయక్, వెంకన్న, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే దొంతిని పరామర్శించిన మాజీ మంత్రి జానారెడ్డి,ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి



నర్సంపేట అక్టోబర్ 12 తెలంగాణ పత్రిక



నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి తల్లి కాంతమ్మ ఇటీవల మృతి చెందగా నేడు మాజీ హోం మంత్రి, మాజీ సీఎల్పీ లీడర్ కుందూరు జానారెడ్డి, నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి, హన్మ కొండలోని వారి నివాసంలో సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జానారెడ్డి, ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి దొంతి కాంతమ్మ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## రామచంద్రాపురంలో సదర్ సమ్మేళనం తేదీ ఖరారు



పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 12 తెలంగాణ పత్రిక

సంగారెడ్డి జిల్లా రామచంద్రపురం డివిజన్ పరిధిలోని సండే మార్కెట్ వద్ద సదర్ కమిటీ ఆధ్వర్యంలో, స్థానిక కురుమ గొల్ల సంఘం సమక్షంలో సదర్ సమ్మేళనం తేదీ ఖరారు కోసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామచంద్రపురం కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు బూరుగడ్డ పుష్పనగేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సదర్ కమిటీ నూతన అధ్యక్షుడిగా రాగం రమేష్ యాదవ్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆనవాయితీ ప్రకారం దీపావళి పండుగ అనంతరం అక్టోబర్ 22,2025 బుధ వారం సాయంత్రం 6గంటలకు సదర్ సమ్మేళనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సదర్ అధ్యక్షులు ఊరెళ్ల రాజు, గ్రామ పెద్దలు, కురుమ గొల్ల నాయకులు, కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆటల పోటీలను ప్రారంభించిన జిల్లా యువజన అధికారి వెంకట రాంబాబు



వీణవంక ప్రతినిధి, అక్టోబర్ 12 ( తెలంగాణ పత్రిక).

భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ, మై భారత్, యువ చైతన్య ఫ్రెండ్స్ యూత్ క్లబ్-మల్లారెడ్డిపల్లి వారి ఆధ్వర్యంలో ఆది వారం బ్లాక్ లెవల్, కబడ్డీ వాలీబాల్ క్రీడా పోటీలను జిల్లా యువ జన అధికారి వెంకట రాంబాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యువ చైతన్య ఫ్రెండ్స్ యూత్ క్లబ్ అధ్యక్షులు కర్రె నాని, మాజీ సర్పంచ్ మేకల ఎల్లారెడ్డి, గోనెల పెద్దులు,రాయణవేణి తిరుపతి, నల్లవెల్లి శంకర్, దూలం నరేష్, కొలిపాక శ్రీను,అర్సం శ్రీను, సమ్మయ్య క్రీడాకారులు దూలం సురేష్, ప్రశాంత్, రాము గణేష్, బాలస్వామి, అనిల్, రాజు, గోపి, విజయ్, చందు, తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నర్సంపేట అక్టోబర్ 12 తెలంగాణ పత్రిక



1989-90ఎస్ఎస్సి విద్యార్థిని విద్యార్థులు జెడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాల నాచన పల్లి నందు గెట్ టుగెదర్ కార్యక్రమం ఏర్పాటు చేసుకోవడం జరిగింది దీనిలో వంద మంది విద్యార్థులకు గాను ఎనిమిది మంది విద్యార్థులు పరమపదించగా 90 మంది విద్యార్థులకు 80 మంది విద్యార్థులు హాజరు కావడం జరిగింది ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించి పూర్వ ఉపాధ్యాయులకు సన్మానం గావించి విద్యార్థిని విద్యార్థులు వారు ఈరోజు ఉన్నటువంటి స్థితి అదే విధంగా వారి యొక్క వృత్తి ధర్మం వారి యొక్క పిల్లలు వారి కుటుంబం వారి నేపథ్యం వంటి అంశాలను అదేవిధంగా రాబోవు తరాలకు వారి యొక్క సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది దీనిని కూచనా ప్రసాద్ అండ్ టీం బండారి రాజకుమార్ ఎలిగొండ రామస్వామి పెండ్లి ఆదిరెడ్డి శ్రీరామోజు శ్రీనివాస్ జంగా రాజిరెడ్డి చల్లా మంజుల శ్రీలత శ్రీదేవి

## ఎమ్మెల్యే మాధవ రెడ్డికి రాకేష్ రెడ్డి పరామర్శ



(తెలంగాణ పత్రిక అక్టోబర్ 12 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

నర్సంపేట ఎమ్మెల్యే, దొంతి మాధవరెడ్డి తల్లిగారు కీ.శే దొంతి కాంతమ్మ అనారోగ్యంతో ఇటీవలే పరమపదించడం జరిగింది. ఈ రోజు హన్మకొండ, సర్క్యూట్ హౌస్ లోని వారి స్వగృహంలో కాంతమ్మ చిత్రపటానికి నివాళులు అర్పించి, మాధవ రెడ్డి ని పరామర్శించడం జరిగింది.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

- సమ్మేళనం వేదికగా గురువులకు ఘనంగా సన్మానం



మంచాల అక్టోబర్ 12 (తెలంగాణ పత్రిక )

మంచాల మండల పరిధిలోని నోముల గ్రామ ప్రభుత్వ పాఠశాలలో 2000-2001 బ్యాచ్ ఏడో తరగతి చదివిన విద్యార్థులు ఇబ్రహీంపట్నంలోని ఓ రిసార్ట్ లో ఆత్మీయ సమ్మేళనం పేరుతో ఒక వేదికపై చేరుకొని సందడి చేశారు.దాదాపు 25 సంవత్సరాల తర్వాత కలుసుకున్న చిన్ననాటి స్నేహితులు నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. యోగ క్షేమాలను అడిగి తెలుసు కున్నారు. అనంతరం తమకు విద్య నేర్పిన గురువులను ఘనంగా సన్మానిం చారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు బలరాం, పాపిరెడ్డి, గాలయ్య, సంధ్యా రాణి, గ్లోరీ, చక్రపాణి మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థాయిలో గౌరవాన్ని పొందినప్పుడే ఉపాధ్యాయులకు పూర్తి గుర్తింపు వస్తుంది అన్నారు. విద్యార్థుల ఉన్నతిని తెలుపుతుంటే చాలా సంతోషంగా ఉందని వారు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో నరసింహ, భాస్కర్, ప్రభాకర్, సంతోష, ఉమా, స్వాతి, మాధవి, కల్పన, రమణమ్మ, రజిత, సునీత, విజయ్ కుమార్, శ్రీనివాస్, రజినీకాంత్, శ్రీకాంత్, మహేష్, భాస్కర్, హరికృష్ణ, రవీంద్రనాథ్, రాజు, కరుణాకర్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి జిల్లాలో పోలియో చుక్కలు వేసిన కొద్దిసేపటికే శిశువు మృతి



సంగారెడ్డి అక్టోబర్ 12 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి...

సంగారెడ్డి జిల్లా కంగిటీ మండలం భీమ్రా గ్రామంలో ఆదివారం పోలియో చుక్కలు వేసుకున్న కొద్దిసేపటికి మూడు నెలల బాబు మృతి చెందినాడు. సర్కార్ దొడ్డి ఉమాకాంత్ భార్య స్వర్ణలతల, కుమారుడు పోలియో చుక్కలు వేసిన కొద్దిసేపటికి తర్వాత స్వర్ణలతకు గురై వాంతులు విరోచనాలు కావడం తో ఏడవడం ఆగకపోవడం, ఎక్కువ ఏడవడంతో తల్లిదండ్రులు ఆందోళనకు గురయ్యారు. కాళ్లు చేతులు విలవిలా కొట్టుకుంటూ బాలుడు ఏడవడంతో అంతో చిక్కని తల్లిదండ్రులు ఏం చేయాలో తెలుసుగా ఆందోళన గురయ్యారు. కమిటీ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే బాబు మృతి చెందారని వారు తెలపడం జరిగినది. బాలుని ఏరియా ఆసుపత్రి నారాయణఖేడ్ తీసుకెళ్లి పోస్టుమార్టం నిమిత్తం తరలించడం జరిగినది. ఇది విషయాన్ని పోలీసులు వేసిన వైద్య సిబ్బందికి అడగగా ఊరందరికీ వేసినటువంటి చుక్కలన్ని ఆ బాలుడికి వేసినమని వారు సమాధానం చెప్పడం జరిగినది.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

- వేములవాడ శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు

భీమారం తెలంగాణ పత్రిక అక్టోబర్ 12



టిపిసిసి గల్ఫ్ కన్వీనర్, భీమారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు సింగి రెడ్డి నరేష్ రెడ్డి నాయకత్వంలో భీమరం మండలం కమ్మరిపేట గ్రామంలో ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ చేయడం జరిగింది. బక్కచెట్టి మల్లీశ్వరి (45000) అందే విజయ (15000) సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును స్థానిక కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారులకు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెండ్ల మధు, అంగ లింగం, బర్కం శేఖర్, ఆడువాలా రాజారెడ్డి, కోటగిరి రాజేశం, ఆడువాలా రాకేష్, బర్కం మల్లారెడ్డి, పడాల రవి, ఒల్లెం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లు 42 శాతం వెంటనే కల్పించాలి

- కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి
- టిడిపి వరంగల్ పార్లమెంట్ పరకాల నియోజకవర్గ బాధ్యులు కందుకూరు నరేష్

ఆత్మకూరు అక్టోబర్ 12 (తెలంగాణ పత్రిక):

బీసీలకు కామారెడ్డిలో బిసి డిక్లరేషన్ సభలో 42% బీసీ రిజర్వేషన్ కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ పెద్ద ఎత్తున హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఇప్పటివరకు ఆ హామీని అమలు చేయక పోవడం తీవ్రంగా ఖండిస్తున్నామని కందుకూరి నరేష్ ఆదివారం ఆయన ఓ ప్రకటనలో మాట్లాడుతూ ఇది బీసీ సమాజాన్ని మోసం చేసే మరో కుట్రగా భావించారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి దాదాపు 80 సంవత్సరాలు అవుతున్నప్పటికీ, దేశంలో మెజార్టీ సమాజమైన బీసీలకు రాజకీయ రంగంలో, పాలనలో తగిన ప్రాతినిధ్యం ఇవ్వకపోవడం కాంగ్రెస్ పార్టీ దుర్మార్గ పాలనకు నిదర్శనం. విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో జనాభా నిష్పత్తి ప్రకారం బీసీలకు వాటా ఇవ్వాలనే డిమాండ్ గత 70 ఏండ్లుగా





కొనసాగుతున్నా, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చెవిటి చెవులా వ్యవహరిస్తోంది.కాకా కలేల్కర్ కమిషన్ నుండి కామారెడ్డి డిక్లరేషన్ వరకు బీసీ నాయకులు అనేక పోరాటాలు చేసినా కాంగ్రెస్ పాలక వర్గాలు కదలలేదు. కుల జనగణన చేయాలని, విద్యా , ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించాలని, స్థానిక సంస్థల లో మరియు చట్టసభల్లో బీసీలకు వాటా ఇవ్వాలని మన సమాజం పునరావృతంగా డిమాండ్ చేస్తున్నా ఇప్పటివరకు ఆచరణలోకి రాలేదు.మండల్ కమిషన్ అమలుకు వ్యతిరేకంగా కేసులు వేసిన ఆధిపత్య వర్గాల వారు ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42% రిజర్వేషన్ల అమలును అడ్డుకునేందుకు అదే తీరులో ముందుకు వస్తున్నారు. ఆధిపత్య వర్గాల ప్రయోజనాల కోసం రాత్రికి రాత్రే ఈడబ్ల్యూఎస్ చట్టం తీసుకొచ్చిన పాలకులు, బీసీల కోసం మాత్రం చట్టం చేయడానికి ముందుకు రావడం లేదు. బీసీల ఓట్లతో అధికారంలోకి వచ్చిన పాలకులు, బీసీలకు రాజకీయ వాటా ఇవ్వడానికి మాత్రం వెనుకంజ వేస్తున్నారు. న్యాయ వ్యవస్థలో ఉన్న ఉన్నత న్యాయమూర్తులు కూడా ఆధిపత్య వర్గాల ఒత్తిడికి లోనై, బీసీలకు వ్యతిరేకంగా తీర్పులు ఇస్తున్నారు. పాలకులు, న్యాయమూర్తులు ఆధిపత్య వర్గాలకు చెందినవారే కావడం వల్ల బీసీలకు న్యాయం జరగడం లేదు.కాకా కలేల్కర్ నుండి కామారెడ్డి వరకు కాంగ్రెస్ పార్టీ బీసీలకు వ్యతిరేకంగా పనిచేసిన చరిత్రను తెలంగాణ బీసీ సమాజం గుర్తించాల్సిన అవసరం ఉంది.నాడు మండల్ కమిషన్ అమలుకు మద్దతుగా నిరాహార దీక్ష చేసిన మహానేత కాన్షిరామ్ ధైర్యాన్ని స్ఫూర్తిగా తీసుకొని, నేటి బీసీ రిజర్వేషన్ల కోసం ఎస్సీ ఎస్టీ వర్గాలు కూడా మద్దతు పలుకుతున్నాయని తెలిపారు.

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బంద్‌ను జయప్రదం చేయండి బీసీల హక్కుల కోసం రాష్ట్రవ్యాప్త పిలుపు

భద్రాద్రి కొత్తగూడెం, క్రైమ్ అక్టోబర్ 12: ( తెలంగాణ పత్రిక)

బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు తక్షణం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అక్టోబర్ 14వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా బంద్ నిర్వహించబడనుంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఈ బంద్‌ను సంపూర్ణం గా జయప్రదం చేయాలని జిల్లా నాయకులు పిలుపునిచ్చారు. నేతలు తెలిపారు రాష్ట్ర జనాభాలో బీసీలు సగానికి పైగా ఉన్నప్పటికీ, రాజకీయ, విద్యా, ఉద్యోగ రంగాల్లో వారికీ సరైన ప్రతినిధిత్వం లేకపోవడం విచారకరం. ప్రభుత్వాలు బీసీల వాస్తవ స్థితిని గుర్తించకుండా నిర్లక్ష్యం వహిస్తున్నాయని పేర్కొన్నారు. "ఇక మౌనం సరి కాదు. బీసీల హక్కుల



కోసం, సామాజిక న్యాయం కోసం అందరం ఒక్కటి గా నిలబడి, అక్టోబర్ 14న జరిగే బంద్ విజయ వంతం చేయాలి. ఇది బీసీల గౌరవం కోసం జరగబోయే ఉద్యమం" అని నేతలు పిలుపునిచ్చారు. సంఘం నాయకులు విద్యార్థులు, వ్యాపారవేత్తలు, ఉద్యోగులు, ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు, ఎస్సీ-ఎస్టీ నాయకులు అందరూ బంద్‌లో చురుకుగా పాల్గొని తమ మద్దతు తెలపాలని విజ్ఞప్తి చేశారు. "బీసీల ఆర్థిక, విద్యా, రాజకీయ స్థితి క్షీణిస్తోంది. ప్రభుత్వ పథకాల నుండి బీసీలు పక్కనపడుతున్నారు. ఈ బంద్ ద్వారా ప్రభుత్వం కళ్ళు తెరచి చట్టబద్ధమైన రిజర్వేషన్లు అమలు చేయాలి" అని అన్నారు. కొదు మూరి సత్యనారాయణ - రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కురిమెల్ల శంకర్ - జిల్లా అధ్యక్షుడు, భూపతి శ్రీనివాసరావు - జిల్లా ప్రధాన కార్యదర్శి, బండి రాజ్ గౌడ్ - జిల్లా ఉపాధ్యక్షుడు, పితాని సత్యనారాయణ - జిల్లా గౌరవ అధ్యక్షుడు, రాజేశ్వరి రాష్ట్ర సంఘం తదితరులు పాల్గొన్నారు. మహిళా నాయకురాలు కొంపల్లి మునీల - జిల్లా మహిళా అధ్యక్షురాలు, మల్లెల ఉషారాణి - గౌరవ సలహాదారు తదితరులు పాల్గొన్నారు.

# కూసుమంచి మండలంలో సి.ఎస్.సి. ఉచిత ఆరోగ్య పరీక్షలు

కూసుమంచి (తెలంగాణ పత్రికా)అక్టోబర్ 12

కూసుమంచి మండలంలోని ముత్యాల గూడెం, చేగొమ్మ గ్రామాలలో సిఎస్సి (కామన్ హెల్త్ సర్వీస్ సెంటర్) హెల్త్ కేర్. ఆధ్వర్యంలో శని, ఆదివారాలలో లేబర్ కార్డు ఇన్సూరెన్స్ కలిగి కలిగిన వారికి 25 వేల రూపాయలు విలువ చేసే ఆరోగ్య పరీక్షలను ఉచితంగా నిర్వహిస్తున్నారు . ఈ ఆరోగ్య పరీక్షల్లో 58 రకాల ఆరోగ్య పరీక్షలు మూడు నెలల వరకు ఉపయోగపడే విధంగా ఉంటాయని ప్రతి సంవత్సరానికి ఒకసారి నిర్వహించే ఈ వైద్య పరీక్షలను గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేదలకు అత్యవసరంగా ఈ పరీక్షల ఫలితాలలో క్యాన్సర్, ఎయిడ్స్,మొదలైన జబ్బులు ఉంటే వారిని వెంటనే గుర్తించి వారికి తగిన చికిత్స చేసే విధంగా సిఎస్సి వైద్య పరీక్షలు తోడ్పడుతుందని బాధ్యులు తెలిపారు. ఈ ఆరోగ్య పరీక్షలలో ముందుగా లేబర్ కార్డు ఉన్నవారికి రిజిస్ట్రేషన్ చేసి అనంతరం రక్త, మూత్ర పరీక్షలు నిర్వహించి అనంతరం బార్ కోడ్ పద్ధతిలో ఆన్లైన్లో నిర్వహించి సమా చారం అందించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో



సిఎస్సి క్యాంప్ కోఆర్డినేటర్ అశోక్, సభ్యులు సాయి తేజ, శ్రీలత, జిలాని,రాజు, మణికంఠ, గణేష్, పాల్గొన్నారు. ఇప్పటివరకు చేగొమ్మ, ముత్యాల గూడెం గ్రామాలలో సుమారు రెండు వందల మందికి ఈ పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు.

## నేడే చలో ములుగు జిల్లా కలెక్టరేట్‌ను వందలాది మంది ప్రజా నాయకులతో ముట్టడి చేయండి

- భారతదేశ సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయ్ గారి పై జరిగిన దాడిని ఖండిస్తూ నిరసన ఉద్యమాలకు సిద్ధపడదాం. ఎమ్మార్పీఎస్ ములుగు జిల్లా ఇన్చార్జ్ చాతాల్ల రమేష్ మాదిగ

ములుగు (తెలంగాణ పత్రిక)అక్టోబర్ 12,జిల్లా బ్యూరో

పద్మశ్రీ అవార్డు గ్రహీత గౌరవ శ్రీ మంద కృష్ణ మాదిగన్న ఆదేశాల మేరకు నేడు గోవిందరావుపేట మండల కేంద్రంలో కళ్లేపల్లి రమేష్ మాదిగ ఇంటి ఆవరణలో ఏర్పాటు చేసిన ఎమ్మార్పీఎస్ వికలాంగుల హక్కుల పోరాట సమితి, మహాజన సోషలిస్టు పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం మండల అధ్యక్షుడు ఏనగంధుల మొగిలి మాదిగ ఆధ్వర్యంలో జరిగింది సమావేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎమ్మార్పీఎస్ ములుగు జిల్లా ఇన్చార్జి చాతల్ల రమేష్ మాదిగ, మాదిగ దండోరా జాతీయ నాయకులు నెమలి నర్సయ్య మాదిగ లు మాట్లాడుతూ భారత దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్ గవాయ్ గారి మీద జరిగిన దాడిని ఖండిస్తూ ములుగు జిల్లాలో అన్ని మండల



కేంద్రాలలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు నల్ల జెండాలతో చేయాలని సోమవారం నాడు జిల్లా కలెక్టరేట్ లో నిరసన ప్రదర్శనతో పాటు జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం సమర్పించాలని కోరుతూ అదేవిధం గా ఈ నెల 17న జిల్లాలలోని అన్ని మండల కేంద్రా లలో నిరసన ప్రదర్శనలు చేస్తూ అనంతరం తహాసి ల్దారులకు వినతి పత్రాలు సమర్పిస్తూ ములుగు జిల్లాలో నల్లజెండాలతో నిరసన ప్రదర్శన చేస్తూ ఈ నెల 22న రాష్ట్ర రాజధాని చలో హైదరాబాద్ జిల్లా నుండి వేలాదిమంది భారత రాజ్యాంగాన్ని కాపాడు కునే మేధావులు ప ప్రజలకు ప్రజాస్వామిక వాదులు మేధావులకు పిలుపునిచ్చారు. సమావేశంలో మాదిగ దండోరా జాతీయ నాయకులు దళిత రత్న అవార్డు గ్రహీత నెమలి నర్సయ్యమాదిగ, వి హె పి ఎస్ వికలాంగుల హక్కుల పోరాట సమితి ములుగు జిల్లా ఇన్చార్జ్ మంచోదు చంద్రమౌళి మహాజన్. ములుగు, జె డి మల్లంపల్లి మండలాల ఇంచార్జ్ కల్లె పెల్లి రమేష్ మాదిగ, వెంకటాపురం నూగుర్ వాజేడు మండలాల ఇంచార్జ్ వావిలాల స్వామి మాదిగ మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మరాఠీ రవీందర్ మాదిగ జిల్లా ప్రచార కార్యదర్శి కాడపాక శ్యామ్ మాదిగ, జిల్లా కార్యదర్శి పెండ్యాల సుందర్ మాదిగ, వికలాంగుల హక్కుల పోరాట సమితి ములుగు జిల్లా ఉపాధ్యక్షుడు నరాల సమ్మిరెడ్డి వృద్ధుల సంక్షేమ హక్కుల పోరాట సమితి, చేయూత పెన్షన్ ధారుల హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ సామ అప్పిరెడ్డి ఎమ్మార్పీఎస్ ములుగు జిల్లా నాయకులు ప్రభుదాస్ మాదిగ, గోవింద రావుపేట మండల అధ్యక్షుడు యనగంధుల మిగిలి మాదిగ మండల నాయకులు సుధాకర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ ఏటూర్ నాగారం మండల అధికార ప్రతినిధి పరికి నరసింహా రావు మాదిగ, మండల నాయకులు పరికి వేణు గోపాల్ తదితరులు పాల్గొన్నారు,

## ధన్ ఫౌండేషన్ స్వచ్ఛత సేవ ఫేస్ 2లో భాగంగా ప్రజలకు సైబర్ క్రైమ్ మీద అవగాహన సదస్సు

మఠంపల్లి, అక్టోబర్ 12(తెలంగాణ పత్రిక)

సూర్యాపేట జిల్లా మండల కేంద్రమైన మఠంపల్లిలో ధన్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో స్వచ్ఛత సేవ ఫేస్ 2లో భాగంగా ప్రజలకు సైబర్ క్రైమ్ మీద అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ అనిల్, మఠంపల్లి మండల అసోసియేట్ సౌదానోత్ రవి మాట్లాడుతూ సైబర్ మోసాలు జరగకుండా ఎలాంటి జాగ్రత్త వహించాలి అనే అంశం పై మఠంపల్లి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొనారు.



## బీజేపీ ఓటు చోరీల పై సంతకాల సేకరణ కార్యక్రమం - ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని పిలుపు

తెలంగాణ పత్రిక, ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో (అక్టోబర్ 12):



తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు గారి ఆదేశాల మేరకు, AICC మరియు PCC పిలుపు మేరకు ఖమ్మం నియోజకవర్గం పరిధిలో "ఓటు చోరీకి వ్యతిరేకంగా – ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం" సంతకాల సేకరణ కార్యక్రమం ఈరోజు ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో భాగంగా పాపటపల్లి గ్రామం లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శిస్తూ, డోర్ టు డోర్ పద్ధతిలో బూత్ వారీగా సంతకాల సేకరణ చేపట్టారు. ప్రజల్లో చైతన్యం పెంచుతూ "ఓటు హక్కు పవిత్రమైనది – దాన్ని దోచుకునే కుట్రలను ప్రజలు తిరస్కరించాలి" అనే నినాదాలతో గ్రామం మార్మోగింది. ఈ సందర్భం గా గ్రామ నాయకులు మాట్లాడుతూ, "బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కుతూ, ప్రజల ఓటు హక్కును కబళించేందుకు కుట్రలు పన్నుతోంది. తప్పుడు ప్రచారాలు, డబ్బు, భయపెట్టే రాజకీయాలు ఇక సాగవు. రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు నాయకత్వంలో ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమం దేశవ్యాప్తంగా కొనసాగుతుంది" అని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలాన్ని మరింత విస్తరించేందుకు, గ్రామస్థాయిలో పార్టీ పాదాన్ని బలపరచేందుకు ఈ సంతకాల సేకరణ ఉద్యమం దోహదపడుతుందని కార్యకర్తలు పేర్కొన్నారు. గ్రామ ప్రజలు ఈ కార్యక్రమానికి విశేషంగా స్పందించి, పెద్ద ఎత్తున సంతకాలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దుంపటి నగేష్, ఆరెంపుల వెంకటేశ్వర్లు (బాబు), దుంపటి లక్ష్మణ్, ఇనాపల పరుశురాం, బోడ భాస్కర్, బోడ రమేష్, భూక్యా రామకృష్ణ, రాంబాబు, శంకర్, జూకంటి మాధవ చారి, తగరం ఆనందరావు, తోట లక్ష్మణ్, సిగ వెంకయ్య, సిగ శాంసన్, గంగుల రాజా, గంగుల రామలింగం, ఇనాపల శివసాయి, గౌండ్లపాటి తిరుమల బాబు తదితర కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతం కావడంలో స్థానిక యువతీ యువకులు, మహిళలు, రైతులు చురుకుగా పాల్గొనడం విశేషం. గ్రామస్థాయిలో కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజల్లో నమ్మకం మరింత పెరుగుతుందనే విశ్వాసం కార్యకర్తల్లో కనిపించింది.

## మృతురాలి కుటుంబానికి పలువురు ఆర్థిక సహాయం



నంగునూరు, అక్టోబర్ 12(తెలంగాణ పత్రిక):

సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం తిమ్మాయి పల్లి గ్రామంలో శనివారం రోజు తాటోజీ సూరమ్మ అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు 5000 రూపాయలు ఆర్థిక సహాయం కార్యకర్తల ద్వారా అందించారు. గ్రామ మాజీ సర్పంచులు ఎలా లతా కృష్ణ రూ. 4000, మల్యాల నర్సింలు రూ. 3000 , గ్రామస్తులు చేర్యాల రాజు రూ.5000, చల్లారం రాజశేఖర్ రెడ్డి రూ.2500 మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు.

# కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ దిస్టి బొమ్మ దహనం

**– బీజేపీ పార్టీ మేడిపల్లి, భీమారం మండలల అధ్యక్షుల ఆధ్వర్యంలో**

మేడిపల్లి తెలంగాణ పత్రిక అక్టోబర్ 12



జగిత్యాల జిల్లా మేడిపల్లి మండల కేంద్రంలో ఆదివారం బీజేపీ నాయకులు కార్యకర్తలు భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ పార్లమెంటు కో-కన్వీనర్ క్యాతం దశరథ రెడ్డి మరియు రెండు మండలాల అద్యక్షులు చిట్యాల సురేష్.నాగం శివకుమార్‌లు మాట్లాడుతూ దక్షణ కాశీగా పేరుగాంచిన శ్రీ వేములవాడ రాజరాజేశ్వర స్వామి వారి దేవస్థానం అభివృద్ధి వంకతో రాజా రాజేశ్వర స్వామి దేవస్థానాన్ని మూసివేసి నిత్య దర్శనన్ని రద్దు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ప్రవర్తిస్తుంది. బీజేపీ పార్టీ దేవస్థానం అభివృద్ధికి ఎప్పుడు వ్యతిరేకం కాదు కానీ అభివృద్ధి పేరు చెప్పుకొని ఆలయం మూసి నిత్య దర్శనం రద్దు చేయడం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం పునరాలోచన చేయాలని లేని ఎడల రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గతంలో యాదగిరి లక్ష్మి నరసింహ స్వామీ దేవాలయం అభివృద్ధి చేసినప్పుడు కానీ ఆంధ్రలో ఉన్న శ్రీ సిద్ధి వినాయక ఆలయ అభివృద్ధి చేసినప్పుడు కానీ ఎప్పుడు కూడా ఆ ఆలయాలను ముసివేయకుండ నిత్యదర్శనం చేసుకునే భక్తులకు ఏలాంటి ఆటంకాలు కలుగకుండా దర్శనం చేసుకునే విధంగా సౌకర్యాలు కల్పించారు. మరి ఇప్పుడు అభివృద్ధి వంకతో కాంగ్రెస్ ప్రభుత్వం వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానాన్ని ఎందుకు ముసివేస్తున్నారో భక్తులకు అంతు చిక్కడం లేదని అన్నారు. భక్తులకు ఎదవిధిగా దర్శనం కల్పిస్తూనే అభివృద్ధి పనులు చేపట్టాలని మేడిపల్లి, భీమారం మండలాల బీజేపీ పార్టీ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం చేసి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఇట్టి కార్య క్రమంలో తాజా మాజీ ప్రతినిధులు. సీనియర్ నాయకులు తౌటి తిరుపతి రెడ్డి. మామిడి ధర్మారెడ్డి. మ్యాకల రాజు. కాటిపల్లి జగన్ రెడ్డి.యస్ ఎన్ రెడ్డి. యాల్ల సాయి రెడ్డి. రెబ్బస్ మల్లయ్య. రాచర్ల హనుమండ్లు. హనుమంతా చారి.కుంట శ్రీనివాస్.బూత్ అద్యక్షులు. కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ రాజన్నను దర్శించుకున్న రాష్ట్ర సీఎం ఓఎస్డీ

వేములవాడ, అక్టోబర్,12, తెలంగాణ పత్రిక.



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఓ.ఎస్.డీ వేముల శ్రీనివాస్ రాజన్నను దర్శించు కుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందస్తు గా ఆలయానికి చేరుకున్న ఆయనకు ఆలయ అర్చకులు, వేద పండితులు స్వస్తి వాచనంతో స్వాగతం పలికారు. తదుపరి దర్శనం మరియు అనంతరం మండపంలో అర్చకులు ఆశీర్వచనం అందజేశారు.ప్రధాన ఆలయ ఏ.ఈ.ఓ బి.శ్రీనివాస్, వేముల శ్రీనివాస్ గారికి శేష వస్త్రం కప్పి, లడ్డు ప్రసాదాన్ని అందజేశారు.

## సీసీ రోడ్డు పై మట్టి, దుమ్ముతో ప్రజలు ఇబ్బందులు




ఇల్లంతకుంట అక్టోబర్ 12 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండల కేంద్రంలో బస్టాండ్ నుండి వివేకానంద చౌరస్తా రోడ్డు, అలాగే బైపాస్ రోడ్డును ఆనుకొని నూతనంగా సీసీ రోడ్డు నిర్మించారు. కానీ, రోడ్డుపై మట్టి పేరుకుపోవడంతో ప్రజలు దుమ్ముతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.గ్రామానికి ప్రధాన రోడ్డుగా ఉండే ఈ రోడ్డు రద్దీ ఎక్కువగా ఉండటం వల్ల, దుమ్ము ఎక్కువగా ఎగిసిపడి రోడ్డు పక్కన నివసించే ప్రజలకు శ్వాసకోశ సమస్యలు ఏర్పడుతున్నాయి. కావున, అధికారులు, పంచాయతీ సిబ్బందితో సీసీ రోడ్ల పై పేరుకుపోయిన మట్టిని వెంటనే తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు..

# బీడీ పరిశ్రమ పై జీఎస్టీ ఎత్తివేయాలి

**– బహుళజన బీడీ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు**
**– ఎస్. సిద్ది రాములు డిమాండ్**

కామారెడ్డి ,అక్టోబర్ 12, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ రాష్ట్ర రెండవ మహా సభల సందర్భంగా, రెండవ రోజు ఆదివారంనాడు నిజామాబాదు జిల్లా కేంద్రం లో తిలక్ గార్డెన్ న్యూ అంబేద్కర్ భవనం లో ప్రతి నిధుల మహా సభ జరిగింది 13 జిల్లా నుండి 300 మంది ప్రతీ నిధులు హాజరు అయ్యారు, ముందుగా, బిఎల్ టీయూ, జెండాను రాష్ట్ర అధ్యక్షులు యస్, సిద్దిరాములు ఎగురవేశారు, అనంతరం ప్రతినిధుల సభ ప్రారంభం ముందుగా అమరవీరుల పోటోలకు పూల మల వేశారు, అనంతరం అమరవీరుల కు రెండు నిమిషాలు మౌనం పాటించారు, బిజెపి కేంద్ర ప్రభుత్వం బీడీ పరిశ్రమ పై విధించిన జీఎస్టీ ని ఎత్తివేయాలని తెలంగాణ బహుళజన బీడీ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్. సిద్ది రాములు బిజెపి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ బహుళజన బీడీ కార్మిక సంఘం 2వ రాష్ట్ర మహాసభలు 2025 అక్టోబర్ 11, 12 తేదీల్లో నిజామాబాద్ జిల్లా కేంద్రంలో జరుగుతున్నాయి. 11న పాత కలెక్టరేట్ గ్రౌండ్‌లో మొదటి రోజు బహిరంగ సభ అనంతరం రెండవ రోజు నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని న్యూ అంబేద్కర్ భవన్ లో 13 జిల్లాల నుండి హాజరైన తెలంగాణ బహుళజన బీడీ కార్మిక సంఘం ప్రతినిధుల సమావేశంలో ఎస్. సిద్ది రాములు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యంగా ఉత్తర తెలంగాణ ప్రాంతంలో 8 లక్షల మంది బీడీ కార్మికులు చాలిచాలని వేతనాలతో ఉపాధి పొందుతున్నారని ఎస్. సిద్ది రాములు తెలిపారు. పుండు మీద కారం చల్లినట్లుగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బీడీ పరిశ్రమపై జీఎస్టీ విధించడంతో పరిశ్రమ తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలోకి నెట్టబడిందన్నారు. బీడీ కార్మికులను ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం 6వేలు రాష్ట్ర ప్రభుత్వం 4 వేలు కలిపి నెలకు 10 వేల రూపాయల జీవన భృతి చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు బీడీ కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్. బీడీ కార్మికులకు పీఎఫ్ తోపాటు ఈఎస్ఐ, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం, ఆంజనేయులు కార్యదర్శి నివేదిక ప్రవేశ పెట్టారు, ప్రతినిధులు ఆమోదించారు. ఈ కార్యక్రమంలో ఏఐసియుటిసి రాష్ట్ర అధ్యక్షులు అనిల్ కుమార్, బహుజన లెఫ్ట్ ట్రేడ్ యూనియన్స్ BLTU రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్ బహుళజన బీడీ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. ఆంజనేయులు, బహుజన లెఫ్ట్ మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు సబ్బని లత, సిద్దిరాము జీవిత భాగస్వామి,సబిత,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, యం, ఆంజనేయులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్. ఎల్లయ్య, చాట్ల పోశవ్వ, బి.అరుణ, బి.జగదీష్, ఎస్.డి. సయ్యద్, ప్రభులింగం, శ్రీ హరి,రాజు, లక్ష్మి, భారతి, గంగా మణి, టేకేదార్, యూనిన్ ,రాష్ట్ర అద్యక్షులు ,సుదర్శన్, ప్రభకర్, మారుతి, బిఎల్ టీయూ నిజామాబాద్ నగర ప్రధాన కార్యదర్శి గంగా శంకర్, బిడియస్ ఎఫ్,నాయకులు, వడ్ల సాయి కృష్ణ, సంజయ్‌తో పాటు, బీడీ పరిశ్రమ విస్తరించిన13 జిల్లాల నుండి 300 మంది కార్మిక ప్రతినిధుల హాజరయ్యారు. బహుజన ఉద్యమ కళాకారుడు, మహేందర్ మల్లన్న కళాకారులు చేసే కళారూపాలు కార్మికులను ఎంతగానో ఆకర్షించారు.

## నల్ల పోచమ్మ బాల హనుమాన్ దేవాలయంలో మహా అన్న ప్రసాద వితరణ



కోడిమ్యాల, అక్టోబర్ 12: తెలంగాణ పత్రిక.

కొడిమ్యాల మండలం పూడూరు గ్రామంలోని శ్రీ శ్రీ నల్ల పోచమ్మ బాల హనుమాన్ దైవ సన్నిధిలో నవదుర్గ సేవాసమితి ఆధ్వర్యంలో మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి పూడూరు పరిసర గ్రామాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో మహిళలు పిల్లలు భక్తులు హాజరై, అమ్మవారి అనుగ్రహంగా అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. భక్తుల రాకపోకలకు ఇబ్బందులుండకుండా ఉండేందుకు శ్రీ శ్రీ నల్ల పోచమ్మ బాల హనుమాన్ సేవాదళ్ కమిటి సభ్యులు సమగ్ర ఏర్పాట్లు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. గ్రామ ప్రజలతో పాటు వివిధ గ్రామాల.ప్రజలు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.ఈ కార్యక్రమం పూజా కార్యక్రమాలతో ప్రారంభమై, నిష్ఠతో అన్న ప్రసాద వితరణతో ముగిసింది.

# ఫైనల్ విజేతగా రంగాపూరం రన్నర్స్ గా నిలిచిన కాటాపురం

పినపాక, అక్టోబర్ 12(తెలంగాణ పత్రిక)



మండలంలోని గోపాలరావు పేట గ్రామంలో నిర్వహిం చిన ఆరు మండలాల స్థాయి దసరా క్రికెట్ మెగా టోర్నమెంట్ శనివారం తో ఘనంగా ముగిశాయి. 21 రోజులుగా ఉత్కంఠ బరితంగా కొనసాగి నేటితో విజయ వంతంగా ముగిశాయి.ఈ టోర్నీలో 50 జట్లు పాల్గొన్నా యి. తుది పోరులో తాడ్వాయి మండలం నుండి కాటా పురం టీం వర్సెస్ రంగాపురం జట్లు ఫైనల్లో నిలిచాయి. మధ్యాహ్నం 3 గంటలకు కొనసాగిన ఫైనల్ మ్యాచ్‌లో విజేతగా రంగాపురంవారు నిలిచారు. విజేతకు 30,0 00/- ఒసీల్డ్ లూబీ ఇండస్ట్రీస్ వారిచే బయ్యారం క్రాస్ ఉపేందర్ ఎలక్ట్రికల్ వారు విజేతకు బహుమతి అందిం చారు. రెండో స్థానంలో కాటాపురం నిలిచినది వారికి ద్వితీయ బహుమతి 20000/- ఒసీల్డ్ డీజె సత్తి జ్ఞాప కార్థంగా వారి మిత్రులు రామానుజవారం వారు అందిం చారు. మ్యాన్ ఆఫ్ ది సిరీస్ అవార్డను టోర్నీలో ఉత్తమ ఆట ప్రదర్శించిన పద్మపురం జట్టు ప్లేయర్ ఆల్ రౌండర్ అతిక్‌కి చందా కాంతారావు మ్యాన్ ఆఫ్ ది సిరీస్ అవార్డు 3000 రు" అందించారు. ప్రతి మ్యాచ్ కి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులు బుస్సి శ్రీనివాస్ అందించారు. ఈ టోర్నీకి ముఖ్యఅతిథిగా పాల్గొన్న పీవీ చారి మాట్లాడుతూ గెలుపు ఓటములు అనేది సహజమని అన్నారు. జీవితం అనేది క్రికెట్ లాంటిది అని గెలుపు ఓటములనేది జీవితంలో కూడా ఎదురవుతాయి అన్నారు. ఓడినవారు పొరపాట్లు ఎక్కడ చేశారనేది సరి చేసుకోవాలన్నారు. సొంత గ్రామమైన మా గోపాలరావుపేటలోఇంత ఘనం గా టోర్నమెంట్ నిర్వహిం చడం చాలా గొప్ప విషయం అని అన్నారు. విజేతలుగా నిలిచిన జట్లకు శుభాకాంక్షలు తెలిపారు.నిర్వహణ కమిటీని అభినందించారు. అలాగే టోర్నమెంట్ నిర్వా హకులు మాట్లాడుతూ తుది పోరు వీక్షించుటకు విచ్చేసిన క్రీడాకారులకు అభిమానులకు చక్కటి రుచికరమైన భోజనం ఏర్పాటు చేసిన పి వి చారి కి ధన్యవాదాలు తెలిపారు భోజన కార్యక్రమంలో 500 మంది క్రీడాకారులు పాల్గొన్నారు అని తెలిపారు. ఈ టోర్నీకి సహకరించిన అధికారులకు,ప్రజాప్రతి నిధులకు, గ్రామపెద్దలందరికి ధన్యవాదములు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు బూర శంకర్, బిల్లా నాగేంద్రబాబు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కీసర సుధాకర్ రెడ్డి, ఎండి ఫారూఖ్ ,శ్రీరామ్ బృహస్పతి, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నిట్టా వెంకటేశ్వర్లు, సాక్షి మహేష్,గిడ్ల రంజిత్ , రాజశేఖర్ ,గ్రామస్తులు సూరా నరసింహారావు,కూనరపు సత్యనారాయణ, బొలిశెట్టి ప్రభాకర్, డొంకెన సాంబశివ రావు, ఊడుగుల రామచంద్రు , అచ్చ నవీన్ ,తదితరులు పాల్గొన్నారు.

## గౌడ కులస్తులకు కేటాయించిన వైన్సులు వారికే దక్కాలి

- గాదగోని మహేష్ గౌడ్



తెలంగాణ పత్రిక/ అక్టోబర్ 12/ అడవిదేవులపల్లి :

అడవిదేవులపల్లి మండలంలో గౌడ కులస్తులకు రిజర్వేషన్ అయిన వైన్స్ షాపులను గౌడ కులస్తులే లక్కీ డ్రా లో పాల్గొనాలని గాదగోని మహేష్ గౌడ్ అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం చాలా ప్రతిష్టాత్మకంగా జాతి అభివృద్ధి ముందుచూపు ఆలోచనతో గౌడ ప్రజలు ఆర్థికంగా సామాజికంగా ఎదగాలని రాష్ట్రంలో పలుచోట్ల రిజర్వుడు చేసిన వైన్స్ లు అక్రమాలకు గురవుతున్నాయి దళారీ వ్యవస్థ,పెట్టుబడిదారీ వ్యవస్థ గౌడ కులస్తులకు ఆశ చూపి రిజర్వుడు అయిన గౌడ వైన్స్‌లు వేరే వ్యక్తులు నడుపుచున్నారు ఆ విధంగా బినామీగా ఉండొద్దని అలా ఉన్న వైన్సులు రద్దు చేయించి చట్టపరంగా మళ్లీ లక్కీ డ్రా తీయిస్తామని గాదగోని మహేష్ గౌడ్ అన్నారు ఈ కార్యక్రమంలో పెద్ది శ్రీనివాస్ గౌడ్,తిరుపతయ్య గౌడ్,గాలి వెంకటేశ్వర్లు గౌడ్ ముత్యాలు గౌడ్,మట్టయ్య గౌడ్, రాంబాబు గౌడ్,కనకయ్య శ్రీనివాస్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## స్థానిక 50 డివిజన్లో జిజుల తిరుపమ్మ గారి అకస్మిక మరణం నివాళులర్పించిన మాల మహానాడు ఖమ్మం జిల్లా నాయకులు

(తెలంగాణ పత్రిక అక్టోబర్ 12 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



జీజుల తిరుపమ్మ రాత్రి గుండెపోటుతో మరణించారు ఆమె భౌతిక గాయాన్ని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు కొర్లపాటి చిరంజీవి మాల మహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధి ముదుసు జాకబ్ ప్రతాప్ మాల మహానాడు సీనియర్ నాయకులు గుంతేటి వీరభద్రయ్య ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జ్ కరాటే వేణు జిల్లా ప్రధాన కార్యదర్శి పేరం మల్లయ్య నారమళ్ళ వెంకన్న గుమ్మడి కనకరాజు తురక నాగేశ్వరరావు చార్లెస్ తదితరులు నివాళులర్పించారు.

## ఉప్పల్ మినీ శిల్పరామంలో అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ అక్టోబర్ 12 ( తెలంగాణ పత్రిక )

ఉప్పల్ మినీ శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం పావని శ్రీలత శిష్య బృందం చే కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. ఆనంద నర్తన గణపతిమ్, నమశ్శివాయ, కృష్ణం కలయసఖి, ఝెయూత శాబ్దం, తీరు తీరు జవరాల, దశావతార శబ్దం అంశాలను చైత్ర, మనస్విని, శ్రేయ, సంధ్య, శ్రీవల్లీ, ప్రగ్య, వర్ష, ప్రణతి ప్రియా, శ్రేష్ఠ వర్ల, జాహ్నవి, రోషిని, కీర్తన, హరిత మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

## మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి చిత్రపటానికి నివాళులు అర్పించిన కాంగ్రెస్ జిల్లా నాయకులు బెల్లం శ్రీనివాస్



(తెలంగాణ పత్రిక అక్టోబర్ 12 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

కాంగ్రెసు పార్టీ సీనియర్ నాయకుడు మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి దశదినకర్మ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ జిల్లా నాయకులు బెల్లం శ్రీనివాస్ మాజీ ఎంపిపి కొప్పుల అశోక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు తాళ్లూరి హనుమంతరావు ఈ కార్యక్రమంలో షేక్.కరీం కాంగ్రెస్ మండల్ నాయకులు జోగులపాడు మాజీ సర్పంచ్ నల్లబెల్లి లింగన్న సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తుల విశ్వాసాలకు అనుగుణంగా రాజన్న ఆలయ అభివృద్ధి

- అందరి సలహాలు, సూచనల మేరకు గుడి అభివృద్ధి, విస్తరణ పనులు చేయిస్తాం
- రాజన్న ఆలయ మూసివేత ఉండదు.. స్వామివారికి నిత్య పూజలు కొనసాగుతాయి
- రాజన్నకు మొక్కులు, ఇతర పూజలకు భీమేశ్వరాలయంలో అన్ని ఏర్పాట్లు
- ఆలయ అభివృద్ధి, విస్తరణకు అందరూ సహకరించాలి
- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

వేములవాడ, అక్టోబర్,12, తెలంగాణ పత్రిక.



భక్తుల విశ్వాసాలు, మనోభావాలకు అనుగుణంగా రాజన్న ఆలయ అభివృద్ధి, విస్తరణ పనులు చేపడుతామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు. వేములవాడ శ్రీ రాజ రాజేశ్వరస్వామి ఆలయ విస్తరణ, అభివృద్ధి పై ఆలయ ఆవరణలోని చైర్మెన్ గెస్ట్ హౌస్‌లో ప్రభుత్వ విప్ ఆదివారం మాట్లాడారు. శృంగేరి పీఠాధిపతి విధుశేఖర భారతి, వాస్తు, పండితులు, అర్చకులు పట్టణ ప్రముఖుల సలహాలు, సూచనల మేరకు ప్రజా ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి రాజన్న ఆలయ అభివృద్ధికి శ్రీకారం చుట్టారని తెలిపారు. రూ. 150 కోట్లతో ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులు మొదలు అయ్యాయని వివరించారు. రూ. 47 కోట్లతో ప్రధాన రహదారి విస్తరణ పనులు ఇటీవల ప్రారంభించామని వివరించారు.రాజన్న భక్తులకు సులభంగా వేగంగా దర్శనం, వసతి కల్పించాలని ఉద్దేశంతో ఆలయ అభివృద్ధి, విస్తరణ నేపథ్యంలో భీమేశ్వరాలయంలో మొక్కులు, ఇతర పూజలు చేసుకునేందుకు రూ. 3. కోట్ల 48 లక్షలతో ఏర్పాట్లు చేశామని తెలిపారు.శ్రీ రాజరాజేశ్వర స్వామి వారికి నిత్యం ఉదయం నుంచి రాత్రి వరకు యధావిధిగా అన్ని పూజలు, అభిషేకాలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. రాజన్న ఆలయంలో భారీ యంత్రాలతో పనులు జరిగే క్రమంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భక్తుల భద్రత కల్పించాలనే ఉద్దేశంతో ప్రత్యామ్నాయంగా భీమేశ్వర ఆలయంలో దర్శనాలు ఏర్పాటు చేశామని తెలిపారు. రాజన్న ఆలయ అభివృద్ధి, విస్తరణ అనేది భక్తుల ఎజెండా అని పేర్కొన్నారు. భక్తుల కోసం ఎవరు ఎలాంటి సూచనలు చేసిన తప్పకుండా గౌరవిస్తామని స్పష్టం చేశారు. అందరి సలహాలు సూచనల మేరకు పనులు చేపడుతామని విప్ తెలిపారు. భక్తుల సౌకర్యార్థం చేయిస్తున్న పనులకు ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, ఆలయ ఈఓ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# సమ్మక్క సారక్క, శివరాత్రి జాతర తర్వాత రాజన్న ఆలయాన్ని మూసి వేయండి

- భీమేశ్వర ఆలయంలో భక్తులకు వసతులు పూర్తిస్థాయిలో ఏర్పాట్లు ఉన్నాయా...?
- భీమేశ్వరాలయంలో నత్త నడకన సాగుతున్న తాత్కాలిక పనులు
- ఎందుకు మీకు అంత తొందర...
- భక్తుల మనోభావాలు మీకు పట్టవా
- మరో మూడు నెలల దాకా రాజన్న ఆలయాన్ని మూసివేస్తే సహించేది లేదు
- వేములవాడ బిఆర్ఎస్ పట్టణ శాఖ డిమాండ్

వేములవాడ, అక్టోబర్, 12, తెలంగాణ పత్రిక.



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర ఆలయాన్ని అభివృద్ధి లో భాగంగా సమ్మక్క సారక్క, మహాశివ రాత్రి జాతర తర్వాత మూసివేసి అభివృద్ధి చేస్తే భక్తుల మనోభావాలను కాపాడిన వారవుతారని బిఆర్ఎస్ పట్టణ శాఖ డిమాండ్ చేశారు. ఇందులో భాగంగా ఆదివారం భీమేశ్వర ఆలయంలో భక్తులకు తాత్కాలికంగా ఏర్పాటు చేసిన కోడె మొక్కు, అర్జిత సేవల భక్తులకు ఏర్పాటుచేసిన వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నిమ్మశెట్టి విజయ్ మాట్లాడుతూ నిన్నటి రోజున ఆలయ అధికారులు, ప్రభుత్వ విప్ భీమేశ్వర ఆలయంలో కోడెమొక్కు, అర్జిత సేవలు ఏర్పాటు చేశామని ప్రకటనలు చేసి, తీరా సాయంత్రంలోపే రెండు రోజుల్లో గుడి మూసివేస్తామని చెప్పడం ఏంటని ప్రశ్నించారు. భీమేశ్వర ఆలయంలో భక్తులకు కోసం దాదాపు 3కోట్ల రూపాయలతో ఏర్పాటు చేసిన పనులు ఎక్కడికక్కడనే నత్తనడకన సాగుతున్నాయని, ఇప్పటివరకు కోడే కట్టేయడానికి సరైన స్థలం లేదని, ఫ్లోరింగ్ కూడా పూర్తి కాలేదని, ఎలాంటి ఏర్పాట్లు పూర్తికాకముందే భీమేశ్వర ఆలయంలో దర్శనాలు ఎలా కల్పిస్తారని ప్రశ్నించారు. పూర్తిస్థాయిలో వసతులు ఏర్పాటు చేసిన తర్వాతే రాజన్న ఆలయం మూసివేయాలని లేదంటే ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. వసతులు ఏర్పాటు చేయకముందే ఎందుకంత తొందరలో ఆలయాన్ని మూసివేస్తున్నారని దీనిపై సరైన స్పష్టత ఇవ్వాలన్నారు. అలాగే రాజన్న ఆలయం ఇలా అభివృద్ధి చేస్తారో ఇంతవరకు డిపిఆర్ ఇవ్వలేదని ఎలా అభివృద్ధి చేస్తారో దాని పై కూడా స్పష్టత ఇవ్వాలని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, పాలన అధికారులు, ఆలయ అధికారులు రాజన్న ఆలయ అభివృద్ధి కాలపరిమితి, భీమేశ్వర ఆలయంలో భక్తులకు పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేసిన తర్వాతనే రాజన్న ఆలయంలో దర్శనాలు నిలిపివేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. రాజన్న ఆలయాన్ని నమ్ముకుని 5వేల పైగా చిరు వ్యాపారులు జీవనం సాగిస్తున్నారని మరి వారి పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని నిర్ణయాలు తీసుకోవాలన్నారు. సొంత నిర్ణయాలు పనికిరావని రాజన్న ఆలయం మన రాష్ట్రానికే పెద్ద శైవ క్షేత్రంగా విరాజిల్లుతుందని అది గుర్తుంచుకోవాలని తెలిపారు. మూడు నెలల తర్వాతనే రాజన్న ఆలయంలో దర్శనాలు నిలిపివేసి, భీమేశ్వరాలయంలో భక్తులకు సకల వసతులు ఏర్పాటు చేయాలని బిఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు.ఈ సమావేశంలో మాజీ కౌన్సిలర్లు మారం కుమార్, సిరిగిరి చందు, గోలి మహేష్, జోగిని శంకర్, నాయకులు వెంగళ శ్రీకాంత్ గౌడ్, వాసాల శ్రీనివాస్, సంపునూరి మల్లేశం, గుడిసె సదానందం, వెంకట్ రెడ్డి, చేపూరి రవీందర్, సత్యనారాయణ రెడ్డి, పోతూ అనిల్ కుమార్, గజ్జల రమేష్, సందీప్, తదితరులు ఉన్నారు.

# రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ముదిరాజ్ సత్తా చాటాలి

- ఐక్యతతో ఉండి హక్కులను సాధించుకోవాలి
- ముదిరాజ్ మహా సభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పర్ష హన్మండ్లు

గంభీరావుపేట, తెలంగాణ పత్రిక అక్టోబర్ 12





ముదిరాజులను బిసిడి నుండి బిసిఏ లోకి మార్చాలని, ముదిరాజ్‌లు అందరు ఐక్యంగా ఉండి హక్కులను సాధించుకోవాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల లో ముదిరాజుల జెండా ఎగరవేయాలని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పర్ష హన్మండ్లు పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పెరమల్ల లింగయ్య ఆధ్వర్యంలో ముదిరాజ్ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పర్ష హన్మండ్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజ్ లు ఐక్యాంగా ఉండి హక్కులను సాధించుకోవాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ముదిరాజ్ జెండా ఎగురవేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బిసిలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించడం సంతోషకరమన్నారు. అలాగే ముదిరాజ్ ల చిరకాల కోరిక అయిన బిసి డి నుండి బిసి ఏ లోకి మార్చాలంటూ చేస్తున్న విజ్ఞప్తిని కూడా పరిగణన లోకి తీసుకుని ముదిరాజ్ ల న్యాయమైన డిమాండ్ నెరవేర్చాలనీ కోరారు ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు. శాత్రబోయిన లక్ష్మణ్, జిల్లా ఉపాధ్యక్షులు శివంది దేవేందర్, జిల్లా కార్యదర్శి పెరిమెల్లి రమేష్, గౌరవ అధ్యక్షుడు ఓరుగంటి నర్సింలు, మండల ఉపాధ్యక్షుడు ముచ్చ ఆనందం, మండల సంయుక్త కార్యదర్శి రంగు దేవయ్య, కోశాధికారి తోక దేవదాసు, గ్రామ కార్యదర్శి పేరిమల్లి బాలరాజు, కోశాధికారి పాల్వంచ సంతోష్ లతోపాటు అన్ని గ్రామాల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఉపాధ్యక్షులు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దర్శనాలను నిలిపివేసి హిందువుల మనోభావాలను దెబ్బ తీయాలని చూస్తే ఊరుకునేది లేదు

- బిజెపి మండల అధ్యక్షులు కోడే రమేష్

గంభీరావుపేట తెలంగాణ పత్రిక అక్టోబర్ 12



రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధి పనులకు బిజెపి వ్యతిరేకం కాదని అభివృద్ధి పేరిట రాజన్న దర్శనాలను నిలిపివేసి హిందువుల మనోభావాలను దెబ్బతీయాలని ప్రయత్నిస్తే ఊరుకునేది లేదని భాజాపా మండల అధ్యక్షులు కోడె రమేశ్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఆయన మాట్లాడుతూ రాజన్న మొక్కులు సామాన్య భక్తులకు అందేలా రాజన్న దర్శనం చేసుకునేందుకు ఎల్లవేళలా సదుపాయం కలిగించాలని రాజన్న కోడె మొక్కులు భీమన్నకి ఎలా చెల్లిస్తారని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. హిందూ దేవాలయాలలో దేశంలో ఎక్కడా లేనివిధంగా రాజన్న ఆలయంలో ఉన్న (సమాధి) దర్గాను తొలగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాజన్న ఆలయం జోలికి వస్తే చూస్తూ ఊరుకునే ప్రసక్తి లేదని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రమేశ్ హెచ్చరించారు. పత్తి స్వామి, గంట అశోక్ మాట్లాడుతూ రాజన్న మొక్కులు భీమన్నకి ఎలా చెల్లిస్తారు ప్రశ్నించారు. సామాన్య భక్తులకు రాజన్న దర్శనం ఎల్లవేళలా కలిగించాలని కోరారు ఆలయాన్ని మూసివేస్తే పంచ కట్టుకొని వేలాది మందిగా వచ్చి తలుపులు తెరవక ముందే ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు మల్లేష్ యాదవ్ విగ్నేష్ గౌడ్ సీనియర్ నాయకులు సర్వోత్తమ్ కార్యదర్శులు దుర్గేష్ యాదవ్ తోక స్వామి చంద్రం యాదవ్ దేవేందర్ యాదవ్ రవీందర్ అనిల్ ఎల్లం సత్యనారాయణ రాజేష్ స్వామి ఏలేందర్ దేవరాజు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## పాల్వంచలో ఆదివారం జరిగిన పలు శుభకార్యాల్లో పాల్గొన్న రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 12 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచలో ఆదివారం జరిగిన పలు శుభ కార్యక్రమాల్లో,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, పాల్గొని శుభాకాంక్షలు, ఆశీర్వాదాలు తెలిపారు. పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని, సంజయ్ నగర్‌లో కీ//శే// కొంపెల్లి వెంకటేశ్వర్లు (యాష్ వెంకన్న) స్వరూపా ల కుమార్తె సాయి దీప్తి, దిలీప్‌ల వివాహ వేడుకల్లో,కొత్వాల, పాల్గొని వధూ వరులను ఆశీర్వదించారు. పాల్వంచ రిపోర్టర్, మొలుగూరి సందీప్ భార్గవ్ టీఎస్ జెన్కో ఉద్యోగి ఈశ్వరి (గ్లోరీ), ల,నూతన గృహప్రవేశ, కార్యక్రమాల్లో, కొత్వాల, పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. పాత



పాల్వంచ లోని,కీ//శే// చాట్ల రవీంద్రబాబు,స్వప్న, దంపతుల కుమార్తె, సాయిని, వంశీకృష్ణ, ల వివాహం సందర్భంగా, కొత్వాల, పాల్గొని వధూ వరులను ఆశీర్వదించారు. కొత్తగూడెం-లక్ష్మీదేవిపల్లి వాసి,కాకటి మాధవరావు, నిర్మల,దంపతుల కుమార్తె,



స్రవంతి, నాగేశ్వరరావు వివాహం సందర్భంగా, కొత్వాల, పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాల్లో యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు పైడిపల్లి మహేష్ ,ఉండేటి శాంతి వర్ధన్, చింతల చెరువు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## దీపావళి పండుగ సందర్భంగా టపాసుల దుకాణదారులు తప్పకుండా సంబంధిత డివిజినల్ స్థాయి పోలీస్ అధికారుల అనుమతి తీసుకోవాలి

– ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్

కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 12 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలో తాత్కాలిక టపాకాయల దుకాణాలు నెలకొల్పేవారు వారి సంబంధిత డివిజినల్ పోలీస్ అధికారి కార్యాలయం నుండి ధరఖాస్తు చేసుకొని అనుమతి పొందాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఈ రోజు ఒక ప్రకటనలో వెల్లడించారు.దానికి సంబంధించిన ఇతర సమాచారం కోసం సంబంధిత డివిజినల్ స్థాయి పోలీస్ అధికారులను సంప్రదించాలని తెలిపారు. ఎవరయినా సంబంధిత డివిజినల్ పోలీస్ అధికారి నుండి అనుమతి లేకుండా టపాకాయల దుకాణాలను నెలకొల్పినట్లయితే వారిపై,ఎక్స్ ప్లోజివ్ యాక్టు –





1884 మరియు రూల్స్ 1933 సవరణ 2008 ప్రకారంగా చట్టపరమైన కఠిన చర్యలు తీసుకొనబడును,టపాకాయల దుకాణాదారులు తప్పక ఈ క్రింది నిబంధనలు పాటించాలి, టపాకాయల దుకాణాలు సంబందిత నిర్ణయించిన ఖాళీ ప్రదేశాలలో నెలకొల్పవలెను. ఖాళీ ప్రదేశానికి సంబంధించిన ఎన్.ఓ.సి సర్టిఫికేటు పొందుపర్చాలి ఒక క్లస్టర్లో 50 షాపులకు మించరాదు జనావాస ప్రదేశాలలో ఎలాంటి టపాకాయల షాపుల ఏర్పాటు చేయరాదు .అదేవిధంగా కళ్యాణ మండపాలలో మరియు సమావేశాల కేంద్రాలలో టపాకాయల దుకాణాలు నెలకొల్పరాదు, తాత్కాలిక టపాకాయల దుకాణాల వద్ద అగ్ని ప్రమాదాలు సంభవించకుండా దుకాణ దారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలి, సంభంధిత అన్ని శాఖల నుండి అనుమతి పత్రాలను పొందిన తర్వాతనే దుకాణాలను ఏర్పాటు చేసుకోవాలి, దుకాణదారులు తమ సమీపంలో ఇసుక మరియు తగినంత నీటిని అందుబాటులో ఉంచుకోవాలి.

# దళితులను అవమాన పరుస్తున్న కేంద్ర మోడీ సర్కార్

– ఎంపీ మల్లు రవి ఆగ్రహం..

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి)

కల్వకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ ఎంపీ మల్లురవి మీడియా సమావేశాన్ని నిర్వహించారు. నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి మాట్లాడుతూ బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో అత్యున్నత స్థాయిలో ఉన్న ఐఏఎస్, ఐపీఎస్ అధికారులకు రక్షణ లేకుండా పోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. హర్యానా రాష్ట్రంలో ఐపీఎస్ ఆఫీసర్ పూరన్ కుమార్ ఆత్మహత్య చేసుకున్న విషయాన్ని వెల్లడించారు, ఐపీఎస్ ఆఫీసర్ దళితుడు కావడంతో పై అధికారులు వేధింపులకు గురి చేయడంతో ఆత్మహత్య చేసుకున్నట్టు మూడు పేజీల సూసైడ్ నోట్ రాసి మరి ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. అదేవిధంగా సుప్రీంకోర్టులో సిజెఐ గవాయ్ పై చెప్పులతో దాడి చేసిన ఘటన ఘటన అమానుషం అని అన్నారు. సీజేఐ గవాయ్ దళితుడు కావడంతో సుప్రీంకోర్టు లో రక్షణ లేకుండా పోయిందని వాపోయారు, నరేంద్ర మోడీ ప్రభుత్వం



అక్కడి రాష్ట్ర ప్రభుత్వం కనీసం ఖండించలేని పరిస్థితి ఏర్పడిందని వాపోయారు. బిజెపి ప్రభుత్వం "జై శ్రీ రామ్"అనే నినాదం అనడంతో మేము మాత్రం " జై సీతారాం" అని అంటాం అని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ ,మన్మోహన్ సింగ్ ప్రభుత్వాలలో దళితులకు అనేక సంక్షేమ పథకాలు దళితులకు అండగా ఉన్నరని అన్నారు. మేము సీతారాముల వారికి వ్యతిరేకం కాదని శ్రీ సీతారాముల వారు ఆదర్శ దంపతులకు కాబట్టి సంవత్సరానికి ఒకసారి భారతదేశంలో సీతారామ కళ్యాణాలు జరుపుకుంటామని అన్నారు. మేము శ్రీరాముని పేరుతో రాజకీయం చేయమని, శ్రీరాముని పేరుతో బిజెపి మాత్రమే రాజకీయం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతి జిల్లాకు సీతారాముల దేవాలయాలను నిర్మిస్తామని అన్నారు, త్వరలో తెలంగాణ రాష్ట్రంలో దళితులకు అండగా ఒక సంస్థను ఏర్పాటు చేస్తున్నట్లు దళితులపై ఎవరైనా దాడి చేస్తే ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. కార్యక్రమంలో కల్వకుర్తి,అచ్చంపేట ఎమ్మెల్యేలు కసిరెడ్డి నారాయణరెడ్డి,చిక్కుడు వంశీకృష్ణ, ఉమ్మడి జిల్లా డిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి,మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, మహిళా నాయకురాలు రేష్మన్ నజ్మిన్, పాండురంగారెడ్డి, సేవాదళ్ నాయకులు సయ్యద్ అలీఫ్ అలీ, యువజన కాంగ్రెస్ నాయకులు పడకండి వెంకటేష్, దున్న సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్(ప్రజాపంథా) అభ్యర్థులను గెలిపించండి

– కేంద్ర కమిటీ సహాయ కార్యదర్శి. తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు పిలుపు.

తెలంగాణ పత్రిక అక్టోబర్ 12 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో

తెలంగాణ రాష్ట్రంలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ అభ్యర్థులు గెలిపించి తమ సత్తా చాటి ప్రజల సమస్యల పరిష్కారమే ఎజెండాగా పనిచేయాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్( ప్రజాపంథా )కేంద్ర కమిటీ సహాయ కార్యదర్శి. తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు పిలుపునిచ్చారు. ఆదివారం నాడు మండల పరిధిలోని తెట్టెలపాడు, దమ్మాయిగూడెం ఎంపీటీసీ పరిధి ఎన్నికల జనరల్ బాడీ తెట్టెలపాడు గ్రామం పార్టీ కార్యదర్శి అంగడి నరేందర్ అధ్యక్షతన జరిగిన ఎన్నికల సన్నాహక జనరల్ బాడీ సమావేశంలో పోటు రంగారావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు .పాలక పార్టీలు డబ్బు ,కులం ,మతం ప్రాధిపదికన ఎన్నికలలో పోటీ చేయాలని చూస్తున్నాయని వాటిని ఎదుర్కోవాలంటే ప్రజల సమస్యలే ప్రధానంగా ఎంచుకొని మాస్ లైన్ ముందుకు వెళ్లాలని కోరారు .పార్టీ ప్రతిష్టను కాపాడుతూ పార్టీ ఔన్నత్యాన్ని రక్షించుకోవాల్సిన అవసరం కార్యకర్తల పై ఉందన్నారు. పదవుల పై వ్యామోహం కాకుండా ప్రజలకు సేవ చేయాలని లక్ష్యంతో ముందుకు వెళితే ప్రజల మద్దతు మాస్ లైన్ (ప్రజాపంథా)పార్టీకి ఉంటుందన్నారు. ఎన్నికల్లో ప్రధానంగా ప్రజల సమస్యలను ఎజెండాగా పేర్కొంటూ ముందుగా వెళ్లాలని కోరారు. రానున్న ఎన్నికల్లో మాస్ లైన్ ప్రధాన పాత్ర పోషించాలని రంగారావు కోరారు గ్రామ పంచాయతీలకి పాలక పార్టీలు నిధులు విధులు



ఇవ్వకుండా నిర్లక్ష్యం చేయడం వలన గ్రామ ప్రజలు అనేక రకాల ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.స్థానిక సంస్థల కు సకాలంలో ఎన్నికలు నిర్వహించకపోవడం వలన ప్రజా పరిపాలన మందగించిందన్నారు .ఫలితంగా గ్రామీణ ప్రజలు అనేక అవస్థలు గురయ్యారని తెలిపారు .గత పాలకుల నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా రేవంత్ రెడ్డిని గెలిపిస్తే అతను సైతం ప్రజా సంక్షేమాన్ని విస్మరించారని దుయ్యబట్టారు .కులం మతం వర్గం డబ్బు వ్యామోహాలకు దూరంగా మాస్ లైన్( ప్రజాపంథా) కార్యకర్తలు స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేసి ప్రజల మద్దతును కూడగట్టుకోవాలని గెలవాలని రంగారావు కోరారు .పార్టీ పటిష్టతకు భంగం కలిగించకుండా నీతి నిజాయితీగా ప్రజల్లో నిలబడాల ని తెలిపారు .మాస్ లైన్ పార్టీ తెలంగాణ వ్యాప్తంగా 90 గ్రామ పంచాయతీలలో 50 ఎంపీటీసీలలో 20 జడ్పిటిసి స్థానాలకు పోటీ చేయాల నిర్ణయించిందన్నారు. గ్రామాలలో అభివృద్ధి జరగాలంటే మాస్ లైన్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని రంగా రావు పిలుపినిచ్చారు. తెట్టెలపాడు మాజీ సర్పంచ్. సర్పంచుల సంఘం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి పుసులూరి నరేందర్ మాట్లాడుతూ మండలంలో మాస్ లైన్ కు ప్రత్యేక స్థానం గుర్తింపు ఉందనిఅన్నారు. మండలంలోని పిండిప్రోలు గ్రామం లో జూనియర్ కళాశాల. రప్పించడంలో, ప్రజా సమస్యలపై ఉద్యమించడంలోమాస్ లైన్ ఎల్లప్పుడూ ముందు వరుసలో ఉందన్నారు .రిజర్వేషన్లు ఏ విధంగా ఉన్నప్పటికీ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని నరేందర్ అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మతం పేరుతో. ఫాసిజం పేరుతో. తప్పుడు పద్ధతులతో స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందాలని చూస్తున్న మతతత్వ. కులతత్వం బిజెపి . కాంగ్రెస్ . బిఆర్ఎస్ పార్టీలను ఓడించాలని సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు గుర్రం అచ్చయ్య అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ( ఎంఎల్ )మాస్ లైన్( ప్రజాపంథా) సీనియర్ నాయకులు దమ్మాయిగూడెం మాజీ సర్పంచ్ కూసు అప్పారావు. పాలేరు డివిజన్ కార్యదర్శి బండెల వెంకయ్య. మాజీ ఎంపీటీసీ సభ్యులు రేపాకుల శివలింగం. మాజీ ఎంపీటీసీ మల్లీ ది నాగేశ్వరరావు. మాజీ కో-ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ కమ్మ కోమటి నాగేశ్వరరావు. తిమ్మిడి హనుమంతరావు.పార్టీ మండల కార్యదర్శి సోమనపల్లి వెంకటేశ్వర్లు. పుసులూరి గిరిబాబు. గొడుగు విజయ్. వెంకట అప్పారావు.మాజీ ఎంపీటీసీ సభ్యులు పమ్మి వెంకటేశ్వర్లు. మాజీ సర్పంచ్ సుంచు రాములు. సుంచు వెంకన్న. తుపాకుల నాగేశ్వరరావు. కుమ్మ జాడ భారతమ్మ. చింతలపూడి శ్రీను.ఉన్నాం నరేష్. ఉన్నాం రామయ్య. తుపాకుల సైదులు. శేఖర్. బిల్లగిరి వెంకటేశ్వర్లు. పరికపల్లి మధు. బొమ్మగాని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## వినూత్న అగ్రోటెక్ ఆధ్వర్యంలో పత్తి పంటపై క్షేత్ర ప్రదర్శన



కొడిమ్యాల , అక్టోబర్ 12. తెలంగాణ పత్రిక.

కొడిమ్యాల మండలం పూడూరు గ్రామానికి చెందిన రైతు కొండయ్య పత్తి పొలంలో జగిత్యాల జిల్లా వినూత్న అగ్రోటెక్ ఎల్.ఎల్.పి.కంపెనీ సేల్స్ ఆఫీసర్ వారి ఆధ్వర్యంలో క్షేత్ర ప్రదర్శన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా వినూత్న కంపెనీ సేల్స్ ఆఫీసర్ అనూక్ మాట్లాడుతూ, ఇటీవల వస్తున్న అధిక వర్షాల కారణంగా వాతావరణ తేమ పెరిగి, పత్తి పంటలో మెగ్నీషియం లోపం, తెగుళ్ల ప్రభావం పెరిగి, పత్తి ఆకులు పసుపు రంగులోకి మారడం, పూత. కాయలు రాలడం వంటి సమస్యలు కనిపిస్తున్నాయని వివరించారు. ఈ నేపథ్యంలో వినూత్న కంపెనీ రూపొందించిన టర్బో అనే ఔషధం పత్తి సహా అన్ని పంటల్లో వచ్చే అనేక రకాల తెగుళ్లను సమర్థంగా నివారించగలదని పేర్కొన్నారు. అంతేగాక, 10 రకాల పోషకాలు కలిగిన సీ-గోల్డ్ ఉపయోగించడంతో పంట ఆరోగ్యంగా పెరిగి, పూత కాయల ఉత్పత్తి మెరుగ్గా ఉందని తెలిపారు.రైతు కొండయ్య మాట్లాడుతూ, వినూత్న కంపెనీ ఉత్పత్తులు తన పంటలో మంచి ప్రభావం చూపాయని, అధిక దిగుబడి ఆశించవచ్చని తెలిపారు. గ్రామానికి చెందిన పలువురు రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొని, వినూత్న సంస్థ ప్రతినిధులను అభినందించారు. కార్యక్రమంలో వినూత్న కంపెనీ సేల్స్ ఆఫీసర్ అనూక్, ఫీల్డ్ ఆఫీసర్ సాయి కిరణ్, పూడూరు హనుమాన్ ట్రేడర్స్ కుంట శ్రీనివాస్, గ్రామ నాయకులు స్థానిక రైతులు పాల్గొన్నారు.

## జనగామలో ఘనంగా కాన్షిరాం వర్ధంతి



కామారెడ్డి, అక్టోబర్ 12, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాబిబిపేట్ మండలంలోని జనగామ గ్రామంలో మాన్యవార్ కాన్షీరాం వర్ధంతినీ ఘనంగా నిర్వహించారు. మహనీయుల నుండి ప్రేరణను తీసుకోవాలి అని దళిత శక్తి ప్రోగ్రాం జిల్లా బాధ్యులు బెల్లె రాజలింగం అన్నారు.సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో వందలాది సంవత్సరాల నుండి సమస్యలలో చిక్కుకుని ఉన్న ప్రజల విముక్తికై బుద్ధుడు, అశోకుడు, ఛత్రపతి శివాజీ మహారాజ్, మహాత్మా పూలే, బి ఆర్ అంబేద్కర్, కాన్షీరాంల విముక్తి ఉద్యమాలను కొనసాగించి దేశంలో ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టరాని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు రాజబాబు, రాము, బాబు,రవి,విద్యార్థులు, సాయిరాం వంశి,చింటూ,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాస్టర్ డిగ్రీ చేయబోయే డాక్టర్‌కి అభినందనలు తెలిపిన నాయకులు



భిక్నూర్, అక్టోబర్ 12 ( తెలంగాణ పత్రిక )

బిక్నూర్ మండలం లక్ష్మీదేవి పల్లి మాజీ సర్పంచ్ శ్రీ కెంపుల మహేశ్వరి రమేష్ దంపతుల కుమారుడు శ్రీ మధుసూదన్ మాస్టర్ ఆఫ్ డిగ్రీ చేయడానికి ఆస్ట్రేలియా వెళుతున్న సందర్భంగా లక్ష్మీదేవి పల్లి గ్రామానికి వారి ఇంటికి వెళ్లి అభినందించడం జరిగింది ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ శ్రీ మద్ది చంద్రకాంత్ రెడ్డి గారు శిశు రక్ష హాస్పిటల్ MD విజయ నందు మాజీ సర్పంచ్ బిక్నూర్ శ్రీ నరసింహారెడ్డి గారు మాజీ సర్పంచ్ పొందుర్తి రవీందర్ రెడ్డి గారు మాజీ సర్పంచ్ తలమడ్ల కమలకర్ గారుమాజీ సర్పంచ్ శివాయిపల్లి విఠల్ మాజీ సర్పంచ్ కంచర్ల కుమ్మరి చంద్రం గారు మాజీ సర్పంచ్ పెద్ద మల్లారెడ్డి శ్రీ అలుక భూమయ్య గారు మాజీ సర్పంచ్ జంగంపల్లి శ్రీ రాజు గారు మాజీ సర్పంచ్ బస్వాపూర్ తుడుం స్వామి గారు మాజీ సర్పంచ్ శ్రీ రాజయ్య గారు తిప్పాపూర్ మాజీ సర్పంచ్ రగట్లపల్లి కుంటయ్య గారు పాల్గొనడం జరిగింది.

## బోధన్ నివాసి గురు సిద్ధ మణికంఠ శివాచార్య ఉత్తరప్రదేశ్ గవర్నర్ చేతుల మీదుగా అందుకున్న బంగారు పతకాలు.

తెలంగాణ పత్రిక : అక్టోబర్ 12.



బోధన్ పట్టణంలోని జంగం గల్లికి చెందిన గురుసిద్ధ మణికంఠ శివాచార్య మహా స్వామి వారణాసిలోని సంపూర్ణా నంద సంస్కృత విశ్వవిద్యాలయంలో మొదటి స్థానం సాధించి మూడు బంగారు పతకాలు గెలుచుకొని వేదాం తా చార్య శ్రీశ్రీశ్రీ 108 గురుసిద్ధ మణికంఠ శివాచార్య మహాస్వామి, విశ్వ విద్యాలయ కులపతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉత్తర ప్రదేశ్ రాష్ట్ర గవర్నర్, ఆనంది బెన్ పాటిల్ చేతుల మీదుగా మణికంఠ స్వామి కి మూడు బంగారు పతకాలను అందజేశారు. అనంతరం మణికంఠ స్వామి కాశీ జంగమవాడి మఠానికి చేరుకుని, మూడు పతకాలను జగద్గురు మహాస్వామి పవిత్ర పాదాల వద్ద సమర్పించారు. ఆ దివ్యమైన క్షణంలో జగద్గురు మహాస్వామిజీ వారు స్వయంగా తమ పవిత్ర హస్తాలతో ఆ బంగారు పతకాలను మహాస్వాముల గళంలో ధరింపజేసి వారి జ్ఞానతేజాన్ని, గురుభక్తిని ప్రశంసించారని మణికంఠ తెలిపారు. ఈ గౌరవం కేవలం దహివడ్కర్ మఠంకే కాదని, మొత్తం సనాతన వీరశైవ సమాజం గర్వపడే మహత్తరమైన గొప్ప పేరు బోధన్ పట్టణానికి తెచ్చారు.

## చెరువులో నీట మునిగి చనిపోయిన రమేష్ మృతితో గ్రామంలో విషాద ఛాయలు

– దహన సంస్కరణలలో పెద్ద ఎత్తున పాల్గొన్న స్థానికులు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక అక్టోబర్ 12



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని దోసల గూడెం కాలానికి చెందిన తుమ్మల రమేష్ 38 ఇతనికి భార్య లత ఇద్దరు కుమారులు ఉన్నారు గ్రామ పంచాయతీలో 10 సంవత్సరాలుగా మల్టీ పర్పస్ వర్కర్గా పనిచేస్తున్నారు నిన్నటి రోజున వెంకటాద్రి చెరువులో కరెంట్ బావి కనెక్షన్ ఇవ్వడానికి తెప్ప పై వెళ్లి మరణించడంతో ఒక్కసారిగా గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి ఈరోజు దాహన సంస్కరణలో భాగంగా స్నేహితులతో పాటు స్థానికులు అంతిమయాత్రలో పెద్ద ఎత్తున పాల్గొని కన్నీటి వీడ్కోలు పలికారు.

## మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత

– అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి



పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 12 తెలంగాణ పత్రిక

పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి సహాయ సహకారాలతో అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని నూతన కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండు రంగా రెడ్డి అన్నారు. మున్సిపల్ పరిధిలోని 17వ వార్డు ఆర్.ఆర్ హెూమ్స్ కాలనీలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డుని ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నామని తెలిపారు. మున్సిపల్ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గోపాల్, కాలనీవాసులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టంతో అక్రమాలకు చెక్ పెట్టొచ్చు

–రాష్ట్రం అంతటా సమాచార హక్కు చట్టం అవగాహనా సదస్సులు నిర్వహిస్తాం

–ఫోరమ్ ఫర్ ఇన్ఫర్మేషన్ రైట్స్ రాష్ట్ర అధ్యక్షులు తొగరి కరుణాకర్

వేములవాడ, అక్టోబర్, 12, తెలంగాణ పత్రిక.




ప్రజలు సమాచార హక్కు చట్టం గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఎంతో ఉందని సమాచార హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు తొగరి కరుణాకర్ అన్నారు. ప్రశ్నించడం మన ప్రాథమిక హక్కు.. ఆ హక్కుని ప్రశ్నించకపోతే జీవితాంతం బానిసలుగా మిగిలిపోతాం.. సామాన్యుడి చేతిలో బ్రహ్మాస్త్రం ఈ సమాచార హక్కు చట్టం.. అక్టోబర్ 12 రోజున ఈ చట్టం అమల్లోకి వచ్చిన రోజు.. ప్రజలు ఎవరైనా అధికారులు అక్రమాలకు పాల్పడితే సమాచార హక్కు చట్టం అనే అస్త్రం ద్వారా అక్రమాలను వెలికి తీసీ, ప్రజాధనం వృధా కాకుండా కాపాడటమే ఈ సమాచార హక్కు చట్టం యొక్క ప్రాథమిక హక్కు అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా త్వరలో సమాచార హక్కు చట్టం అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి ప్రజల్లో చైతన్యం తీసుకువస్తామని కరుణాకర్ తెలిపారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేత

శివంపేట/తెలంగాణ పత్రిక 12



శివంపేట మండలం చిన్నగొట్టిముక్కుల గ్రామానికి చెందిన హుస్సేన్ అనారోగ్యంతో బాధపడుతున్నందున నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి సహకారంతో మంజూరైనా 51000/ వేల రూపాయలు చెక్ తాజా మాజీ జడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, చేతుల మీదగా బాధితుడికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ గుద్దటి నరేందర్, మాజీ ఉప సర్పంచ్ బిక్షపతి రావు, మాజీ ఎంపిటీసీ నర్సింగ్ రావు, బిఆర్ఎస్ నాయకులు పాపయ్య చారీ, సలీమ్, అబ్బాస్. రాములు, తదితరులు పాల్గొన్నారు.

## సోలిపురం గ్రామంలో నీటి కోసం కష్టాలు సమస్యలతో సతమవుతున్న ప్రజలు

– పట్టించుకునే నాధుడే లేని సోలిపురం గ్రామపంచాయతీ..

– ఉవ్వెత్తున ఎగిసిపడుతున్న ప్రజల ఆవేదన....

తెలంగాణ పత్రిక అక్టోబర్ 12 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో



మండలంలోని సోలిపురం గ్రామపంచాయతీ సమస్యలతో అస్తవ్యస్తంగా మారిపోయింది. ఒకప్పుడు ప్రశాంతంగా పరిశుభ్రంగా ఉన్న ఈ గ్రామం ఇప్పుడు మంచినీటి కొరతతో మురుగు సమస్యలతో తలడిల్లుతుంది. తండా ప్రాంతాల ప్రజలు ముఖ్యంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామంలో మిషన్ భగీరథ మంచినీరు వచ్చిన తర్వాత స్థానికంగా ఉండే బోర్లు బావులను ఎండబెట్టినారు. పొరపాటున మిషన్ భగీర నీటి సరఫరా ఆగిపోతే వ్యవసాయ బావుల నుండి నీరు తీసుకొచ్చే పరిస్థితి ఏర్పడింది. కొంతమంది వ్యవసాయ బోర్ల వద్ద నుండి నీరు తెచ్చుకోవాల్సి వస్తుంది. ప్రతిరోజు నీటి కోసం బిందెలతో చుట్టూ తిరగటం ఒక భాగం అయిపోయింది. కనీసం చిన్నపిల్లలకు స్నానాలు చేయించడానికి కూడా మంచినీరు సౌకర్యం గా లేదని ఇక్కడి తండావాసులు వాపోతున్నారు పిఖ్యతండా, పిక్యా తండా మంగలి తండా, అలావత్ తండా ఈ మూడు తండాలను కలుపుకొని సోలిపురం గ్రామపంచాయతీగా ఏర్పరిచినారు. ముఖ్యంగా పీక్యా తండాలో పరిస్థితి మరి దారుణంగా ఉంది కనీస మంచి నీటి సౌకర్యాలు లేక ఇక్కడ తండావాసులు ఎదుర్కొంటున్నారు. పీక్యా తండాలో మురుగు సమస్యలు గ్రామంలో మరో తలనొప్పిగా మారాయి. ఎక్కడ మురుగు అక్కడ నిలిచిపోవడంతో దుర్వాసన వ్యాపించి ప్రజలు ఊపిరి పీల్చలేని పరిస్థితి నెలకొంది. చెత్త దుర్వాసన దోమల వల్ల ఆరోగ్య సమస్యలు పెరిగిపోతున్నాయని తండావాసులు చెబుతున్నారు. పంచాయతీ అధికారులు ఒకసారి వస్తామని చెబుతారు కానీ తిరిగి కనిపించరు ఎవరు పట్టించుకోవడం లేదు ఈ పరిస్థితి మూలంగా ప్రజలు నానా ఇబ్బందులు పడుతూ రోగాల బారిన పడుతున్నారని తండావాసులు గ్రామస్తులు వాపోతున్నారు. ఈ తండావాసులు ఇప్పుడు అధికారులు ఎప్పుడు వస్తారని మంచినీటి సౌకర్యాన్న ఎప్పుడు మెరుగుపరుస్తారని. లో ఉన్న మురుగును ఎప్పుడు శుభ్రం పరిష్కారం, ఎదురుచూస్తున్నారు. అలాగే గ్రామంలో మూలనపడి ఉన్న పాత బోర్లను బాగు చేయించి మంచినీటి సౌకర్యాన్ని మెరుగుపరస్తారని ఆశగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు తక్షణమే స్పందించి సోలిపురం గ్రామంలో నేడు ప్రభుత్వం దృష్టి సారించకపోతే రేపటి రోజుల్లో ప్రజా ఆరోగ్యం సంక్షోభం తలెత్తే అవకాశం ఉన్నందున ఆ గ్రామం పై దృష్టి సారించి, ఉన్న మురుగునుతొలగించి గ్రామంలో మంచినీటి సౌకర్యాన్ని మెరుగుపరిచి. మంగ్యా పాత తండాలో ట్రాన్సారం లేక ప్రజలు అవస్థలు పడుతున్నారని తక్షణమే విద్యుత్ ట్రాన్సారం ఏర్పాటు చేసి ఇది సౌకర్యం పునర్దించాలని గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తారని ఇక్కడ ప్రజలు ఆశిస్తున్నారు.

## ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో ప్లాస్టిక్ చెత్త తొలగింపు

పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 12 తెలంగాణ పత్రిక




హైదరాబాద్ బేగంపేట ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో ఆదివారం స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ మరియు జాతీయ సేవా పథకం చైర్మన్ ప్రొఫెసర్ కె. పద్మావతి మార్గదర్శకత్వంలో, యూనిట్–1 ప్రోగ్రాం ఆఫీసర్ డా. జీ. నరసింహులు, యూనిట్–3 ప్రోగ్రాం ఆఫీసర్ డా. ఎం. మధుకర్ రావు నేతృత్వంలో వాలంటీర్లు పటాన్చెరు మండలంలోని ఐనోల్, పెద్దకంజర్ల గ్రామాల్లో సేవా కార్యక్రమాలు చేపట్టారు. విద్యార్థినులు పాఠశాల ఆవరణలో ప్లాస్టిక్ చెత్తను తొలగించి పరిసరాలను పరిశుభ్రం చేశారు. అలాగే గ్రామాల్లో ర్యాలీ నిర్వహించి, ప్లాస్టిక్ వాడకం వల్ల పర్యావరణానికి కలిగే నష్టాలను వివరించారు. ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అదనంగా, పల్స్ పోలియో కార్యక్రమంలోనూ చురుకుగా పాల్గొన్నారు. జాతీయ సమాచార హక్కు చట్టం 2005 దినోత్సవం సందర్భంగా డా. జీ. నరసింహులు మాట్లాడుతూ – "ప్రతి పౌరుడు సమాచార హక్కు చట్టం గురించి అవగాహన కలిగి ఉండాలి. ఇది ప్రభుత్వ సంస్థల్లో జవాబుదారితనాన్ని పెంపొందించి ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేస్తుంది," అని పేర్కొన్నారు. డా. ఎం. మధుకర్ రావు మాట్లాడుతూ – "ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజలకు చేరడానికి ఆర్టీఐ చట్టం ఎంతో ఉపయోగపడుతోంది. అధికారులు బాధ్యతతో పనిచేయడానికి ఇది ప్రధాన పాత్ర పోషిస్తోంది," అని తెలిపారు.

## బెస్ట్ అవేలబుల్ స్కూల్స్ స్కీమ్ బకాయిలు విడుదల చేయాలి తల్లిదండ్రుల వినతి

– BRS నేత ఏనుగుల రాకేష్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేత

తెలంగాణ పత్రిక ప్రతినిధి (అక్టోబర్ 12):



హన్మకొండ ఎన్జీవోస్ కాలనీలోని BRS రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి నివాసంలో ఈ రోజు బెస్ట్ అవేలబుల్ స్కూల్స్ స్కీమ్ (BAS Scheme) లబ్ధిదారుల తల్లిదండ్రులు కలిసి, పెండింగ్ బకాయిలను తక్షణం విడుదల చేయాలని ప్రభుత్వానికి ఒత్తిడి తేవాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సుమారు 200 పాఠశాలలకు 180 కోట్ల రూపాయల బకాయిలు ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో విద్యార్థులు పాఠశాలల్లోకి వెళ్లలేని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. "ప్రత్యేక తెలంగాణ వచ్చిన తర్వాత కేసీఆర్ గారి నాయకత్వంలో ఈ పథకం కింద పాఠశాలలు 80 నుండి 200కు పెరిగి, లబ్ధిదారులు 8,000 నుండి 25,000 మందికి పెరిగారు. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండేళ్లు కావొస్తున్నా ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదు" అని పేర్కొన్నారు. ఈ నిర్లక్ష్యంతో ఎస్సీ, ఎస్టీ, పేద మధ్యతరగతి విద్యార్థులు చదువు కోల్పోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. "పసిపిల్లల విద్య హక్కును కూడా కాంగ్రెస్ ప్రభుత్వం హరించిందని ఇది అత్యంత అమానవీయ చర్య" అని విమర్శించారు. ఈ సందర్భంగా ఏనుగుల రాకేష్ రెడ్డి మాట్లాడుతూ BAS Scheme విద్యార్థుల సమస్యపై పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీఆర్ గారిని కలిసి చర్చించి, బకాయిలు విడుదలయ్యే వరకు, విద్యార్థులు పాఠశాలల్లో తిరిగి చేర్చే వరకు పోరాటం కొనసాగిస్తాం" అని తెలిపారు.

## సిపిఎస్ రద్దు కొరకు కృషి చేస్తా జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 12



ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన మేరకు ముఖ్య మంత్రి దృష్టికి తీసుకెళ్లి సిపిఎస్ రద్దుచేసి ఓపిఎస్ అమల కొరకు కృషి చేస్తానని జగిత్యాల శాసన సభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. స్థానిక ఎల్జి గార్డెన్ జగిత్యాలలో పిఆర్టియు టీఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనందరావు, యాల్ల అమర్నాథ్ రెడ్డి అధ్యక్షతన జరిగిన జిల్లా సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంఎల్ఏ మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కొరకు కృషి చేస్తానని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కొరకు కృషి చేస్తానని రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత 30 వేల మంది ఉపాధ్యాయులకు పదోన్నతి కల్పించిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానిదే అని అన్నారు. ఈ కార్యక్రమానికి మరో ముఖ్య అతిథిగా హాజరైన పిఆర్టియు టిఎస్ రాష్ట్ర అధ్యక్షులు పులగం దామోదర్ రెడ్డి మాట్లాడుతూ త్వరలోనే ఉద్యోగ ఉపాధ్యాయులకు క్యాష్ లెస్ హెల్త్ స్కీమ్ వర్తించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని,నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ త్వరలో ప్రభుత్వం అమలు చేయబోతుందని అన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి బిక్షం గౌడ్ మాట్లాడుతూ టెట్ పై రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ వేస్తుందని అదేవిధంగా రిటైర్మెంట్ బెనిఫిట్స్ నెలవారీగా 700 కోట్లు ఆర్థిక శాఖ విడుదల చేసే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని అన్నారు. కరీంనగర్ ఉపాధ్యాయ శాసనమండలికి పోటీ చేసిన అభ్యర్థి వంగ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కొరకు ఉద్యమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇటీవల పదోన్నతి పొందిన 153 మంది ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.

## ఓటు చోరీ చేసే ప్రభుత్వాలను గద్దె దించాలి

– ఓటు.. చోరీ..పై కాంగ్రెస్ ప్రచార కార్యక్రమం

– దీపక్ నాయక్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు

అక్టోబర్ 12 రఘునాధపాలెం (తెలంగాణ పత్రిక)



రఘునాథపాలెం మండలం ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ రాహుల్‌గాంధీ పిలుపుమేరకు ఖమ్మం వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ఆదేశాను సారంగా రఘునాధపాలెం మండలం పువ్వాడ ఉదయ్ నగర్ కాలనీలో ఓట్ చోరీ అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించిన రఘునాధ పాలెం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాంకు డోత్ దీపక్ నాయక్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో కల్పించిన ఓటు హక్కును స్వతంత్రంగా వినియోగించుకునే విధంగా ప్రజల యొక్క ఓటు హక్కును చోరీ చేస్తున్నటువంటి ప్రభు త్వాలను గద్దెదించే వరకు పోరాటం చేస్తామని తెలియచేశారు ఈ కార్యక్రమంలో ఎస్.కే సిద్దయ్య, కర్నే రాములు,జక్కం స్వాతి, శివ, నరేష్, సుధాకర్, రఫీ, చిన్నప్ప, నాగమణి, లీలా స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మరో టిప్పర్ల పై కేసు నమోదు

కామారెడ్డి ,అక్టోబర్ 12, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండలం కామారెడ్డి మండలాల్లో గత కొన్నిరోజులుగా జరుగుతున్న అక్రమ మొరం రవాణా పై పోలీసులు దృష్టి సారించారు. ఉన్నతాధి కారుల ఆదేశాల మేరకు తాడ్వాయి, సదాశివనగర్ మండలాల పరిధిలో అనుమతులు లేని మొరం వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. శనివారం డీఎస్పీ శ్రీనివాసులు కేసు విచారణలో తాడ్వాయిమండలానికి వచ్చిన సందర్భం లో మొరం తవ్వుతున్న ఒక జేసీబీతో పాటు దాన్ని తరలిస్తున్న ఒక టిప్పర్‌ను పట్టుకున్నారు. వాటికి



ఎలాంటి మైనింగ్ అనుమతులు లేకపోవడంతో వాహనాలను అక్కడికక్కడే సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించిన్నట్లు ఎస్సై మురళి తెలిపారు. అదేవిధంగా, సదాశివనగర్ మండలంలో నిర్వహించిన తనిఖీల్లో మరో నలుగురు మొరం టిప్పర్లు పోలీసులు అదుపు లోకి తీసుకున్నట్లు తెలిసింది. ఈ పట్టుబడిన వాహనా ల్లో ఒకటి అధికార పార్టీకి చెందిన స్థానిక నాయకు డికి సంబంధించినది కాగా, మరొకటి ప్రతిపక్ష పార్టీ కార్యకర్తకు సంబంధి ంచినది అని సమాచారం. రాజకీయ పరపతిని ఆసరాగా తీసుకుని అక్రమంగా మొరం తరలిస్తున్నా, పార్టీలకతీతంగా చర్యలు ఉంటాయని ఈ మొరం టిప్పర్ల పట్టివేత ఘటనలు చూస్తే స్పష్టం తెలుస్తుంది. అక్రమ రవాణాకు పాల్పడిన వారిపై కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలుస్తోంది.

# ఆర్ఎస్ఎస్ కవాతులో బండి సంజయ్

-కరీంనగర్ లో ఆర్ఎస్ఎస్ కార్యకర్తగా ప్రారంభమైన బండి సంజయ్ జీవితం

-ఆర్ఎస్ఎస్ వస్త్రధారణతో ఆకట్టుకున్న కేంద్ర మంత్రి

కరీంనగర్ తెలంగాణ పత్రిక అక్టోబర్ 12:

కరీంనగర్ లో రాష్ట్రీయ సేవక్ సంఘ్ శత జయంతి ఉత్సవాలు అట్టహాసంగా జరిగాయి. ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా కరీంనగర్ స్వయం సేవకులు ఆదివారం రోజున భారీ కవాతు ప్రదర్శన చేపట్టారు. శాతవాహన యూనివర్సిటీ రోడ్ లోని వెటర్నరీ పాలిటెక్నిక్ కళాశాల నుండి కరీంనగర్ పట్టణంలో పలు ప్రాంతాల మీదుగా రాంనగర్ వరకు పథ సంచలన్ కార్యక్రమం కొనసాగింది. అనంతరం శ్రీ చైతన్య జూనియర్ కళాశాల మైదానంలో సంచలన్ సమరోప్ జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య వక్త గా



విద్యా భారతి దక్షిణ మధ్య క్షేత్ర కార్యదర్శి అయ చితుల లక్ష్మణరావు హాజరయ్యారు. ఈ కవాతు లో రాష్ట్రీయ స్వయం సేవక్ డ్రెస్ ధరించి బండి ఈ కవాతులో పాల్గొన్నారు. స్వయం సేవకులతో కలిసి చైతన్య కాలేజీ వరకు కవాతు చేశారు. బండి సంజయ్ చిన్నప్పుడు కరీంనగర్ లో ఆర్ఎస్ఎస్ కార్యకర్తగానే జీవితాన్ని ప్రారంభించారు. చదువుకునే సమయంలో కరీంనగర్ రాంనగర్ బస్తీలో ముఖ్య శిక్షక్ గా కొనసాగారు. ఈ నేపథ్యంలో ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల కవాతు సందర్భంగా కరీంనగర్ రాంనగర్ సత్యనారాయణ స్వామి టెంపుల్ వద్దకు వచ్చిన కేంద్ర మంత్రి ఆర్ఎస్ఎస్ రూట్ మార్చ్ లో పాల్గొన్నారు. మరోవైపు పెద్ద ఎత్తున తరలివచ్చిన విద్యార్థులు, స్థానిక ప్రజలు సైతం ఆర్ఎస్ఎస్ కవాతును ఆసక్తిగా తిలకించడంతోపాటు కవాతుపై పూల వర్షం కురిపిస్తూ తమ మద్దతును తెలియజేశారు. మరోవైపు బండి సంజయ్ తోపాటు ఆయన కుమారుడు బండి సాయి సుముఖ్ సైతం ఆర్ఎస్ఎస్ కవాతులో పాల్గొని అందరి దృష్టిని ఆకర్షించారు. ఆర్ఎస్ఎస్ కవాతు ముగిసిన అనంతరం నిర్వహించిన సమారోప్ కార్యక్రమంలోనూ బండి సంజయ్ పాల్గొన్నారు.

# ఘనంగా ఆర్ఎస్ఎస్ శతజయంతి ఉత్సవాలు..

-కరీంనగర్లో స్వయంసేవకుల భారీ కవాతు (పథ సంచలన్)...

-వందేళ్లుగా సమాజ , మాతృభూమి సేవ కోసం పనిచేస్తున్న ఏకైక స్వచ్ఛంద సంస్థ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ....

-ఆర్ఎస్ఎస్ ను అర్థం చేసుకోవాలంటే సంఘంలోకి వచ్చి పని చేయండి...

-విద్యా భారతి దక్షిణ మధ్య క్షేత్ర కార్యదర్శి, ప్రధాన వక్త అయచితుల లక్ష్మణరావు

కరీంనగర్ తెలంగాణ పత్రిక అక్టోబర్ 12:

రాష్ట్రీయ సేవక్ సంఘ్ శత జయంతి ఉత్సవాలు కరీంనగర్లో ఘనంగా జరిగాయి. ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా కరీంనగర్ వ్యాప్తంగా ఇటీవల విజయదశమి ఉత్సవం పేరిట చేపట్టిన ప్రోగ్రాములు, రూట్ మార్చ్ కార్యక్రమాలన్నీ విజయవంతంగా కొనసాగాయి.. సంఘ్ శతాబ్ది సందర్భంగా ఆర్ఎస్ఎస్ సమాజ పరివర్తన ద్వారా దేశ పరమవైభవం సాధ్యమని పంచ పరివర్తన్ కు పిలుపునిచ్చింది. స్వయంసేవకులు కుటుంబ ప్రబోధన్, స్వదేశీ, సామాజిక పరివర్తన, పర్యావరణం , పౌర విదుల పట్ల ఆలోచించేలా కార్యక్రమాలపై దిశా నిర్దేశనం చేసింది . శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా కరీంనగర్లో స్వయంసేవకులు ఆదివారం సాయంత్రం భారీ కవాతు ప్రదర్శన చేపట్టారు. శాతవాహన యూనివర్సిటీ రోడ్ లోని వెటర్నరీ పాలిటెక్నిక్ కళాశాల నుండి కరీంనగర్



పట్టణంలో పలు ప్రాంతాల మీదుగా రాంనగర్ వరకు రూట్ మార్చ్ ( పథ సంచలన్) కార్యక్రమం కొనసాగింది. తదనంతరం శ్రీ చైతన్య జూనియర్ కళాశాల మైదానంలో సంచలన్ సమరోప్ (ముగింపు సమావేశం) జరిగింది. ఇట్టి సమావేశానికి ముఖ్య వక్త గా హాజరైన విద్యా భారతి దక్షిణ మధ్య క్షేత్ర కార్యదర్శి అయ చితుల లక్ష్మణరావు మాట్లాడుతూ సంఘ్ స్థాపకులు డాక్టర్ కేశవ్ రావు బలి రామ్ పంత్ హెడ్గేవార్ ఆత్మవిశ్వాసంతో, దూర దృష్టితో 1925 సంవత్సరంలో విజయదశమి రోజున ప్రారంభించిన ఆర్ఎస్ఎస్ వందేళ్లుగా సమాజ, మాతృ భూమి సేవ కోసం స్వచ్ఛందంగా పనిచేస్తుందన్నారు. భారతదేశ సమస్యలకు మన సమాజంలో ఉన్న అనైక్యతే ప్రధాన కారణమని డాక్టర్ జి భావించారని, ఆ దిశలోనే జాతిని సంఘటితం చేసే కార్యానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. సమాజ , దేశహితం గురించి ఆలోచించే వ్యక్తులు దేశం నలుమూలల నుంచి కావాలనే లక్ష్యంతో ఆర్ఎస్ఎస్ పనిచేస్తుందన్నారు. సామాజిక స్పృహ, జాతీయ భావన, సంఘటిత దృష్టి, నిస్వార్థం, తోటి వారి పట్ల ప్రేమ కలిగి ఉండడం, ఈర్ష ద్వేషం లేకుండా ఉండే వ్యక్తుల నిర్మాణం కోసమే ఆర్ఎస్ఎస్ నిరంతరం పనిచేస్తుందన్నారు. ఒక గంట శాఖ కార్యక్రమాల ద్వారా సమాజంలోని వ్యక్తుల్లో పరివర్తన తీసుకురావాలనే సంకల్పంతో ఆర్ఎస్ఎస్ ఇన్నేళ్లుగా నిరంతరాయంగా కొనసాగుతుందన్నారు.సంఘ్ ప్రారంభం నుండి హిందూ సామాజానికి అవసరమైన ప్రతి విషయంలో పనిచేస్తూ వస్తుందన్నారుహిందూ సమాజంలో మనమందరం ఒకే జాతి వారం అనే భావన నిర్మాణం కావాలన్నారు. హిందుత్వాన్ని మతకోణంలో , రాజకీయ కోణంలో ఆలోచించినంతవరకు ఆర్ఎస్ఎస్ ని అర్థం చేసుకోలేమని, ఆర్ఎస్ఎస్ ను అర్థం చేసుకోవాలంటే ఒక ఆరు నెలలు సంఘంలో వచ్చి పనిచేయాలని పిలుపునిచ్చిన సర్ సంఘ చాలక్ మోహన్ భగవత్ జీ చెప్పిన మాటలను ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ముఖ్య అతిథి సిద్ధార్థ స్కూల్స్ అధినేత దాసరి శ్రీ పాల్ రెడ్డి మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషకరంగా ఉందన్నారు. సమాజం కోసం పనిచేస్తున్న స్వయంసేవకులు అభినందనీయులన్నారు. దేశానికి ఆర్ఎస్ఎస్ లాంటి సంస్థ ఎంతో అవసరమన్నారు.ఇట్టి కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ తెలంగాణ ప్రాంత కార్యకారిణి సభ్యులు బూర్ల దక్షిణామూర్తి, నగర సంఘ చాలక్ హనుమండ్ల శ్రీనివాస్ రెడ్డి , కార్యవాహ చామ మహేశ్వర్ స్వయం సేవకులు తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు ముమ్మర చర్యలు

-మద్దతు ధర పెంపు

-ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి వెల్లడి

కరీంనగర్ తెలంగాణ పత్రిక అక్టోబర్ 12:

రైతులకు మద్దతు ధర అందించడంతోపాటు ధాన్యం అమ్మకాల విషయంలో ఇబ్బందులకు గురికాకుండా ఉండేందుకు ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు రాష్ట్ర ప్రభుత్వం ముమ్మర చర్యలు తీసుకుంటు న్నదని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చెప్పారు. ఆదివారం బెజ్జంకి మండలంలోని రేగులపల్లి, గుగ్గిళ్ల, గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలను విరివిగా ఏర్పాటు చేస్తున్నదని పేర్కొన్నారు. గతంలో కంటే ఎక్కువగా కొనుగోలు కేంద్రాలకు ధాన్యం వచ్చే అవకాశం ఉందన్నారు. గత సీజన్లో కంటే ప్రస్తుత యేడాది మద్దతు ధరను రాష్ట్ర ప్రభుత్వం పెంచిందని ఆయన చెప్పారు.ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాలుకు రూ.2,389కి తోడుగా క్వింటాలుకు రూ.500 బోనస్, సాధారణ బీ గ్రేడ్ రకానికి రూ. 2,369 మద్దతు ధర



నిర్ణయించిందన్నారు. గత యేడాది కంటే ఈసారి అదనంగా మద్దతు ధర పెరిగిందని చెప్పారు. రైతులు ధాన్యం బాగా ఆరబోసి కేంద్రాలకు తీసుకొస్తే తూకం వేయడంలో ఇబ్బందులు ఉండవన్నారు. కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలను ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి కోరారు. రైతులు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ధాన్యాన్ని తీసుకు వచ్చి కనీస మద్దతు ధరను పొందాలన్నారు.17 శాతం కంటే తక్కువ తేమ ఉండే విధంగా రైతులు చూసుకోవాలని ఆయన సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్లను అందుబాటులో ఉంచుకోవాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు ఆయన సూచించారు. తూకం విషయంలో తేడాలు ఉండకూడదన్నారు. సన్న రకం వరి ధాన్యం పండిస్తున్న రైతులను ప్రోత్సహించడానికి క్వింటాకు 500 బోనస్ అందిస్తున్నట్లు ఆయన గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఉచిత కరెంట్, రుణ మాఫీ, రైతు భరోసా అందిస్తున్నదన్నారు. తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీఆర్డీఓ సుధీర్, ఏపీవో పర్షరాములు, బెజ్జంకి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, మండల పార్టీ అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, పార్టీ నాయకులు గూడెల్లి శ్రీకాంత్, బైర సంతోష్,లింగం, చెప్యాల శ్రీనివాస్, సాదిక్ తదితరులు పాల్గొన్నారు.అనంతరం గన్నేరువరం మండలంలో పలు శుభకార్యాలకు ఎమ్మెల్యే డాక్టర్ కు పంపిణీ సత్యనారాయణ హాజరయ్యారు. గునుకుల కొండాపూర్ గ్రామ మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగపురి శంకర్ మనవడి జన్మదిన వేడుకకు ఎమ్మెల్యే హాజరై ఆశీర్వదించారు.అలాగే గుండ్లపల్లి స్టేజ్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన స్టార్ గ్రిల్ చికెన్ రెస్టారెంట్ ను ఆయన ప్రారంభించారు.

# బీఆర్ఎస్ కు భారీ దెబ్బ



కొడకండ్ల అక్టోబర్ 12( తెలంగాణ పత్రిక):

మండలంలోని కడగుట్టతండా గ్రామంలో బీఆర్ఎస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. సుమారు 10 కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి, పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే పార్టీ లక్ష్యమని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల పక్షంలో పని చేస్తోందన్నారు .గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, విద్య, వైద్యం, వ్యవసాయం రంగాల్లో విశేషమైన మార్పులు తీసుకువస్తున్నామని వివరించారు. అభివృద్ధిని చూసి ప్రజలు కాంగ్రెస్ వైపు ఆకర్షితులు అవుతున్నారుని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు. సురేష్ , నాయకులు కీసర సునీల్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ దేశగాని నాగరాజు,బిక్షపతి, పార్టీ సీనియర్ నాయకులు, కాంగ్రెస్ యూత్ నాయకులు పాల్గొన్నారు.

## విద్యుత్ తీగలకు కొమ్మలు అడ్డు వస్తున్నాయని 50 ఏళ్ల పురాతన మాహా వృక్షం నరికి వేత



వాంకిడి,అక్టోబర్ 12 (తెలంగాణ పత్రిక):-

వాంకిడి మండల కేంద్రంలోని ఐసిడిఎస్ కార్యాలయం సమీపం లో కొమరం భీం విగ్రహం దగ్గర విద్యుత్ స్తంభాల ఏర్పాటుకు ఆటంకంగా ఉందని 50 ఏళ్ల పురాతన వృక్షాన్ని అధికారులు నరికి వేయడంతో గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. కొమ్మలు తొలగించి చెట్టును అలానే వదిలి ఉంటే సరిపోయేదని ప్రజలు అభిప్రాయ పడుతున్నారు. మండలం లో తహశీల్దార్ ,ఎంపీడీవో మరియు ఇతర కార్యాలయాలకుపనులకు వచ్చినప్పుడు చెట్టు నీడ లో కూర్చుని సేద తీరే వాళ్ల మని, నీడనిచ్చే చెట్టు లేకపోవడంతో ఆ ప్రాంతం బోసిగా మారిందని, చిన్ననాటి జ్ఞాపకాలూ మాయ మయ్యాయని మండల ప్రజలు ఆవేదన చెందుతున్నారు . చెట్టు పై 100 ల పక్షుల, జీవ రాశుల గూడు కూడా చెదిరి పోయిందని,ఒక వైపు చెట్లను పెంచడానికి కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నా లాభం లేకుండా పోతుందని, అభివృద్ధి అవసరం అయినా, ప్రకృతి సమతుల్యతను కాపాడే విధంగా అధికారులు ప్రణాళికలు రూపొందించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల కోసం రైతన్నల ఎదురుచూపులు

-అధికారులు స్పందించి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాలని రైతుల విజ్ఞప్తి.



వెల్దుర్తిమండలప్రతినిఅక్టోబర్,12(తెలంగాణ పత్రిక):



వెల్దుర్తి మండల లో ని కొన్ని గ్రామాలలో వరి కోతలు మొదలు కావడంతో రైతన్నలు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కోసం ఎదురుచూస్తున్నారు. ఎందుకంటే ఆరు నెలలు కష్టపడి పండించిన పంటను రైతన్న కాపాడుకోవాలి కాబట్టి ధాన్యం కేంద్రాలు తొందరగా ప్రారంభించక పోతే ఏదైనా తుఫాను ఏర్పడి వర్షాలు పడి ధాన్యం తడిసి ముద్ద కాకముందే, అధికారులు స్పందించాలని రైతన్నలు కోరడం జరిగింది. తొందరగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించక పోతే, రైతులు తమ పండించిన వరి ధాన్యాన్ని తక్కువ ధరకు దళారులకు అమ్ముకొని నష్టపోవడం జరుగుతుందని. రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాబట్టి అధికారులు స్పందించి త్వరగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని గ్రామస్తులు, రైతులు, కోరుచున్నారు.